అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
శుక్రవారం 3-5-2024 సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 123 Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar 16 పేజీలు వెల : 6.50



సబ్ కా వికాస్ కాదు..
దోస్తోంకా వికాస్
ఇదే మోడీ ప్రభుత్వ విధానం

రాజ్యాంగాన్ని తొలగించే ప్రమాదం

కార్పొరేట్లకు పన్నులు వేసి ప్రజలకు పంచాలి

అసమానతలు సామాజిక అశాంతికి దారితీస్తాయి

మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మోడీ ప్రసంగాలు

ప్రధాని బీసీ అయితే కులగణన ఎందుకు చేయడం లేదు : నవతెలంగాణతో సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు

ముఖాముఖి

'సబ్ కా వికాస్ కాదు... దోస్తోంకా వికాస్. ఇదే మోడీ ప్రభుత్వ విధానం. కార్పొరేట్ శక్తులు, సంపన్నులపై పన్నులు వేసి సంపదను సామాన్యులకు పంచాలని ప్రతిపక్షాలు చెప్తున్నాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్యులపై పన్నులు వేసి కార్పొరేట్లకు దేశ సంపదను కట్టబెడుతున్నది. 400కు పైగా సీట్లు వస్తాయంటూ బీజేపీ నాయకుల ప్రచారం ఉత్తిదే. ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని తొలగిస్తుంది. రిజర్వేషన్లు రద్దవుతాయి. ప్రభుత్వరంగం ధ్వంసమవుతుంది. అందుకే బీజేపీని గద్దెదించడమే దేశ ప్రజల కర్తవ్యంగా ఉండాలి. తెలంగాణలోనూ ఆ పార్టీని నిలువరించాలి.'అని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఆయన నవతెలంగాణ ప్రతినిధి బొల్లె జగదీశ్వర్‌కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

'దేశంలో రెండు దశల్లో పోలింగ్ జరిగింది. ఓటింగ్ శాతం తగ్గింది. తగ్గిన ఓటింగ్ శాతాన్ని గమనిస్తే మోడీ పాలనపై ప్రజలకు ఆసక్తి లేదని స్పష్టమవుతున్నది. బీజేపీకి 370 సీట్లు, ఎన్డీయేకు 400కు పైగా సీట్లు వస్తాయని ఎన్నికలకు ముందు చెప్పారు. మొదటిదశ పోలింగ్ తర్వాత ఆ ఊకదంపుడు ఉపన్యాసాలు ఆగిపోయాయి. ఆ మాటలను ప్రజలు నమ్మడం లేదు. దీంతో కొత్తరకమైన ప్రచారాన్ని ముందుకు తెస్తున్నారు. మతోన్మాద ఆయుధాన్ని వాడుతున్నారు. మైనార్టీలకు వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొడుతున్నారు. మతప్రాతిపదికన విడదీసి ఓట్లు పొందాలని చూస్తున్నారు. రెండు దశల్లో పోలింగ్‌ను గమనిస్తే బీజేపీకి ఎదురుదెబ్బ తగిలే అవకాశాలే ఎక్కువ. అందువల్ల రాబోయే ఐదు దశల్లో ప్రజల మధ్య విభజన సృష్టించి విద్వేషాలు రెచ్చగొట్టి ఓట్లు పొందాలని బీజేపీ చూస్తున్నది. ప్రధాని స్థాయికి తగని పద్ధతిలో మాట్లాడుతూ మోడీ దిగజారుడు ప్రచారానికి ...16లో

ఢిల్లీ సామ్రాట్టులకు లొంగం
కేసీఆర్ జైలుకు పంపిస్తేనే భయపడనోన్ని.. మోడీ కేసులకు భయపడతానా..?

బీజేపీకి ఓటేస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తరు

- రిజర్వేషన్లు పెంచాల్సి వస్తుందనే.. కులగణన చేయకుండా బీజేపీ కుట్ర
- రాష్ట్రంలో ఆరు గ్యారంటీల్లో ఐదింటిని అమలు చేశాం
- ఆగస్టు 15న రెండు లక్షల రుణమాఫీ
- ఆ రోజే సిద్దిపేటకు స్వాతంత్ర్యం



ఆదిలాబాద్, మెదక్, మల్కాజిగిరి నియోజకవర్గాల సభల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ- ఆసిఫాబాద్/ సిద్దిపేట/ కుత్బుల్లాపూర్
"దేశంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తుంది.. నేను మాట్లాడితే కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఢిల్లీ పోలీసులతో నాపై కేసు పెట్టించారు.. కేసీఆర్ నన్ను జైలుకు పంపించినా భయపడలేదు. మోడీ పెట్టే కేసులకు భయపడతానా..? ఢిల్లీ సుల్తానులను ఎదిరించే శక్తి నాకు ఉంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కుమురంభీం ఆసిఫాబాద్, మెదక్ జిల్లా సిద్దిపేట, కుత్బుల్లాపూర్‌లో నిర్వహించిన జనజాతర సభల్లో ముఖ్యమంత్రి ప్రసంగించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ కలిసి దేశంలో రిజర్వేషన్లు రద్దు చేసే కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. పదేండ్లకోసారి దేశంలో జనాభా లెక్కలు తీయడంతోపాటు బలహీన తరగతుల కుల గణన చేపట్టాల్సి ఉందని తెలిపారు. కానీ, రిజర్వేషన్లు పెంచాల్సి వస్తుందనే ఉద్దేశంతో మోడీ కుట్ర చేసి 2021లో జనాభా లెక్కలు చేపట్టకుండా చేశారని విమర్శించారు. దేశంలో బీజేపీకి 400 సీట్లు ఇస్తే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లు రద్దు చేయాలని చూస్తోందని ఆరోపించారు. రిజర్వేషన్లు రద్దు ...3లో

బీజేపీ, బీఆర్ఎస్ రాత్రిపూట ఒక్కటే..

'ఆగస్టు 15లోగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తా. సిద్దిపేట శనీశ్వరరావు హరీశ్‌రావు రాజీనామా చేస్తే సిద్దిపేట ప్రజలకు కూడా స్వాతంత్ర్యం వస్తుంది. అదే రోజు రైతులు రుణాల నుంచి విముక్తి పొందుతారు' అని రేవంత్ రెడ్డి అన్నారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ప్రచారంలో భాగంగా సిద్దిపేట పట్టణంలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో సీఎం ప్రసంగించారు. గతంలో ఇందిరా గాంధీని మెదక్ నుంచి గెలిపిస్తే ఆమె ప్రధానై.. వందలాది ఫ్యాక్టరీలను ఇచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఢిల్లీ దొర మోడీ, దుబ్బాక దొర రఘునందన్‌రావు ఇక్కడి ప్రజలకు ఇచ్చింది గాడిద గుడ్డేనని విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీ పగటిపూట వేర్వేరు పార్టీలు అని.. రాత్రిపూట రెండూ ఒకటేనని ఆరోపించారు. సొంత భూములు గుంజుకొని, ఏటిగడ్డ కిష్టాపూర్ రైతులకు బేడీలు వేయించి, వందల ఎకరాలు ఆక్రమించుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని డిపాజిట్ రాకుండా ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆనాడు కాశీం రజ్వీ ఎలాగో.. మామ అల్లుళ్లకు వెంకట్రామిరెడ్డి కూడా అలాంటి వాడేనని విమర్శించారు. మొదటిసారి గడీలను ...3లో

కాంగ్రెస్ భరోసా
తెలుగులో నేడు మ్యానిఫెస్టో విడుదల

నాలుగు ఇండస్ట్రియల్ కారిడార్ల ఏర్పాటు

రాష్ట్రంలో సుప్రీం కోర్టు బెంచ్‌తోపాటు

పలు హామీలు ఇవ్వనున్న హస్తంపార్టీ

వివరాలు 3లో

నేడు సుప్రీం ముందుకు ఓటుకు నోటు కేసు
విచారణను మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల పిటిషన్ 2లో



కేసీఆర్‌కేనా నోటీసులు మోడీకి ఎందుకివ్వరు..?
రేవంత్‌రెడ్డి బూతులేమో ప్రవచనాలు, సుభాషితాలా?

ఈసీ ఇలాగే ఉంటే సజావుగా, స్వేచ్ఛగా ఎన్నికలు కష్టమే... 7లో

- అది ఎలక్షన్ కమిషన్ కాదు...బీజేపీ కమిషన్
- న్యాయవ్యవస్థపై మాకు నమ్మకముంది...

బడా భాయ్‌కు, చోటా భాయ్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి : కేటీఆర్

బుల్డోజర్లతో యోగి
ఎస్పీ కోటలో ఎన్నికల ర్యాలీ





లక్నో: ఉత్తరప్రదేశ్‌లోని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) కంచుకోటలో సీఎం యోగి ఆదిత్యనాథ్ గురువారం బుల్డోజర్లతో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. సుమారు మూడు కిలోమీటర్ల వరకు సాగిన ఈ రోడ్ షోలో యోగి పాలనకు మార్కుగా నిలిచిన బుల్డోజర్లు కూడా పాల్గొన్నాయి. ఎస్పీ వ్యవస్థాపకుడు, ములాయం ...7లో

ఆ పార్టీలకు దమ్ముందా?
కుల, మతాల పేర్లు చెప్పకుండా..డబ్బులు పంచకుండా గెలుస్తారా?

కమ్యూనిస్టులు గెలిస్తేనే పేదలకు న్యాయం

- గెలిపిస్తే..చేర్యాల నియోజకవర్గ సాధనకు పోరాటం
- పేదల సుఖసంతోషాలు కోరే ఏకైక పార్టీ సీపీఐ(ఎం) : ఎన్నికల ప్రచారంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ జహంగీర్
- గ్రామగ్రామాన ఘనస్వాగతం.. ఆకట్టుకుంటున్న కళా బృందాలు



నవతెలంగాణ-కొమురవెల్లి/చేర్యాల
కులం, మతాల పేరు చెప్పకుండా.. ఓటర్లకు డబ్బులు పంచకుండా బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులకు గెలిచే దమ్ముందా అని సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్ సవాల్ విసిరారు. గురువారం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం మర్రిముచ్చాల, అయినాపూర్ గ్రామాలు, చేర్యాల పట్టణంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ...7లో



యువరాజును ప్రధానిగా చేయాలని
పాక్ ఉబలాటం
రాహుల్‌పై మోడీ వ్యంగ్యాస్త్రాలు

కాంగ్రెస్ చనిపోతుంటే పాకిస్తాన్ విలపిస్తోంది

రాజ్యాంగాన్ని మార్చాలని కాంగ్రెస్ అనుకుంటోంది

న్యూఢిల్లీ : కాంగ్రెస్ యువరాజు రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేయాలని పాకిస్తాన్ ఉబలాట పడుతోందని ప్రధాని నరేంద్ర మోడీ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇందుకోసం పాకిస్తాన్‌లో ...7లో

కామాంధుడికి మోడీ మద్దతు
400 మంది మహిళలపై ప్రజ్వల్ రేవణ్ణ అఘాయిత్యం : రాహుల్ గాంధీ




బెంగుళూరు: హసన్ నియోజకవర్గ జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ సెక్స్ కుంభకోణంపై రాహుల్‌గాంధీ ఆరోపణలు చేశారు. అది సెక్స్ స్కాండ్ కాదు, అదో మాస్ రేప్ అని అన్నారు. గురువారం కర్నాటకలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. ప్రజ్వల్ రేవణ్ణ ఓ సామూహిక రేపిస్టు అన్న విషయం ప్రతి ...7లో

కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పు వాయిదా
సీబీఐ, ఈడీ కేసుల్లో 6న తీర్పు : రౌస్ అవెన్యూ కోర్టు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో
ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ పిటిషన్ పై తీర్పును రౌస్ అవెన్యూ కోర్టు(ట్రయల్ కోర్టు) ఈనెల 6కు వాయిదా వేసింది. లిక్కర్ కేసులో సీబీఐ, ఈడీ తనను అక్రమంగా అరెస్టు చేశాయని, తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కవిత వేర్వేరుగా బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. సీబీఐ కేసులో గతనెల 22న విచారించిన రౌస్ అవెన్యూ కోర్టు తీర్పు మే 2కు రిజర్వ్ చేసింది. అనంతరం ఈడీ దాఖలు చేసిన మనీలాండరింగ్ కేసులో మాత్రం బెయిల్ పిటిషన్‌పై తీర్పును 6న వెలువరిస్తామని ట్రయల్ కోర్టు వెల్లడించింది. దీంతో సీబీఐ కేసులో ...7లో



సార్వత్రిక ఎన్నికలకు ముందు దేశంలో వాక్ స్వాతంత్ర్యానికి సంకెళ్లు పడ్డాయి. దీనికి సంబంధించి జనవరి-ఏప్రిల్ నెలల మధ్య 134 ఘటనలు చోటు చేసుకున్నాయని ఫ్రీ స్పీచ్ కలెక్టివ్ అనే సంస్థ ఓ నివేదికలో తెలిపింది. దీనిని బుధవారం ప్రచురించారు. వాక్ స్వాతంత్ర్యాన్ని అడ్డుకునేందుకు పాత్రికేయులు, విద్యావేత్తలు, యూట్యూబర్లు, విద్యార్థులు, ఇతరులపై వేధింపులు, దాడులు, అరెస్టులు, సెన్సార్‌షిప్పులు వంటి చర్యలకు పాల్పడ్డారు. చట్టపరమైన వేధింపులేగాక బెదిరించడం, ఇంటర్నెట్ కనెక్షన్లను తొలగించడం వంటి ఉదం తాలు కూడా జరిగాయి.

వాక్ స్వాతంత్ర్యానికి సంకెళ్లు
జర్నలిస్టులపై దాడులు...సెన్సార్‌షిప్పులు **జనవరి నుంచి 134 ఘటనలు**

న్యూఢిల్లీ : ఈ ఏడాది ప్రారంభం నుండి ఏప్రిల్ వరకూ 34 మంది పాత్రికేయులపై దాడులు జరిగాయి. ఫిబ్రవరి 9న పూనేలో జరిగిన ఓ బహిరంగసభకు హాజరయ్యేందుకు హక్కుల కార్యకర్త విశ్వంభర్ చౌదరి, మానవ హక్కుల న్యాయవాది అశిం సరోడ్‌తో కలిసి బయలుదేరిన నిఖిల్ వాగ్లే అనే పాత్రికేయుడిని అల్లరిమూకలు వెంబడించి దాడి చేశాయి. జర్నలిస్టు కారుపై బీజేపీ కార్యకర్తలు గుంపులుగా దాడి చేసి ఇంకు చల్లి ధ్వంసం చేశారు.

వాగ్లేపై దాడి జరగడానికి పది రోజుల ముందు ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో పది మంది పాత్రికేయులపై ఓ మూక దాడి జరిపింది. 2002లో నిర్మించిన మరియం మసీదును, అబ్దుల్ రజాక్ జకారియా మదర్సాను కూల్చివేసిన ఘటన తర్వాత ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. అమృత్ విచార్ పత్రికకు చెందిన ఫొటో జర్నలిస్ట్ సంజయ్ కనేరాపై పదునైన ఆయుధంతో దాడి చేయడంతో ఆయన తలకు తీవ్ర గాయమైంది. ఆస్ట్రేలియా బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (ఏబీసీ)కు చెందిన దక్షిణాసియా బ్యూరో చీఫ్ అవనీ దియాస్ సహా న్యూస్ మీడియాపై సెన్సార్‌షిప్ విధించిన ఘటనలు 12 జరిగాయి. దేశంలో రెండు సంవత్సరాల పాటు నివసించానని, తన రిపోర్టింగ్ గీత దాటినందున వీసా పొడిగింపు ఇవ్వబోమని బీజేపీ ప్రభుత్వం తేల్చి



చెప్పడంతో విధిలేని పరిస్థితుల్లో దేశం విడిచి వెళ్లాల్సి వస్తోందని దియాస్ తెలిపారు. ఈ ఘటన జరగడానికి కొన్ని వారాల ముందు కెనడాకు చెందిన సిక్కు వేర్పాటువాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యపై ఏబీసీ న్యూస్ సిరీస్ ప్రసారం చేయకుండా యూట్యూబ్ నిషేధం విధించింది. మొత్తంమీద జనవరి నుండి 46 సెన్సార్‌షిప్ ఘటనలు వెలుగు చూశాయి. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన ఓ మతపరమైన కార్యక్రమం సందర్భంగా హింస, సెన్సార్‌షిప్ వంటి పలు ఘటనలు చోటుచేసుకున్నాయి. బాబ్రీ మసీదు ...7లో

చెరుకు రైతులకు శుభవార్త..
త్వరలో తెరుచుకోనున్న నిజాం చక్కెర పరిశ్రమలు

కొలిక్కి వచ్చిన సర్కార్ ప్రయత్నాలు

వన్‌టైం సెటిల్మెంట్ కింద రూ.42 కోట్లు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
రాష్ట్రంలో చెరుకు పండించే రైతులకు త్వరలో తీపి కబురు అందనుంది. దశాబ్ద కాలంగా మూతపడ్డ నిజాం షుగర్ ఫ్యాక్టరీలు తెరుచుకోనున్నాయి. ఎన్నికల ముందిచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ వాటి పునరుద్ధరణపై దృష్టి పెట్టింది. మూతపడ్డ చక్కెర పరిశ్రమలను తెరిపించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలకనుగుణంగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సారథ్యంలో జనవరిలో మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటైంది. దేశంలో వస్తున్న సాంకేతికత, అధునిక ...5లో

నల్లగొండ, వరంగల్, ఖమ్మం..
ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల

ఈ నెల 9 వరకు నామినేషన్ల స్వీకరణ 3లో..

27న పోలింగ్, జూన్ 5న ఓట్ల లెక్కింపు

బిజినెస్

తగ్గిన అదానీ నికర లాభాలు

- ఎంటర్‌ప్రైజెస్ లాభాల్లో 37శాతం పతనం



న్యూఢిల్లీ : గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ నికర లాభాలు 37.63 శాతం పతనమై రూ.450.58 కోట్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.722.48 కోట్ల లాభాలు సాధించింది. కాగా డిసెంబర్ త్రైమాసికంలోని రూ.1,888.45 కోట్ల లాభాలతో పోల్చితే గడిచిన క్యూ4లో ఏకంగా 78.14 శాతం క్షీణత చోటు చేసుకుంది. కాగా.. కంపెనీ మొత్తం ఆదాయం 1.08 శాతం పెరిగి రూ.29,630 కోట్లకు చేరింది. 2022-23 మార్చి త్రైమాసికంలో రూ.29,311 కోట్ల ఆదాయం నమోదు చేసింది.

"అదానీ ఎంటర్‌ప్రైజెస్ భారత్‌లో ప్రధాన వ్యాపార సంస్థగానే కాకుండా, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ప్రపంచ అగ్రగామిగా కూడా తన స్థానాన్ని మరోసారి ధ్రువీకరించింది. పనితీరు, సమర్థవంతమైన మూలధన ప్రవాహ నిర్వహణ కలిగి ఉంది." అని అదానీ గ్రూపు చైర్మెన్ గౌతమ్ అదానీ పేర్కొన్నారు. 2023-24లో మొత్తంగా 31.04 శాతం పెరుగుదలతో రూ.3,240.78 కోట్ల నికర లాభాలు సాధించింది. 2022-23లో రూ.2,472.94 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.1,28,734 కోట్లుగా ఉన్న మొత్తం ఆదాయం.. గడిచిన 2023-24లో 23.65 శాతం క్షీణించి రూ.98,281.51 కోట్లకు పరిమితమయ్యింది. ప్రతీ రూ.1 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్‌పై రూ.1.3 మధ్యంతర డివిడెండ్‌ను ఆ కంపెనీ బోర్డు ప్రతిపాదించింది. 2024 జూన్ 30న కంపెనీ వార్షిక సాధారణ సమావేశం (ఏజీఎం) నిర్వహించనున్నట్లు తెలిపింది. గురువారం బీఎస్ఈలో అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ 0.56 శాతం తగ్గి రూ.3,037.15 వద్ద ముగిసింది.

అదరగొట్టిన కోల్ ఇండియా

- క్యూ4 లాభాల్లో 26 శాతం వృద్ధి

కోల్‌కత్తా : ప్రభుత్వ రంగంలోని కోల్ ఇండియా ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు సాధించింది. వివిధ ఏజెన్సీల అంచనాలకు మించి నికర లాభాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) జనవరి నుంచి మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 26 శాతం వృద్ధితో రూ.8,682 కోట్ల నికర లాభాలు నమోదు చేసింది. 2022-23 ఇదే క్యూ4లో రూ.6,869.5 కోట్ల లాభాలు ప్రకటించింది. ఓపెన్ కాస్ట్ మైనింగ్ పెంచుకోవడంతో పాటు వ్యయాలను తగ్గించడంతో గడిచిన త్రైమాసికంలో మెరుగైన ఫలితాలను సాధించింది.

దేశంలోని మొత్తం బొగ్గు ఉత్పత్తిలో ఈ పీఎస్‌యూ 80 శాతం వాటాను కలిగి ఉంది. కాగా.. గడిచిన క్యూ4 కంపెనీ రెవెన్యూ 2 శాతం పెరిగి రూ.37,410 కోట్లకు చేరింది. ఏడాదిక్రితం ఇదే సమయంలో రూ.38.152 కోట్ల రెవెన్యూ నమోదు చేసింది. 2023-24కు గాను తుది డివిడెండ్ కింద ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.5 డివిడెండ్‌ను అందించడానికి ఆ కంపెనీ బోర్డు ప్రతిపాదించింది. క్రితం ఆర్థిక సంవత్సరంలో కోల్ ఇండియా మొత్తం లాభాలు 18 శాతం పెరిగి రూ.37,402 కోట్లకు చేరాయి. 2022-23లో రూ.31,763 కోట్ల లాభాలు ఆర్జించింది. ఇదే సమయంలో కంపెనీ రెవెన్యూ రూ.1.38 లక్షల కోట్లుగా ఉండగా.. గడిచిన 2023-24లో 3 శాతం పెరిగి రూ.1.42 లక్షల కోట్లుగా చోటు చేసుకుంది

పేజాప్‌కు సెలెంట్ మోడల్ బ్యాంక్ అవార్డు

ముంబయి : హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తన మొబైల్ యాప్ పేజాప్ సెలెంట్ మోడల్ బ్యాంక్ అవార్డును అందుకున్నట్లు తెలిపింది. పేమెంట్ ఇన్నోవేషన్ కేటగిరీలలో ఈ గుర్తింపును దక్కించుకున్నట్లు పేర్కొంది. బ్యాంకింగ్‌లో సాంకేతికత వినియోగంలో అత్యుత్తమ అభ్యాసాలను గుర్తించి, ప్రోత్సహించేందుకు సెలెంట్ వార్షిక మోడల్ బ్యాంక్ అవార్డులను అందిస్తుంది. ప్రపంచంలోని 36 దేశాల నుంచి 140 పైగా నామినేషన్లు రాగా, 19 విజేతలలో పేజాప్ ఒకటిగా నిలిచిందనిహెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ రవి సంతానం తెలిపారు.

హైదరాబాద్‌లో అవెవా సెంటర్ ఏర్పాటు



హైదరాబాద్ : ఇండస్ట్రియల్ సాఫ్ట్‌వేర్ కంపెనీ అవెవా హైదరాబాద్‌లో తన అత్యాధునిక కస్టమర్ ఎక్స్ పీరియెన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. నగరంలోని అవెవా వారి అతిపెద్ద, అడ్వాన్స్‌డ్ ఆర్అండ్‌డి ల్యాబ్ అని.. ఇందులో 1200 మందికి పైగా టెక్నాలజిస్టులు పనిచేస్తారని సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా అవెవా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ సూ క్వెన్స్ తెలిపారు. హైదరాబాద్ కస్టమర్ ఎక్స్‌పీరియెన్స్ సెంటర్ తమ అధునాతన పారిశ్రామిక పరిశోధన, అభివృద్ధిని ప్రదర్శిస్తుందన్నారు. సెంట్రలైజ్డ్ కమాండ్ అండ్ కంట్రోల్ సామర్థ్యాలు, ఆర్ అండ్ డీ ఇంజినీరింగ్ సర్వీసెస్, క్లౌడ్ డెవ్ ఆప్స్, టెక్నికల్ సపోర్ట్ వంటి సేవలను అందిస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తమకు ఇలాంటివి ఆరు సెంటర్లు మాత్రమే ఉన్నాయన్నారు.

మహిళలపై దాడులు కొనసాగుతుంటే, మందకృష్ణ ఎక్కడ?

కాంగ్రెస్ సీనియర్ నేత గజ్జెల కాంతం ప్రశ్న

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీజేపీ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న అనేక రాష్ట్రాల్లో దళితులు, మహిళలపై హత్యలు, అత్యాచారాలు, దాడులు కొనసాగుతుంటే, మంద కృష్ణ మాదిగ ఎక్కడ ఉన్నారని కాంగ్రెస్ సీనియర్ నేత గజ్జల కాంతం ప్రశ్నించారు. ఆ దాడులపై ఎందుకు మాట్లాడం లేదని నిలదీశారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేత సతీష్ మాదిగతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. రిజర్వేషన్లు లేకుండా చేసి దేశాన్ని పాలించాలని కలలు కంటున్న బీజేపీకి మందకృష్ణ మద్దతు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. దీనికి నిరసనగా ఈనెల 4న భారత రాజ్యాంగ రక్షణ దీక్ష చేయబోతున్నట్టు తెలిపారు.

నేడు సుప్రీం ముందుకు 'ఓటుకు నోటు' కేసు

- విచారణను మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల పిటిషన్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

'ఓటుకు నోటు' కేసు విచారణను తెలంగాణ నుంచి మధ్యప్రదేశ్ కి బదిలీ చేయాలని బీఆర్ఎస్ నేతలు దాఖలు చేసిన పిటిషన్ శుక్రవారం సుప్రీంకోర్టు ముందుకు రానుంది. ఈ వ్యవహారంలో దాఖలైన రెండు కేసుల విచారణను తెలంగాణ వెలుపల మధ్యప్రదేశ్ లేదా ఛత్తీస్‌గఢ్‌కు బదిలీ చేయాలని ఈ ఏడాది జనవరి 31న బీఆర్ఎస్ నేతలు జగదీశ్ రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, సత్యవతి రాథోడ్, మహ్మద్ అలీలు సుప్రీంకోర్టులో బదిలీ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్ నేడు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించనుంది. కాగా, గత విచారణ సందర్భంగా ప్రతివాదిగా ఉన్న రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్ పై నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని స్పష్టం చేసింది.

నేడు ఎన్‌సీటీఈ సభ్యకార్యదర్శితో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి భేటీ

- ఢిల్లీ బయల్దేరిన యూఎస్‌పీసీ, జాక్టో నేతలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)పై చర్చించేందుకు జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్‌సీటీఈ) సభ్యకార్యదర్శి కెసాంగ్ వై షెర్పతో శుక్రవారం ఉదయం 11.30 గంటలకు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సమావేశమవుతారు. గురువారం సాయంత్రం ఎమ్మెల్సీ నర్సిరెడ్డితోపాటు యూఎస్‌పీసీ, జాక్టో నేతలు కె జంగయ్య, చావ రవి, సదానందంగౌడ్, పర్వత్‌రెడ్డి, వై అశోక్‌కుమార్, పి నాగిరెడ్డి, యు పోచయ్య, రాధాకృష్ణ, కృష్ణుడు ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. రాష్ట్రంలో నెలకొన్న టెట్ వివాదంపై ఎన్‌సీటీఈ సభ్య కార్యదర్శితో చర్చించనున్నారు. అయితే ఉపాధ్యాయులు పదోన్నతి పొందాలంటే టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి అని ఎన్‌సీటీఈ స్పష్టం చేసింది. దీనిపై ఉపాధ్యాయుల్లో కొన్ని సందేహాలున్నాయి. వాటిని నివృత్తి చేసుకోవడం తోపాటు ఎవరు ఏ పేపర్ రాయాలనే దానిపై స్పష్టత రావాల్సి ఉన్నది. ఎన్‌సీటీఈ సభ్య కార్యదర్శితో సమావేశం తర్వాత ఉపాధ్యాయుల్లో ఉన్న గందరగోళ పరిస్థితులపై స్పష్టత వచ్చే అవకాశమున్నది.

హిమాలయ నుంచి రీ-హైడ్రేట్ ఎలక్ట్రోలైట్ డ్రింక్

న్యూఢిల్లీ : అలసట, రీ-హైడ్రేషన్ ఎదుర్కొనేందుకు కొత్తగా రీ-హైడ్రేట్ పానియాన్ని విడుదల చేసినట్లు హిమాలయ వెల్‌నెస్ కంపెనీ తెలిపింది. ఆపిల్, ఆరెంజ్ రుచులలో దీన్ని అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. ఎలక్ట్రోలైట్ పానీయం, శరీరం కోల్పోయిన పోషకాలను వేగంగా తిరిగి భర్తీ చేసేందుకు తయారు చేయగా, వినియోగదారులకు తాజాదనాన్ని ఇస్తుందని ఆ కంపెనీ ప్రతినిధి వికాస్ బన్సీ తెలిపారు.

8 నుంచి ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపీఓ

న్యూఢిల్లీ : ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) మే 8 నుంచి ప్రారంభం కానుందని ఆ సంస్థ తెలిపింది. 10న ముగియనున్న ఈ ఇష్యూలో రూ.3,000 కోట్లు సమీకరించాలని కంపెనీ నిర్దేశించుకుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 7న ఇష్యూ ప్రారంభం కానుంది. ఈ ఇష్యూ వివరాలను గురువారం బ్లాక్‌స్టోన్ సీనియర్ అధికారులు అమిత్ దీక్షిత్, ముకేశ్ మెహతా, ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ ఎండీ రిషి ఆనంద్ మీడియాకు వెల్లడించారు. ఈ ఇష్యూలో భాగంగా రూ.1,000 కోట్ల విలువైన తాజా షేర్లను జారీ చేయడంతో పాటు ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిలో ప్రమోటరు బీసీపీ టోప్కో 7 పీటీఈ లిమిటెడ్ రూ.2,000 కోట్ల విలువైన షేర్లను విక్రయించనుంది. ప్రస్తుతం ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్‌లో బ్లాక్‌స్టోన్ గ్రూపునకు చెందిన బీసీపీ టోప్కోకు 98.72 శాతం, ఐసీఐసీఐ బ్యాంక్‌కు 1.18 శాతం చొప్పున వాటాలున్నాయి.

ఇసుజు నుంచి 'లైఫ్‌స్టైల్ పికప్' మోడల్స్

చెన్నయ్ : ఇసుజు మోటార్స్ ఇండియా కొత్తగా మార్కెట్లోకి లైఫ్‌స్టైల్ పికప్ మోడల్స్‌ను విడుదల చేసినట్లు తెలిపింది. ఇందులో మరింత ఆకర్షణీయమైన పిక్ అప్ కల్ట్ అవతార్‌లో వి క్రాస్ జెడ్ ప్రెస్టీజ్‌ను పరిచయం చేసినట్లు పేర్కొంది. చెన్నయ్ ఎక్స్‌షోరూం వద్ద విక్రాస్ జడ్ ప్రారంభ ధరను రూ.25,51,700గా, విక్రాస్ ప్రెస్టిజ్ దరను రూ.26,91,700గా ప్రకటించింది. ఇవి కొండ ప్రాంతాల్లోనూ గంటకు 4-30 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలవని తెలిపింది.

భవిష్యత్ తరాలకు వృక్ష సంపదను అందించాలి

- పచ్చని పుడమి కోసం 'వక్ష వేద్ అరణ్య'

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భవిష్యత్ తరాలకు మనం అందించే అత్యంత విలువైన సంపద వృక్ష సంపదే అని పద్మశ్రీ అవార్డు గ్రహీత అనిజాదవ్ పాయంగ్ తెలిపారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా మొక్కల పెంపకం, పర్యావరణహిత కార్యక్రమాలను చేపట్టిన రాజ్యసభ మాజీ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ గురువారం మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అస్సాంకు చెందిన ప్రముఖ ప్రకృతిప్రేమికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత జాదవ్ పాయంగ్‌తో కలిసి అస్సాంలో 'వక్ష వేద్ అరణ్య' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాయంగ్ మాట్లాడుతూ వృక్షాలను కొట్టివేయకుండా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అవి కూడా మనుషుల్లాగే జీవాలనీ, తాము బతుకుతూ.. మనకు బతుకునిస్తున్నాయనీ, వాటిని కాపాడుకోవటం ప్రతీ మనిషి బాధ్యతని సూచించారు.

బీజేపీ ఓటమే దేశానికి రక్ష

- 'నయవంచన' పుస్తకావిష్కరణలో వీహెచ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడిస్తేనే దేశానికి రక్షణ ఉంటుందని మాజీ ఎంపీ వి.హనుమంతరావు చెప్పారు. రిజర్వేషన్లు రద్దు లక్ష్యంగా ఆ పార్టీ కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. ఎస్సీ,ఎస్టీ,ఓబీసీ,మైనార్టీ ప్రజలకు అన్యాయం చేసేందుకు ప్రయత్నిస్తోందని తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక రూపొందించిన 'నయవంచన, పదేండ్ల నిరంకుశ పాలన, బీజేపీ పది దారుణాలు' అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు.ఈ పుస్తకాన్ని నవతెలంగాణ బుక్‌హౌస్ ప్రచురించింది. అంతకు ముందు టీపీసీసీ మేధావులు విభాగం చైర్మెన్ ఆనంతుల శ్యామ్‌మోహన్, నాయకులు కమలాకర్‌రావు, సూర్యనాయక్, డాక్టర్ గౌతమ్‌రెడ్డి, గంట సత్యనారాయణ తదితరులు కూడా ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ బుక్‌హౌస్ ఎడిటర్ కె. ఆనందాచారి, నవతెలంగాణ బుక్ హౌస్ జనరల్ మేనేజర్ ఆర్.వాసు, సీనియర్ జర్నలిస్టు గుడిగ రఘు, బుక్‌హౌస్ చిక్కడ్‌పల్లి బ్రాంచ్ ఇన్‌ఛార్జి వి. రఘు తదితరులు ఉన్నారు.

గూగుల్‌లో పైథాన్ టీమ్‌కు ఎసరు

- 200 మందిపై వేటు

న్యూయార్క్ : టెక్ దిగ్గజం గూగుల్‌లో ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. వ్యయ నియంత్రణలో భాగంగా పైథాన్ టీమ్ మొత్తాన్ని ఎత్తేసింది. దీంతో 200 మంది ఉద్యోగులను ఇంటికి పంపించిందని సమాచారం.

తెలంగాణ గొంతు నులిమిన

మోడీ సర్కార్



ఏపీ విభజన సమయంలో కేంద్ర ప్రభుత్వ హామీలు

- రెండు రాష్ట్రాల రక్షణకు అదనపు పోలీసు బలగాల సహాయం
- విద్యుత్, కృష్ణా, గోదావరి నదుల వివాదాల పరిష్కారం
- బడ్జెట్ ద్రవ్యలోటు పూడ్చడం పన్నుల ప్రోత్సాహానికి సహాయం

తెలంగాణకు :

- హార్టికల్చర్ యూనివర్సిటీ, ట్రైబల్ యూనివర్సిటీ
- బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ
- ఎన్‌టిపీసీ ఆధ్వర్యంలో 4వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం
- ఎన్‌హెచ్‌ఏఐకి రోడ్డు కనెక్షన్లు
- ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ

రాష్ట్ర విభజన సమయంలో 'సోనియమ్మనే కాదు, చిన్నమ్మను నన్ను కూడా గుర్తు పెట్టుకోండి' అని ఆనాటి పార్లమెంటు సభ్యురాలు సుష్మా స్వరాజ్ చెప్పారు. వారు చెప్పినట్టుగానే పార్లమెంటు ఎన్నికల తర్వాత మోడీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వమే ఏర్పడింది. మోడీ పాలనకు పదేండ్లు నిండాయి. ఈ పార్లమెంటు ఎన్నికలలో మోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలముందు ముద్దాయిగా నిలబడింది. చేసిన బాసలు మరచిపోవడమే కారణం. నమ్మిన ప్రజలను మోసగించడమే కారణం.

బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ స్వాహా!
కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ స్వాహా!
గిరిజన విశ్వవిద్యాలయం దిక్కులేదు
పసుపు బోర్డ్ పత్తాలేదు
ఆదిలాబాద్ సీ.సీ.ఐ
ఇంతే సంగతులు

పరిష్కరించే బదులు రెండు రాష్ట్రాల మీద పెత్తనం చెలాయించే ప్రయత్నం చేస్తున్నది. రెండు తెలుగు రాష్ట్రాలకు ద్రవ్యలోటు పూడ్చడం కోసం పన్నుల ప్రోత్సాహక సహాయం చేస్తామని అప్పుడు చెప్పారు. తెలంగాణకు రెవిన్యూ లోటు లేదు. ద్రవ్యలోటు పూడ్చేందుకు సహాయం చేయకపోగా రాష్ట్రానికి రావల్సిన బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వాన్ని వేధించింది.

ఇంతవరకూ సొంత భవనాలు లేవు. ట్రైబల్ యూనివర్సిటీ గురించి పదేండ్ల తర్వాత కేవలం ప్రకటన మాత్రమే జరిగింది. బయ్యారం ఉక్కు కర్మాగారం ఊసే మరిచింది. సాధ్యాసాధ్యాల పరిశీలనకు కూడా సిద్ధపడలేదు. ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో 4వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రారంభించవలసి ఉండగా పదేండ్ల తర్వాత 1600మెగావాట్ల యూనిట్ మాత్రమే ప్రారంభించారు. దానికే గొప్పలు చెప్పుకుంటున్నారు. కీలకమైన జాతీయ రహదారులకు రాష్ట్రం నుంచి నాలుగు లింకు రోడ్ల నిర్మాణానికి వాగ్దానం చేసారు. ఒక్క లింకు రోడ్డుకు మాత్రమే 2020లో శంకుస్థాపన చేసి నత్తనడకన పనులు చేస్తున్నారు. మిగిలిన మూడు రహదారులకు దిక్కు లేదు.

సింగరేణి ప్రయివేటు

నదీజలాల పంపిణీ విషయంలో తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన కేసును ఉపసంహరించుకుంటే పరిష్కరించే బాధ్యత కేంద్రం తీసుకుంటుందన్నారు. నాటి కెసిఆర్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేసు ఉపసంహరించుకున్నది. నదీజలాల పంపిణీ సమస్య మాత్రం నేటికీ కొలిక్కి రాలేదు. కేంద్ర ప్రభుత్వం సమస్యను బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు అప్పగించి చేతులు దులుపుకున్నది. రెండు రాష్ట్రాలు ఘర్షణ పడుతున్నాయన్న సాకుతో ఉభయ తెలుగు రాష్ట్రాల నదీజలాల ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించాలని ఆదేశాలు జారీ చేసింది. పిల్లి, పిల్లి తగాదాను కోతి పరిష్కరించినట్టున్నది ఇది. సమస్యను

సింగరేణిలో పెట్టుబడులు 51శాతం తెలంగాణ రాష్ట్రానివి కాగా 49శాతం కేంద్ర ప్రభుత్వం వాటాలున్నాయి. ఈ నిష్పత్తి కొనసాగించకుండా కేంద్రం తన వాటాలను ప్రైవేటు వ్యక్తులకు అమ్మేందుకు ప్రయత్నిస్తున్నది. ఇది తెలంగాణ ప్రజలను మోసగించడమే. ఒక దశలో కేంద్రం వాటా కూడా రాష్ట్ర ప్రభుత్వమే తీసుకోవడానికి సిద్ధపడింది. ఈ విషయంలో మాత్రం కేంద్రం స్పందించలేదు. మరోవైపు రాష్ట్రంలో ఉన్న బొగ్గు బ్లాకులను ప్రైవేటు సంస్థలకు ధారాదత్తం చేస్తున్నది. అంటే క్రమంగా సింగరేణి సంస్థను బలహీనపర్చటమే. తెలంగాణకు మణిహారమైన బొగ్గు గనులను తస్కరించటమే. హార్టికల్చర్ యూనివర్సిటీని ఇచ్చామనిపించుకున్నారు.

రాష్ట్రాలపై దాడి

మరోవైపు రాజ్యాంగం ప్రకారం వ్యవసాయం రాష్ట్రాల పరిధి. విద్య, విద్యుత్తు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. ఈ మూడింటినీ రాజ్యాంగ విరుద్ధంగా కేంద్రం కబళించింది. నూతన విద్యా విధానం పేరుతో దేశమంతా విద్యను కార్పొరేటీకరించే విధంగా చట్టం చేసింది. రైతు వ్యవస్థనే ధ్వంసం చేసి వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు కేంద్రం ప్రయత్నించింది. ఇందుకోసం మూడు చట్టాలు చేసి అమలు చేసేందుకు విఫలయత్నం చేసింది. విద్యుత్తు సవరణ బిల్లు పెట్టింది. చట్టం చేసి రాష్ట్రాల మీద రుద్దేందుకు ప్రయత్నిస్తున్నది. ఇదే జరిగితే తెలంగాణ రైతాంగానికి ఉచిత విద్యుత్తుకు ముప్పు ఏర్పడుతుంది. గృహ వినియోగదారులకు కూడా బిల్లు విపరీతంగా పెరుగుతుంది. కేంద్రం అటవీ చట్టాలను సవరించింది. అడవులను బడాబాబుల చేతుల్లో పెడుతున్నది. భద్రాచలం, ఆదిలాబాద్, నిర్మల్, కుమరం భీమ్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు ప్రాంతాల ఆదివాసీల జీవితాలతో చెలగాటమాడుతున్నది. బీజేపీ కనుసన్నలలో నడుచుకోవడానికి సిద్ధపడని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం వేధిస్తున్నది. రాజ్యాంగబద్ధంగా నడుచుకోకుండా కేంద్ర ప్రభుత్వ రాజకీయ ఏజెంటుగా పనిచేయడానికి సిద్ధపడేవారిని ఈ రాష్ట్రాలకు గవర్నర్లుగా నియమిస్తున్నది. వీరు ఎన్నికైన ముఖ్యమంత్రులకు పోటీ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. మోడీని, బీజేపీని వ్యతిరేకించే నాయకులపైనా, సంస్థలపైనా ఐటి, ఈడీ, సీబీఐ లాంటి సంస్థలను ప్రయోగించి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. దేశంలో ఇద్దరు ముఖ్యమంత్రులను అరెస్టు చేయడమే కాదు, తెలంగాణ లో కూడా కవితను ఈ బ్లాక్‌మెయిల్ రాజకీయాలలో భాగంగానే అరెస్టు చేసారు. ఇంత జరిగినా కవిత విషయంలో కేసిఆర్ నోరు మెదపకపోవడం ఆశ్చర్యకరం.

'గంగా జమున తెహజీబ్' ధ్వంసం

తెలంగాణ సున్నితమైన రాష్ట్రం. అనేక పట్టణాలలో గణనీయమైన సంఖ్యలో ముస్లిం మైనారిటీలున్నారు. హిందూ, ముస్లిం ప్రజలు సమ్మిళిత సంస్కృతులతో తరతరాలుగా సహజీవనం చేస్తున్నారు. జమీందార్లు, జాగీర్దార్ల దోపిడీకి వ్యతిరేకంగా, రజాకార్ల దౌర్జన్యానికి, నిజాం నిరంకుశ రాచరికానికి వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడిన గడ్డ. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం ఐదేండ్ల పాటు సాయుధ తిరుగుబాటు చేసిన పోరుభూమి. ఈ పోరాటంతో అణువంత సంబంధం లేని ఆర్ఎస్ఎస్, దాని రాజకీయ విభాగం అయిన బీజేపీ ఇప్పుడు మత చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయి. ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకునే పండుగలు, వేడుకలను కూడా భావోద్వేగాలను ఉసిగొలిపేందుకు వాడుకుంటున్నారు. కుటుంబాలు బంధుమిత్రులతో సంతోషంగా గడపవలసిన సమయంలో భయకంపితులను చేస్తున్నారు. ఓటుబ్యాంకు కోసం మతాన్ని వాడుకుంటున్నారు.

కాజీపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీని గుజరాత్‌కు తరలించుకుపోయారు. తెలంగాణకు మొండిచేయి చూపారు. అంటే విభజన హామీలు అమలుచేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం కావడమే కాదు, తెలంగాణ ప్రజలను మోసం చేసింది బీజేపీ ప్రభుత్వం.

కీలక వాగ్దానాలకు దిక్కే లేదు

నిజామాబాద్‌కు పసుపు బోర్డు, ఆదిలాబాద్‌లో సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పునరుద్ధరణ, విమానాశ్రయం నిర్మాణం లాంటి వాగ్దానాలు అటకెక్కించారు. హైదరాబాద్‌లో ఎంఎంటిఎస్ విస్తరించకపోగా, ఉన్న మొదటి దశను కూడా రద్దు చేసే ప్రయత్నంలో ఉన్నారు. ఎంఎంటిఎస్ రైళ్ళు ఎప్పుడు రద్దవుతాయో అర్థంకాని స్థితిలో ప్రయాణీకులు ఇబ్బందిపడుతున్నారు. సాగునీటి సమస్య సవాలుగా ఉన్న తెలంగాణకు ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హెూదా ఇచ్చేందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిరాకరిస్తున్నది.

బీఆర్ఎస్ లాలూచీ కుస్తీ ఫలితమే...

గత పదేండ్ల కాలంలో తొమ్మిదిన్నరేండ్లు తెలంగాణను పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం విభజన హామీల అమలు కోసం కేంద్రంతో నిజాయితీగా పోరాడలేదు. లాలూచీ కుస్తీ నడిపింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహకార ధోరణి అని సాకు చెప్పింది. మనది ఫెడరల్ రాజ్యాంగం. కేంద్ర, రాష్ట్ర సంబంధాలు చాలా కీలకమైనవి. భారతదేశం రాష్ట్రాల సమాఖ్యగా రాజ్యాంగం స్పష్టం చేసింది. రాష్ట్రాల అధికారాలు, హక్కులు, వనరులకు చాలా ప్రాధాన్యత ఉన్నది. వీటికోసం పోరాడిన పార్టీలకే దేశ చరిత్రలో గౌరవం దక్కింది. కేంద్రంతో పోరాడకుండా పరిష్కారమయ్యే సమస్య కాదిది. పోరాడే హక్కు రాష్ట్రాలకున్నది. కానీ గత టిఆర్ఎస్ ప్రభుత్వం దీనికి వక్రభాష్యాలు చెప్పింది. వారు చెప్పిన మేరకైనా కేంద్రంతో సహకరించి సాధించిందేమీ లేదు.

కేసీఆర్ ప్రచారంపై నిషేధం.. మోడీ, రేవంత్ కుట్రే..

- ఫేక్ వీడియోలు ఈసీకి కనిపించడం లేదా?
- ఎన్ని నిషేధాలు పెట్టినా 16 సీట్లు మావే..: మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ- సూర్యాపేట

మోడీ, రేవంత్ కుట్రలో భాగంగానే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రచారంపై నిషేధం విధించారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మోడీ, రేవంత్‌రెడ్డి విద్వేష ప్రసంగాలు, ఫేక్ వీడియోలు ఈసీకి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ నేతలు నేత కార్మికుల పట్ల అవమానకరంగా మాట్లాడటంపై స్పందించిన కేసీఆర్ మాటలను వక్రీకరించారని అన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో రేవంత్, మోడీకి వణుకు మొదలైందని విమర్శించారు. చోటే భాయ్.. బడే భాయ్ ఇద్దరూ కుట్ర చేసి కేసీఆర్ ప్రచారం ఆపాలని చూస్తున్నారని అన్నారు. కేసీఆర్‌ని అడ్డుకోవాలనుకుంటే.. ప్రచారానికి మించి రెట్టింపు ప్రజా మద్దతు వస్తుందని చెప్పారు. ఫేక్ వీడియోలు



ప్రచారం చేసిన రేవంత్‌కేమో నోటీసులతో సరిపెట్టారని, తమ సోషల్ మీడియా ఇన్‌చార్జి క్రిశాంక్‌ను మాత్రం అరెస్టు చేశారని, తమ అధినేత కేసీఆర్ ప్రచారంపై నిషేధం విధించారని ఆవేదన వ్యక్తం చేశారు. వీధి రౌడీగా మాట్లాడిన రేవంత్ స్వేచ్ఛగా తిరుగుతుంటే కేసీఆర్‌ని మాత్రం ఇంటికి పరిమితం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ ఢిల్లీ మూటలపై సమాచారం ఉంటే మోడీ ఎందుకు కేసులు పెట్టడం లేదని, ఆయన అవినీతి గురించి తెలిసినా విచారణ సంస్థలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. కేసీఆర్ లేవనెత్తుతున్న ప్రజా సమస్యలు చర్చకు రాకుండా చేసేందుకు డ్రామాలు ఆడుతున్నారన్నారు.

ఇలాంటి నిషేధాలు ఏవీ కేసీఆర్‌ను ఆపలేవని, 16 సీట్లు తమవే అని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు మద్దతుగా నేతన్నలు కదిలి వస్తున్నారని చెప్పారు. ఓటుకి నోటు కేసు ఇక్కడే ఉంటే ప్రభావితం చేస్తారని అనుమానం ఉందన్నారు. అందుకే ఇతర రాష్ట్రంలోకి మార్చాలని కోరామన్నారు. కోర్టు నుంచి సరైన నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నామన్నారు.

పని దినాలతోపాటు, కూలి పెంపు

- పెద్దపల్లి ఎన్నికల ప్రచారంలో ఉపాధి కూలీలతో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

దేశంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి రాహుల్‌గాంధీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే జాతీయ గ్రామీణ ఉపాధిహామీ కూలీలకు పని దినాలతోపాటు రోజువారీ కూలి పెంపుదల చేస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భరోసా ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వంశీకృష్ణతో కలిసి గురువారం పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఉపాధి హామీ కూలీలతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని వారికి మొదటి దఫాలో ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. గడ్డం వంశీకృష్ణకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. ప్రధాని మోడీ పదేండ్లుగా ఉపాధి హామీ నిధులు తగ్గించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 100 రోజులు ఉన్న ఉపాధి కూలీ పని దినాలను 200 రోజులు, రోజుకు కూలీల



వేతనం రూ.400కు పెంచుతామన్నారు. మంత్రి దుద్దిళ్ల ఆశీర్వాదంతో ఇక్కడ నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

ఈ పార్లమెంటు ఎన్నికల్లో పేదల కోసం ఐదు న్యాయ గ్యారంటీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రవేశపెట్టారని వివరించారు. పదేండ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి, అధిక ధరలు, నిరుద్యోగంతో ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. తనను ఆదరించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లగొండ, వరంగల్, ఖమ్మం.. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల

- ఈ నెల 9 వరకు నామినేషన్ల స్వీకరణ
- 27న పోలింగ్, జూన్ 5న ఓట్ల లెక్కింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. గత నెలలో షెడ్యూల్‌ను ప్రకటించిన ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ విడుదల చేయగానే ఎన్నికలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఈ నెల 9 వరకు సెలవు దినాలు మినహా, మిగతా అన్ని పని దినాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 10న వాటిని పరిశీలిస్తారు. నామినేషన్ల ఉప సంహరణకు ఈ నెల 13 వరకు అవకాశం ఉంది. 27న పోలింగ్, జూన్ 5న ఓట్ల లెక్కింపు జరుగనుంది. 12 జిల్లాల పరిధిలో విస్తరించిన ఈ నియోజక వర్గంలో పోటీ చేసే అభ్యర్థులెవరైనా నల్లగొండ కలెక్టరేట్‌లో నామినేషన్ దాఖలు చేయాల్సి ఉంటుంది.

4,61,806 మంది ఓటర్లు

ఈ నియోజకవర్గం పరిధిలో 4,61,806 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారు. ఇక్కడినుంచి గతంలో ఎమ్మెల్సీగా ఎన్నికైన డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. అధికార కాంగ్రెస్ తమ పార్టీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌ను ప్రకటించింది. బీఆర్ఎస్, బీజేపీలు ఇంకా అభ్యర్థులను ప్రకటించలేదు. కాగా ప్రధాన పార్టీలతో పాటు ఈ సారి పలువురు ఇండిపెండెంట్లుగా బరిలో ఉంటారని భావిస్తున్నారు.

కాంగ్రెస్ భరోసా

తెలుగులో నేడు మ్యానిఫెస్టో విడుదల

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ భరోసా కల్పించనుంది. కొన్ని వాగ్దానాలు చేయనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు కీలక నేతలు శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జాతీయస్థాయిలో రూపొందించిన మ్యానిఫెస్టోను తెలుగులో విడుదల చేయనున్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఏం చేయబోతున్నారో కాంగ్రెస్ నేతలు ఈ సందర్భంగా ప్రకటించనున్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్రానికి అన్ని వైపులా నాలుగు ఇండస్ట్రీయల్ కారిడార్లను ఏర్పాటు చేస్తామంటూ కాంగ్రెస్ భరోసా ఇవ్వనుంది. తద్వారా ఆయా వెనకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందడంతోపాటు నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పిస్తామని మాట ఇవ్వనున్నట్టు తెలిసింది. ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న సుప్రీం కోర్టు బెంచ్‌ని రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామని హస్తం పార్టీ హామీ ఇవ్వనుంది. దీంతో దక్షిణ భారత దేశానికి రాష్ట్రం న్యాయ కేంద్రంగా మారనుందని విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్ర విభజన చట్టంలో నాటి యూపీఏ ప్రభుత్వం పలు హామీలను ఇచ్చింది. పదేండ్ల బీజేపీ పాలనలో వాటిలో ఏ ఒక్కటీ అమలు చేయకపోవడంతో దాన్ని ఎన్నికల ఆయుధంగా మార్చుకోవాలని కాంగ్రెస్ భావిస్తున్నది. రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన వాటిని రాబట్టడంలో బీఆర్ఎస్ విఫలమైందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లనుంది. తమ మ్యానిఫెస్టో ద్వారా అటు బీజేపీ, ఇటు బీఆర్ఎస్ పార్టీలను దెబ్బకొట్టాలని ఆ పార్టీ భావిస్తోంది. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఎన్నికల నినాదంగా మారిందనీ, తెలంగాణ ఉద్యమంలో బీఆర్ఎస్ పార్టీ దీన్ని ఎజెండాగా చేసుకున్న విషయాన్ని గుర్తు చేయనుంది. ఖాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం కూడా తెలంగాణ సెంటిమెంట్‌గా మారిపోయింది. కానీ దాన్ని సాధించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైంది. రాష్ట్రంలో బీజేపీ నేతలు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడం తప్ప విభజన హామీలు ఏమయ్యాయో కూడా చెప్పటం లేదు. ఈ క్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు వరప్రదాయినిగా భావిస్తున్న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా సాధిస్తామని ముఖ్యమంత్రి మ్యానిఫెస్టో ద్వారా భరోసా ఇవ్వనున్నారు. అయితే బీఆర్ఎస్ సర్కారు ఈ ప్రాజెక్టుపై తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రశ్నించిందంటూ కాంగ్రెస్ విమర్శలు గుప్పిస్తోన్న విషయం తెలిసిందే. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్టుమెంట్ రీజియన్ (ఐటీఐఆర్)ను గత యూపీఏ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రకటించింది. దీని ద్వారా లక్షల కోట్ల పెట్టుబడులతోపాటు ప్రత్యక్షంగానో, పరోక్షంగా రెండు లక్షల మందికి ఉపాధి అవకాశాలు దొరుకుతాయని అంచనా వేసింది. అలాంటి ప్రతిష్టాత్మకమైన ఐటీఐఆర్ ప్రాజెక్టును కమలం, కారు పార్టీలు నిర్వీర్యం చేశాయని కాంగ్రెస్ ఇప్పటికే అనేకసార్లు ఆరోపించింది. కేంద్రంలో తాము అధికారంలోకి రాగానే ఈ ప్రాజెక్టును పునరుద్ధరించే చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించనుంది. ముఖ్యంగా ఐఐఎం, నవోదయ, సైనిక స్కూల్స్ ఏర్పాటుకు హామీ ఇవ్వనుంది. మొత్తంగా 25 అంశాలతో కూడిన కాంగ్రెస్ తెలుగు మ్యానిఫెస్టోలో విడుదల చేయనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

ఢిల్లీ సామ్రాట్టులకు లొంగం

(మొదటి పేజీ తరువాయి)

చేసుకుంటారా..? బీజేపీ ప్రభుత్వాన్ని రద్దు చేస్తారో మీరే తేల్చుకోవాలని ప్రజలకు సూచించారు. పదేండ్ల పాటు దేశాన్ని పాలించిన బీజేపీ తెలంగాణకు ఎలాంటి లబ్ధి చేకూర్చలేదని చెప్పారు. బయ్యారం ఉక్కు కర్మాగారం, ఐటీఐఆర్, సీసీఐ, ఐటీడీఏల పూర్వ వైభవం కోసం నిధులు ఇవ్వకుండా.. మోడీ, అమిత్‌షా ఈ రాష్ట్రానికి గాడిద గుడ్డు ఇచ్చారని విమర్శించారు. స్థానిక ఎంపీ సోయం బాపురావు మంత్రుల వద్దకు వెళ్లి ఈ ప్రాంతానికి నిధులు ఇవ్వాలని అడిగినా పట్టించుకోలేదని చెప్పారు. గోండులకు మంత్రివర్గంలో స్థానం కల్పించలేదని, ఈ ఎన్నికల్లో సోయంకు టికెట్ ఇవ్వకుండా బీజేపీ అవమానించిందని అన్నారు. అమిత్‌షా, కేసీఆర్‌లాగా గోడం నగేష్ కూడా ఓ దొరనేనని అన్నారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు పెంచుతుందని చెప్పారు.

పదేండ్లపాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చేసిందేమీలేదన్నారు. కుమురంభీం ప్రాజెక్టుకు కాల్వల నిర్మాణం చేపట్టలేదని, పోడు భూములు, సాగునీటి సమస్య, వంతెనల నిర్మాణాలను పట్టించుకోకుండా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఇక్కడ 17సార్లు లోక్‌సభ ఎన్నికలు జరిగితే ఒక్కసారి కూడా ఇతర పార్టీలు మహిళలకు టికెట్ కేటాయించలేదని.. కాంగ్రెస్ తొలిసారి మహిళకు టికెట్ ఇచ్చిందని గుర్తుచేశారు. ఆదిలాబాద్ ప్రాంతంపై సుగుణక్కకు పూర్తిగా అవగాహన ఉందని, సమస్యల పట్ల చిత్తశుద్ధి, పోరాడే తెగింపు ఉందని, లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే ఐదు అమలు చేశామని చెప్పారు. త్వరలోనే రాష్ట్రంలో 4.50లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. బీజేపీకి ఓటేస్తే రిజర్వేషన్ల మీద పోటు పొడిచినట్లేనని చెప్పారు. ఆసిఫాబాద్ సభలో మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, అభ్యర్థి ఆత్రం సుగుణ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాంనాయక్ పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ రాత్రిపూట ఒక్కటే..

(మొదటి పేజీ తరువాయి)

బద్దలు కొట్టే అవకాశం సిద్దిపేట ప్రజలకు వచ్చిందన్నారు. 45 ఏండ్లు మామా అల్లుళ్ళు సిద్దిపేటకు శనిలా దాపురించారన్నారు. కరీంనగర్ నుంచి వచ్చిన వెంకట్రామిరెడ్డికి ఇక్కడ అవకాశం ఎందుకు ఇచ్చారని, పోటీలో ఉండటానికి సిద్దిపేట ప్రాంతంలో ఒక్కరూ లేరా అని ప్రశ్నించారు. నీలం మధును లక్ష మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. మధు గెలిస్తే ముదిరాజులకు మంత్రి పదవి ఇస్తామని, బీసీ-డీ నుంచి ఏలో చేరుస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు మంత్రి కొండా సురేఖ, టీజేఎస్ అధ్యక్షులు కోదండరామ్, పూజల హరికృష్ణ, నీలం మధు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రోహిత్, నాయకులు నర్సారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి, ఎలక్షన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సురేష్, అద్దంకి దయాకర్, మదన్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

అంతర్జాతీయ కోర్టు అన్యాయం!

గాజాలో పాలస్తీనియన్ల మారణకాండకు పాల్పడుతున్న ఇజ్రాయిల్‌కు జర్మనీ చేస్తున్న ఆయుధ ఎగుమతులు నిలిపివేయాలంటూ నికరాగువా చేసిన వినతిని ఏప్రిల్ 30న అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిజె) తిరస్కరించింది. దక్షిణాఫ్రికా దాఖలు చేసిన మరొక వాజ్యంలో మారణకాండ నిలిపివేయాలంటూ అదే కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఇజ్రాయిల్ ఏమాత్రం ఖాతరు చేయటం లేదు. అలాంటి నేరదేశానికి ఆయుధాలు సరఫరా చేయవచ్చంటూ జర్మనీకి అనుమతి ఇచ్చిన తీరు న్యాయవ్యవస్థల మీద జనానికి ఉన్న విశ్వాసాన్ని పొగొట్టేది తప్ప మరొకటి కాదు. ఇప్పటికే 35,568 మందిని చంపిన యూదు దురహంకారులు ఇంకెందరినీ బలితీసుకుంటారో ఎన్ని వేల మందిని గాయపరుస్తారో తెలియదు. ఇంకా మిగిలి ఉన్న భవనాలను కూల్చివేస్తూ గాజాను మరుభూమిగా మారుస్తున్నప్పటికీ అంతర్జాతీయ న్యాయస్థానం పాలస్తీనియన్ల పట్ల అన్యాయంగా ప్రవర్తిస్తున్నదనే చెప్పాలి. మరణించిన వారిలో 70శాతంపైగా మహిళలు, పిల్లలే ఉన్నారన్న పచ్చి నిజాలను చూసేందుకు నిరాకరిస్తున్నది. కోర్టు తీరు అక్కడ జరుగుతున్నది మారణ కాండ అని ఇంతవరకు రుజువు కాలేదన్న జర్మనీ వాదనను బలపరచటం తప్ప మరొకటి కాదు. ఆ దుర్మార్గాన్ని నిస్సిగ్గుగా బల పరుస్తున్న పశ్చిమదేశాలు చేస్తున్న వాదనలు కూడా అవే. ఈ కేసులో న్యాయస్థానాన్ని, ప్రపంచాన్ని తప్పుదారి పట్టించేందుకు జర్మనీ అడుగడుగునా ప్రయత్నించటమే కాదు వంచనకు పాల్పడింది.

> గాజాలో జరుగుతున్న దారుణాలను అనేక ఐరాస సంస్థలు నివేదిస్తున్నప్పటికీ న్యాయమూర్తులు పట్టించుకోలేదు. తాను ఇచ్చిన ఆదేశాలను అమలు జరప నిరాకరిస్తున్న ఇజ్రాయిల్‌ను కట్టడి చేయలేని అశక్తత అంతర్జాతీయ న్యాయస్థానానిది. అందువలన కోర్టులను నమ్ముకొని వేచి ఉండకుండా అమెరికాలో ఉద్యమిస్తున్న విద్యార్థుల మాదిరి ప్రపంచంలోని శాంతి, అభ్యుదయ శక్తులు పెద్ద ఎత్తున కదిలి ఇజ్రాయిల్‌ను, దానికి మద్దతు ఇస్తున్న సామ్రాజ్యవాదుల మీద ఒత్తిడి తేవాలి, మారణకాండ నివారణకు పూనుకోవాలి.


గతేడాది అక్టోబరులో హమాస్ సాయుధులు ఇజ్రాయిల్‌పై దాడి జరిపినపుడు ఐరాస సహాయ సిబ్బందిలో కొందరు హమాస్‌కు సహకరించారని ఇజ్రాయిల్ ఆరోపించింది. నిజానిజాల నిర్ధారణ కాకుండానే ఇతర నాటో దేశాలతో పాటు పాలస్తీనియన్లకు ఐరాస



చేస్తున్న మానవతా పూర్వక సాయానికి నిధులు నిలిపివేసిన దేశాల్లో జర్మనీ ఒకటి. గాజాలో మారణకాండ జరుపుతున్నట్లు ఇంకా నిర్ధారణ కాలేదు కనుక తాము చేస్తున్న సాయాన్ని, విక్రయిస్తున్న ఆయుధాలను మారణకాండకు వినియోగిస్తున్నారని చేసిన అభియోగం చెల్లదని అదే జర్మన్లు ఐసిజెలో వాదించారు. భద్రతా మండలి, ఐరాస సాధారణ అసెంబ్లీలో దారుణంపై ప్రవేశపెట్టిన తీర్మానాలు, పాలస్తీనాలో భాగాలైన గాజా, పశ్చిమ గట్టు ప్రాంతాలలో ఇజ్రాయెల్ జరుపుతున్న దారుణాలు జర్మనీకి కనిపించటం లేదా ? ఇజ్రాయిల్ దిగుమతి చేసుకుంటున్న ఆయుధాలలో జర్మనీ నుంచే 30శాతం వస్తున్నాయి. అమెరికా ప్రధమ స్థానంలో ఉంది. ఆయుధ ఒప్పందాలు అక్టోబరు ముందు చేసుకున్నవని ఒక ముక్తాయింపు, తామిచ్చిన ఆయుధాలు గాజాలో ఉపయోగిస్తున్న రుజువుల్లేవని దబాయింపు, ఇస్తున్న ఆయుధాలు యుద్ధాలకు ఉపయోగించేవి కాదని, మిలిటరీయేతర పరికరాలని బుకాయింపులకు పాల్పడింది. తాటి చెట్టు ఎందుకు ఎక్కావంటే దూడకు అవసరమైన గడ్డి ఎక్కడుందో చూద్దామని చెప్పినట్లుగా తాము సరఫరా చేసిన ఐదులక్షల మెషిన్ గన్ తూటాలు ఇజ్రాయిల్ మిలిటరీ "శిక్షణ" కోసమని కోర్టుకు తెలిపింది. ఇలాంటివే ఎన్నో వక్రీకరణలు జర్మనీ దాఖలు చేసిన పత్రాల్లో ఉన్నాయి.

ఐరాస శరణార్థుల సాయ సంస్థకు నిలిపివేసిన నిధులను పునరుద్ధరిస్తామని, నికరాగువా దాఖలు చేసిన కేసును కొట్టివేయాలన్న వినతిని న్యాయస్థానం తిరస్కరించుతూనే ఆయుధ సరఫరాకు అనుమతి ఇచ్చింది. తక్షణమే ఆయుధ సరపరాల నిలిపివేతకు, సరఫరా చేసిన వాటిని ఉపయోగించకుండా ఆంక్షలు, శరణార్థులకు చేస్తున్న సాయాన్ని కొనసాగించేలా ఉత్తరువుల ఇవ్వాలని నికరాగువా కోరింది. అలా ఇచ్చేందుకు తగినన్ని రుజువులు లేవని కోర్టు పేర్కొన్నది. గాజాలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయంటూ కడవల కొద్దీ సానుభూతి ప్రకటించిన న్యాయమూర్తులు మారణకాండలను సమర్ధించకూడదన్న ఐరాస ఒప్పందంలో భాగస్వామి అయిన జర్మనీ మరొకరు ఎవరైనా దానికి కట్టుబడి ఉండాల్సిందేనంటూ సుభాషితాలు వల్లించారు. శరణార్థి శిబిరాలపై ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో ఐరాస సహాయ సిబ్బంది మరణించిన ఉదంతం తెలిసిందే. గాజాలో జరుగుతున్న దారుణాలను అనేక ఐరాస సంస్థలు నివేదిస్తున్నప్పటికీ న్యాయమూర్తులు పట్టించుకోలేదు. తాను ఇచ్చిన ఆదేశాలను అమలు జరప నిరాకరిస్తున్న ఇజ్రాయిల్‌ను కట్టడి చేయలేని అశక్తత అంతర్జాతీయ న్యాయస్థానానిది. అందువలన కోర్టులను నమ్ముకొని వేచి ఉండకుండా అమెరికాలో ఉద్యమిస్తున్న విద్యార్థుల మాదిరి ప్రపంచంలోని శాంతి, అభ్యుదయ శక్తులు పెద్ద ఎత్తున కదిలి ఇజ్రాయిల్‌ను, దానికి మద్దతు ఇస్తున్న సామ్రాజ్యవాదుల మీద ఒత్తిడి తేవాలి, మారణకాండ నివారణకు పూనుకోవాలి.

మతాలు విభజిస్తాయే తప్ప, సంఘటిత పరచవు



డాక్టర్ దేవరాజు మహారాజు

మనువాదమనే విష వృక్షానికి వేళ్ళు భూమిలో ఉంటాయి. ఆ వేళ్ళ ఆరెస్సెస్ అయితే పైకి కనిపించే మొక్క బీజేపీ. ఈ మనువాద విష వృక్షానికి నీరుపోసి పెంచేది బ్రాహ్మణవాదం. ఇది ఎంతోకాలంగా కొనసాగుతున్న దురాగతం. చంపడం, చంపించడం, కుట్రలు పన్నడం బ్రాహ్మణ వాదపు సహజ లక్షణం. అసంఖ్యాకంగా ఉన్న ఉదంతాల్లోంచి మచ్చుకి కొన్ని చూద్దాం! మను వాదాన్ని నెత్తిన మోస్తున్న నేటి కేంద్ర ప్రభుత్వం దేశ పౌరుల్ని ఎలా సంఘటిత పరచగలదూ? గుజరాత్, మణిపూర్ మారణకాండలు వారి పరిపాలనకు అద్దం పడుతున్నాయి. మతాన్ని ఆసరాగా చేసుకుని పాలించడ మంటే నిర్దాక్షిణ్యంగా దేశ సమైక్యతకు విఘాతం కలిగించడమే. ఆనాడు మనువాదులు రాసుకున్న పురాణాల్లోని విషయాలకు, ఆధునిక చరిత్ర కారులు నమోదు చేసిన అంశాలకు దగ్గర పోలికలు ఉన్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఒకే విధంగా ఉన్నాయి.

1. పురాణాల ప్రకారం గురువు భార్యను అపహరించిన ఘనుడు ఇంద్రుడు-ఒక బ్రాహ్మణుడు
2. మరో కల్పిత గాథలో స్వంత తల్లిని చంపిన ధీరోదాత్తుడు పరుశు రాముడు-ఒక బ్రాహ్మణుడు
3. మరొక కల్పిత గాథ ప్రకారం బలి చక్రవర్తిని మోసపూరితంగా చంపిన వామనుడు- ఒక బ్రాహ్మణుడు, ఇలా కల్పిత గాథలు రాసి, వారి ఆధిపత్యాన్ని చాటుకున్నది మనువాదులే! ఇతరులను భయభ్రాంతులను చేసింది కూడా వారే.
4. విలు విద్యలో ఏకలవ్యుని ప్రతిభను ఓర్వలేక అతని బొటనవేలును గురుదక్షిణగా అడిగిన వాడు- బ్రాహ్మణుడు ఇలా కావ్యాలలోని సంఘటనలే కాదు, చారిత్రక ఘటనలు చూసినా మనకు అదే విషయం కనిపిస్తుంది. చరిత్ర గ్రంథాలు మనువాదుల రచనలు కావు. దేశ విదేశీయులైన చరిత్ర కారులు రాసినవి. వారి పరిశీలనలు, పరిశోధనలు కూడా అదే విషయం చెపుతున్నాయి. ఉదాహరణకు మౌర్యకాలంలోకి తొంగి చూద్దాం!
5. మౌర్య చక్రవర్తి బృహద్రత్‌ను నమ్మించి, కుట్ర పూరితంగా చంపిన పుష్యమిత్ర శృంగుడు-ఒక బ్రాహ్మణుడు, మౌర్య సామ్రాజ్యాన్ని నాశనం చేసిన ఘనత ఆయనదే.
6. ఛత్రపతి శివాజీపై కత్తివేటు వేసిన భాస్కర కులకర్ణి-బ్రాహ్మణుడు
7. శివాజీ రాజ్యాన్ని కబళించిన బాలాజీ విశ్వనాథ్ పీష్వా-బ్రాహ్మణుడు
8. ఛత్రపతి శివాజీ కొడుకు శంభాజీని ఔరంగజేబుకు పట్టి ఇచ్చినవాడు రంగనాథస్వామి బ్రాహ్మణుడు వీటన్నిటికీ చారిత్రక ఆధారాలున్నాయి. ఇకపోతే
9. దౌలతాబాద్ (దేవగిరి) యాదవ సామ్రాజ్యంలో తిరుగుబాటు చేసి ఖిల్జీలతో చేతులు కలిపిన హేమాద్రి పండిత్-బ్రాహ్మణుడు చరిత్ర చెపుతున్న ఇలాంటి విషయాల్ని కాదని అందామా?
10. కొందరు సాధువులు, సంత్‌ల జీవిత చరిత్రలు చూసినా ఇలాంటి విషయాలు మరికొన్ని బయట పడుతున్నాయి. సంత్ జ్ఞానేశ్వర్ తల్లిదండ్రుల్ని కులం నుండి వెలివేసి, వారి ఆత్మహత్యకు కారకుడైన వాడు- బ్రాహ్మణుడు.
11. సంత్ తుకారాం రాసిన 'గాథ'ను నీటిపాలు చేసి ఆయనను హత్యచేసి,-రథం ఎక్కి దైవ సన్నిధికి వెళ్లిపోయాడని దుష్ప్రచారం చేసింది-బ్రాహ్మణుడు.
12. సంత్ నామ్‌దేవ్‌ని హత్య చేసింది-బ్రాహ్మణుడు.
13. జ్యోతిరావు పూలేను చంపడానికి మనుషుల్ని పంపింది కేశవభట్-బ్రాహ్మణుడు.
14. ఇక జాతిపిత గాంధీజీని కాల్చి చంపినవాడు మరెవరో కాదు-గాడ్సే అని అందరికీ తెలిసిన విషయమే-అతడు ఒక బ్రాహ్మణుడు. చివరకు దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఏ మాత్రం పాలు పంచుకోని బ్రాహ్మణవాదం, జాతిపిత హత్యకు కూడా వెనుకాడలేదు, ఆ విషయం గుర్తుంచుకోవాలి!



> సమకాలీనంలో ఉన్న బ్రాహ్మణుల్ని ద్వేషించమని చెప్పడానికి కాదు. ఎవరో వీరి పూర్వీకుల పూర్వీకులు తప్పు చేస్తే వీరిని ఎలా ద్వేషిస్తాం? మనుషులుగా అందరినీ గౌరవిస్తాం! ప్రేమిస్తాం! కులాల పట్టింపులే వద్దంటున్న వాళ్లం. కానీ, విషయం అర్థం చేసుకోవడానికి మాత్రమే కులాల ప్రసక్తి తేవాల్సివస్తోంది. మరో ముఖ్య విషయమేమంటే - ప్రస్తుతం బ్రాహ్మణిజాన్ని బ్రాహ్మణుల కన్నా బ్రాహ్మణేతరులే ఎక్కువగా మోస్తున్నారు. అస్తిత్వ పోరాటాల పేరుతో కులాల మధ్య మతాల మధ్య విద్వేషాలు రేపడం-ఎవరు చేసినా అది చెడ్డ పనే, నిరసించదగ్గదే. ఆధునిక సమాజానికి అది అవసరం లేనిదే. మనుషులంతా ఒక్కటే-ఆ మహా మానవ మిశ్రమంలోంచి మనమంతా వచ్చామన్న సత్యాన్ని గ్రహించాలి.

ఈ విషయాలు అర్థం చేసుకోవడానికి మాత్రమే! సమకాలీనంలో ఉన్న బ్రాహ్మణుల్ని ద్వేషించమని చెప్పడానికి కాదు. ఎవరో వీరి పూర్వీకుల పూర్వీకులు తప్పు చేస్తే వీరిని ఎలా ద్వేషిస్తాం? మనుషులుగా అందరినీ గౌరవిస్తాం! ప్రేమిస్తాం! కులాల పట్టింపులే వద్దంటున్న వాళ్లం. కానీ, విషయం అర్థం చేసుకోవడానికి మాత్రమే కులాల ప్రసక్తి తేవాల్సివస్తోంది. మరో ముఖ్య విషయమేమంటే - ప్రస్తుతం బ్రాహ్మణిజాన్ని బ్రాహ్మణుల కన్నా బ్రాహ్మణేతరులే ఎక్కువగా మోస్తున్నారు. అస్తిత్వ పోరాటాల పేరుతో కులాల మధ్య మతాల మధ్య విద్వేషాలు రేపడం-ఎవరు చేసినా అది చెడ్డ పనే, నిరసించదగ్గదే. ఆధునిక సమాజానికి అది అవసరం లేనిదే. మనుషులంతా ఒక్కటే-ఆ మహా మానవ మిశ్రమంలోంచి మనమంతా వచ్చామన్న సత్యాన్ని గ్రహించాలి. అందుకు అనుగుణంగానే మన ఆలోచనా విధానం ఉండాలి.

ఇదే విషయం మీద ఒక భక్తుడికీ దేవుడికీ మధ్య జరిగిన సంభాషణ ఎలా ఉంటుందో చూడండి- స్వర్గాధిపత్యాన్ని కైవసం చేసుకోవడానికి పూర్వం జంబుద్వీపంలో ఒక పర్వతం మీద ఒక భక్తుడు ఘోరతపస్సు చేశాడట. - ఫలితంగా బ్రహ్మ ప్రత్యక్షం కావాలి కాబట్టి - అయ్యాడు.

"వత్సా! నేను నీ తపస్సును మెచ్చి వచ్చితిని. చెప్పు నీ మనోరథమేమిటో"-అని అన్నాడు బ్రహ్మ

"భక్తుడు నమ్మలేక "దేవా!ఇది కలా? నిజమా?" అని ఆశ్చర్యపోయి నోరు తెరిచాడు.

"ఏమిటీ దైవాన్నే శంకిస్తున్నావా? నీ తపోఫలాన్ని వృధా చేసుకోక చెప్పు నీ కోరిక"- అన్నాడు బ్రహ్మ.

"దేవాది దేవా? నీ కరుణ నాపై కురిసింది సంతోషం! నాకు స్వర్గం మీద సంపూర్ణ అధికారం కావాలి- అనుగ్రహించండి-" అన్నాడు భక్తుడు.

సరే-నీ కులం, గోత్రం, వర్ణం- అన్నీ చెప్పు నీమనోరథం తీరుస్తా" అని అన్నాడు బ్రహ్మ.

"క్షమించాలి స్వామీ- గోత్రం వగైరా ఏవీ తెలియదు. ఈ శూద్రుణ్ణి కనికరించి వరమియ్యి తండ్రీ"- అన్నాడు భక్తుడు. ఆ మాట వినడంతో బ్రహ్మ బుసలు కొట్టడం ప్రారంభించాడు.

"ఛీ! నీచుడా!! ఆ మాత్రం జ్ఞానం లేదా? శూద్రుడికి తపస్సు చేసే అర్హతే లేదు. నువ్వు తులసీదాసు-రామ చరిత మానస్ చదవలేదా? అందులో రాసి ఉంది కదా? ఆ మాత్రం కూడా తెలుసుకోని అజ్ఞానివి ఇంత ఘోర తపస్సెలా చేశావ్? పైగా నేను నీ కోర్కె తీరుస్తానని ఎలా అనుకున్నావ్?

శూద్ర్ కరహీ జప్‌తప్ బ్రత్ నావా!!
బైఠీ బరాసన్ కహహీ పురానా!
సబ్ నర్ కల్పిత్ కరహీ అచారా!!
జాయీ ప బర్ నీ అనీతీ అపారా!! (5) అని చెపుతూ బ్రహ్మ అంతర్ధానమయ్యాడు. భక్తుడు నెత్తి గోక్కుని ఇంటిదారి పట్టాడు.

ఇది సరదాగా రాసిన సంభాషణ మాత్రం కాదు. నూటికి నూరు పాళ్ళ వాస్తవాన్ని కండ్లకు కట్టించే దృశ్యం. జనాన్ని విభజించి కొందరిని శూద్రులుగా అవమానపరచి, మరికొందరిని అస్పృశ్యులుగా వెలివేసిన మనువాదం రూపొందించిన నిబంధనలు-ఎలా ఉన్నాయో ఒకసారి ఆలోచించండి! ఇవి రూపొందించిన వారిని మనుషులనే అందామా?

మనువాదం/బ్రాహ్మణిజం రూపొందించిన నియమావళి ఇలా ఉంది. ఉల్లంఘించిన శూద్రులకు అస్పృశ్యులకు కఠినమైన శిక్షలు ఉండేవి. 1.అస్పృశ్యులు హిందువుల నివాసాలకు దూరంగా ఊరి వెలుపల తమకు కేటాయించిన స్థలంలోనే నివసించాలి. 2.వారు ఊరికి దక్షిణం లోనే ఉండాలి. ఎందుకంటే అన్ని దిక్కులకెల్లా దక్షిణం చాలా అశుభమైంది గనక! 3. అస్పృశ్యులు మిగిలిన వారికి దూరంగా మసలుకోవాలి. తమ నీడ కూడా సవర్ణులపై (స్పృశ్యులపై) సోకకుండా జాగ్రత్తపడాలి. 4.అస్పృశ్యులు పాడి, భూమి వంటి సంపదలు సంపాదించుకోగూడదు. 5. అస్పృశ్యులు పెంకుటిళ్లు కట్టుకోవడం నేరం. 6.అస్పృశ్యులు కాళ్ళకు చెప్పులు వేసుకోగూడదు. శుభ్రమైన బట్టలు ధరించ గూడదు. గడియారం, బంగారు ఆభరణాలు వంటివి ధరించగూడదు. 7. అస్పృశ్యులు తమ సంతానానికి గొప్పగా వినిపించే పేర్లు పెట్టుకోగూడదు. వారి పేర్లు నీచత్వాన్ని, దీనత్వాన్ని సూచించే విధంగా ఉండాలి. 8. అగ్రవర్ణాల సమక్షంలో అస్పృశ్యులు కుర్చీపై గానీ, ఇతర ఉన్నతాసనాలపై గానీ కూర్చో గూడదు. 9. అస్పృశ్యులు గుర్రపు స్వారీ చేయగూడదు. పల్లకీ ఎక్కగూడదు. బాజాభజంత్రీలతో వైభవంగా పెండ్లి చేసుకోగూడదు. 10.అస్పృశ్యులు ఎక్కడ బడితే అక్కడ ఉమ్మివేయగూడదు. అందుకోసం వారు తమ మెడకు ముంత కట్టుకుని తిర గాలి. అందులో మాత్రమే ఉమ్ము వేసుకోవాలి. 11. వారి అడుగు లు కూడా ఊళ్లో పడగూడదు. నడుముకు వెనక వైపు చీపురు కట్టు కుని తిరగాలి. అంటే వారి అడుగుల్ని ఆ చీపురు ఊడుస్తూ ఉండాలి!

> అస్పృశ్యులకు మనిషికి ఉండే స్థాయి ఇవ్వలేదు. ఆకారం మనిషిదే అయినా, వారు మనిషి స్థాయి కన్నా తక్కువవారు. ప్రపంచంలో జాతుల మధ్య, మతాల మధ్య విభేదాలున్నాయి. వాటి వల్ల ఎన్నో అనర్థాలు జరిగాయి. నిజమే! కానీ, ఇలాంటి నీచమైన విభజన, వివక్ష ఎక్కడా లేదు. దీన్నే మనువాదులు తమ 'సనాతన ధర్మమని' గొప్పగా చెప్పకుని రొమ్ములు విరుచుకుంటారు. అవును-ఇంత గొప్ప నియమావళి ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేదు. మేరా భారత్ మహాన్! ఇలాంటి సనాతన ధర్మమే వర్ధిల్లాలని నేటి ఆరెస్సెస్-బీజేపీ ప్రభుత్వం కోరుకుంటోంది. ఈ సనాతన ధర్మంతోనే 'విశ్వగురువు' అయిపోయ్యామని కలలు కంటోంది!

వెరసి, మనం అర్థం చేసుకోవాల్సిందేమంటే-అస్పృశ్యులకు మనిషికి ఉండే స్థాయి ఇవ్వ లేదు. ఆకారం మనిషిదే అయినా, వారు మనిషి స్థాయి కన్నా తక్కువవారు. ప్రపంచంలో జాతుల మధ్య మతాల మధ్య విభేదాలున్నాయి. వాటి వల్ల ఎన్నో అనర్థాలు జరిగాయి. నిజమే! కానీ, ఇలాంటి నీచమైన విభజన, వివక్ష ఎక్కడా లేదు. దీన్నే మనువాదులు తమ 'సనాతన ధర్మమని' గొప్పగా చెప్పకుని రొమ్ములు విరుచుకుంటారు. అవును-ఇంత గొప్ప నియమావళి ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేదు. మేరా భారత్ మహాన్! ఇలాంటి సనాతన ధర్మమే వర్ధిల్లాలని నేటి ఆరెస్సెస్-బీజేపీ ప్రభుత్వం కోరుకుంటోంది. ఈ సనాతన ధర్మంతోనే 'విశ్వగురువు' అయిపొయ్యామని కలలు కంటోంది!

ఇటీవల జరిగిన ఒక సంఘటన గూర్చి ఆలోచించండి. తనకు తాను ఒక దళిత నాయకుడినని అనుకునేవాడు తన జాతి ప్రజల ప్రయోజనాల కోసం, హక్కుల కోసం పోరాడాలి. అంతేగాని ఒక బీజేపీ అగ్ర నాయకుడి భుజాన పడి భోరున ఏడుస్తాడా? అసలే వాళ్లు సనాతన ధర్మాన్ని కమలం పువ్వులా వికసింపజేయాలని నానా తంటాలు పడుతూ ఉంటే - ఇతను వెళ్లి అతని దగ్గర ఏడిస్తే ఏం లాభం? తననూ, తన వర్గీయులను బలితీసుకొమ్మని - సనాతన ధర్మానికి దాసోహమనడమే కదా? ఆ ఇద్దరిలో ఒకడు శూద్రుడు, మరొకడు దళితుడు, సనాతన ధర్మం-వీరికి ఉన్నతమైన స్థానం ఎలా ఇస్తుందీ? ఇద్దరూ కలిసి, మనువాదం మీద పోరాడటం కదా చేయాల్సిందీ? 22 జనవరి 2024న అయోధ్యలో పూర్తికాని రామాలయంలో రాముడి ప్రాణప్రతిష్ట చేయడమంటే దేశంలోని ప్రజల్ని బహిరంగంగా విభజించినట్టే !! సమైక్యత సాధించినట్టు కాదు.

- సుప్రసిద్ధ సాహితీవేత్త, జీవశాస్త్ర వేత్త
(మెల్బోర్న్ నుంచి)

'పత్రికా స్వేచ్ఛ'లో మనమెక్కడ?

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అనుసంధాన కర్తలుగా పత్రికలు నిలుస్తున్నాయనడంలో సందేహం లేదు. ప్రభుత్వ పథకాల విశ్లేషణలు, విమర్శలు, అనుకూల ప్రతికూలతలు, అవినీతిపరుల స్కామ్ బండారాల్ని బయట పెట్టడంలో పత్రికలది కీలకపాత్ర. అలాగే మానవ హక్కుల పరిరక్షణ , విజ్ఞాన, వినోద, క్రీడ, రాజకీయ సమాచార వితరణలు, ప్రజా సమస్యలకు గళం కలపడం లాంటి అంశాల్లో అద్వితీయ సేవలు అందిస్తు న్నాయి. కరోనా పలు వేవ్‌ల విజృంభన కాలంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుదేలు కావడంతో జీవన చక్రం సజావుగా



సాగేలా చూశాయి. ప్రజలకు నిరంతరం అత్యవసర సేవలను అందించడం లాంటి సేవలను పత్రికలు బాధ్యతగా అందించాయి.

ప్రపంచవ్యాప్తంగా ఐరాస సారథ్యంలో ప్రతి ఏటా 03 మే రోజున 'ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినం' నిర్వహించుట ఆనవాయితీగా వస్తున్నది. 1991లో యునెస్కో నిర్వహించిన పత్రికా స్వేచ్ఛ సమావేశంలో తీసుకున్న తీర్మానం ప్రకారం ఐరాస జనరల్ అసెంబ్లీ 1993లో 03 మే రోజున ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినం జరుపుకోవాలని నిర్ణయించింది. 30వ దినోత్సవాన్ని ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినం-2024 నినాదంగా 'పర్యావరణ పరిరక్షణ పత్రికా స్వేచ్ఛ, భావ ప్రకటన స్వేచ్ఛ ప్రాధాన్యం' అనే అంశాన్ని తీసుకున్నారు. అయితే ఈ అంశం సఫలీకృతం కావాలంటే ఏం చేయాలి? పత్రికలపై రాజకీయ జోక్యం, ఆంక్షలు తగ్గాలి. పత్రికా స్వేచ్ఛకు సంబంధించిన మౌలిక సూత్రాలు, పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ చర్యలు అమలుకావాలి. పత్రికల స్వతంత్రతను కాపాడటానికి ప్రాధాన్యత నివ్వాలి.

ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ పాలనలో పత్రికా స్వేచ్ఛ రోజురోజుకూ దిగజారుతున్న మాట వాస్తవం. పత్రికల్లో వస్తున్న వార్తలను జీర్ణించుకోలేక కొందరిని జాతి-వ్యతిరేక జర్నలిస్టులుగా ముద్రవేసి బెదిరింపులు, పత్రికల గొంతులను నొక్కడం, పత్రికా రంగంపై ఆధిపత్య ధోరణిని చెలాయించడం దారుణం. తమకు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నారనే నెపంతో న్యూస్‌క్లిక్ సంస్థ ఎడిటర్ ప్రబీర్ పురకాయస్తను అరెస్టు చేసి జైల్లో పెట్టడం ఈ కోణంలో చూడాల్సిందే. ప్రభుత్వ ధోరణిని విమర్శించే పత్రికా యాజమాన్యాలు, విలేకరులు, ఫ్రీలాన్స్ జర్నలిస్టుల విధులకు ఆటంకంగా నిలుస్తూ, ప్రభుత్వంపై విమర్శనాత్మక వ్యాసాలను రచించే వారిపై కక్ష సాధింపు చర్యలకు దిగుతుండటం పత్రికా పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగించడమే. ఇదే విషయాన్ని పలు నివేదికలు కూడా పేర్కొన్నాయి. పత్రికా విలేకరుల కదలికలపై నిఘా పెట్టడం, పోలీసుల బెదిరింపులు, పాలకుల నిఘా, పెచ్చుమీరిన హింస, అవినీతి అధికారులు, రాజకీయ నాయకుల బెదిరింపులు పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నాయని తెలిపాయి. హిందుత్వ భావనలతో పత్రికా స్వేచ్ఛకు అడ్డుతగులుతూ, కొందరు విలే కరుల ప్రాణాలు తీసేస్థాయికి హింసా ప్రవృత్తి పెరిగిందని నివేదికలు వివరిస్తున్నాయి.

ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచిక-2023లో ఉన్న 180 దేశాల్లోని 52 దేశాలు మాత్రమే ప్రత్రికా స్వేచ్ఛను పూర్తిగా అనుభవిస్తున్నాయి. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచికలో 1వ స్థానంలో నార్వే, 2వ స్థానంలో ఐర్లాండ్, 3వ స్థానంలో డెన్మార్క్, 4వ స్థానంలో స్వీడెన్, 5వ స్థానంలో ఫిన్‌లాండ్ దేశాలు సగర్వంగా నిలిచాయి. భారతదేశం 161వ స్థానంలో నిలువగా పొరుగు దేశాలు నేపాల్ 76వ స్థానం, పాకిస్థాన్ 150, బంగ్లాదేశ్ 163వ స్థానాల్లో ఉన్నాయి. పత్రికా స్వేచ్ఛకు విలువ ఉన్నప్పుడే ప్రభుత్వ పథకాల్లోనే కాకుండా ఇతర వ్యవస్థలో జరుగుతున్న లోపాలు బయట పడతాయని పాలకులు గమనించాలి. పత్రికా స్వేచ్ఛకు పట్టం కట్టిన దేశాల్లో అవినీతి అంతం కావడం, సుపరిపాలన సాధ్యపడడం, ప్రజానీకానికి మేలు జరగడం లాంటి ప్రయోజనాలు కలుగుతున్నాయి. పత్రికల గొంతును నులిమితే అన్యాయానికి పట్టాభిషేకం చేసినట్లేనన్న విషయం మరవకూడదు.

(నేడు 'ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినం')

- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి,
9949700037

పశ్చిమ, పశ్చిమేతరంగా చీలిన ప్రపంచం




సంగిరెడ్డి హనుమంత రెడ్డి
9490204545

అమెరికా దాని మిత్ర దేశాల ద్వంద్వ ప్రమాణాలు, కపటత్వం, ఆర్థిక ఆంక్షల బెదిరింపులకు చాలా దేశాలు ఆశ్చర్యపోతున్నాయి. ప్రపంచం నేడు దాదాపుగా అమెరికా లేదా పాశ్చాత్య అనుకూల దేశాలు, మిగిలిన దేశాలుగా చీల్చబడింది. 2024 ఏప్రిల్ 18న పాలస్తీనాకు ఐక్యరాజ్యసమితి (ఐరాస) పూర్తి సభ్యత్వాన్ని మంజూరు చేస్తూ ఐరాస సర్వసభ్య సభ ముసాయిదా తీర్మానాన్ని ఆమోదించింది. ఐరాస భద్రతామండలి సభ్య దేశాలు 2024 ఏప్రిల్ 25న న్యూయార్క్‌లో ఈ తీర్మానంపై ఓటేశాయి. కాని అమెరికా వీటోచేసింది. భద్రతా మండలిలో ఆ తీర్మానం విఫలమైంది. దీనితో అమెరికా ద్వంద్వ ప్రమాణం తేటతెల్లమైంది.

భద్రతా మండలి 15 సభ్య దేశాల్లో 12 తీర్మానానికి అనుకూలంగా ఓటేశాయి. అమెరికాకు మిత్రదేశాలైన జపాన్, దక్షిణ కొరియా, ఫ్రాన్స్‌లు వాటిలోఉన్నాయి. యునైటెడ్ కింగ్డం(యుకె), స్విట్జర్లాండ్‌లు గైర్హాజరయ్యాయి. అమెరికా ఈ ద్వంద్వ చర్య చాలా దిగ్భ్రాంతికి గురిచేసింది. ఏప్రిల్ 23కు 200 రోజులకు చేరిన ఇజ్రాయిల్-పాలస్తీనా యుద్ధంలో ఇజ్రాయిల్‌కు గుడ్డిగా మద్దతు ఇవ్వడం వల్ల అమెరికా ఏకాకి అయిందనడానికి ఇది ఒక సంకేతం మాత్రమే. ఇలాంటి పక్షపాతాలను దాచవలసిన అవసరం కూడా ఇప్పుడు అమెరికాకు లేదన్నది మరీ అధ్వాన్నమైన అమెరికా బరితెగింపు విషయం.

ఏప్రిల్ 24న అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇజ్రాయిల్‌కు 2,600కోట్ల డాలర్ల (రూ.2,17,022కోట్లు) అమెరికా సహాయాన్ని ఇచ్చే బిల్లుపై సంతకం చేశారు. గాజాలో పాలస్తీనా భూభాగం తీవ్ర మానవతా సంక్షోభంలో ఉంది. ఈ స్థితిలో అమెరికా ఇజ్రాయిల్‌కు అందిస్తున్న సాయంలో ఆధునిక ఆయుధాలు పెద్ద మొత్తంలో ఉన్నాయి. 2023 డిసెంబరులో, గాజాపై ఎడతెగని ఇజ్రాయిల్ బాంబు దాడులకు ప్రపంచం మొత్తం ఆశ్చర్యపోయింది. ఆ సమయంలో ఇజ్రాయిల్‌కు అమెరికా ఆయుధాల సరఫరాను అమెరికా పార్లమెంటు(కాంగ్రెస్) దాటవేసింది. ఇందులో అమెరికా విదేశాంగ కార్యదర్శి ఆంటోని బ్లింకెన్ కీలక పాత్ర పోషించారు.

మానవ హక్కుల ఆచరణలపై 2023 స్వదేశీ నివేదికలపై విలేకరుల సమావేశంలో ఏప్రిల్ 22న బ్లింకెన్ ఇలా అన్నారు. "2023 అక్టోబర్ 7న ఇజ్రాయిల్‌పై హమాస్ భయంకర దాడులు చేసింది. అలాంటి దాడులు మరలా జరగకుండా చేయడానికి ఇజ్రాయిల్ గాజాలో విపరీత ప్రాణ నష్టానికి పాల్పడ్డంలో తన హక్కును వాడుకుంది. ఇవి మానవహక్కులపై తీవ్ర ఇబ్బందికర ఆందోళనలను కలిగించాయి." 14 వేలకు పైగా పసిపిల్లలతో సహా 34 వేల పాలస్తీనియన్ల మరణాలకు హమస్ బాధ్యత వహించాలని అమెరికా రాజకీయ నాయకులు అంటున్నారు. ఈ నేపథ్యంలో బ్లింకెన్ వ్యాఖ్యానం కలవరపెడుతోంది. కాని ప్రపంచంలోని మిగిలినవారు ఈ విషయంలో తీవ్రంగా విభేదిస్తున్నారు.



ఇజ్రాయిల్ సిరియాలోని ఇరాన్ దౌత్య కార్యాలయంపై దాడిచేసి ఇద్దరు సీనియర్ ఇరాన్ సైన్యాధికారులను చంపింది. ఇందుకు ఇరాన్ ఇజ్రాయిల్‌పై ప్రతీకారం తీర్చుకుంది. తర్వాత అమెరికా, దాని మిత్రదేశాలు ద్వంద్వ ప్రమాణాన్ని రెట్టించాయి. అమెరికా, జి 7 సభ్యదేశాలు ఇరాన్‌ను తీవ్రంగా ఖండించాయి. ఇరాన్‌పై తాజా ఆంక్షలు విధిస్తామని బెదిరించాయి. దీనికి పూర్తి భిన్నంగా ఇజ్రాయిల్ హింసాత్మక చర్యలపై మౌనం వహించాయి. గాజాలోని భయానక పరిస్థితి ఆమోదయోగ్యం కాదని మాత్రమే అన్నాయి. అమెరికా ద్వారా సమావేశమైన 48 మంది సభ్యులు ఐరాసలో ఇరాన్ ప్రతీకార చర్యను ఖండించడాన్ని ఐరాసలో అమెరికా రాయబారి లిండా థామస్-గ్రీన్‌ఫీల్డ్ ప్రశంసించారు. 140 మందికి పైగా ఐరాస సభ్యులు ఈ అంశంపై అమెరికాతో విభేదించారని ఆమె అనుకోకుండా ఆ సమయంలో వెల్లడించారు.

ప్రస్తుత ప్రపంచ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు 'పశ్చిమానికి ప్రతిగా పశ్చిమేతరం' దిశలో పెరుగుతూ ఉంటే, ఐరోపా భవిష్యత్తు అంధకారమయ్యే ప్రమాదం ఉందని యూరోపియన్ యూనియన్ విదేశీ విధాన అధికారి జోసెప్ బోరెల్ ఫిబ్రవరిలో అన్నారు. అయితే అమెరికా దీన్ని"గుర్తించలేదు". బ్లింకెన్ మానవ హక్కులను ఉల్లంఘిస్తున్న దేశాలను ఎత్తిచూపారు. కాని అమెరికాలో మానవ హక్కులపతనాన్ని ప్రస్తావించడం మర్చిపోయారు. గాజాలో ఇజ్రాయిల్ చేసిన అఘాయిత్యాల్లో అమెరికా భాగస్వామి. అమెరికా సుప్రీంకోర్టు నవంబర్ 2022లో గర్భస్రావ హక్కును రద్దుచేసి మహిళల హక్కును ఉల్లంఘించినపుడు అమెరికా మౌనంగా ఉంది. అంతేకాక ప్రబలిన తుపాకి హింస, పెరిగిన సంపద అంతరాలు, జాతి వివక్ష, నిరాశ్రయ ప్రజలు అమెరికా సమాజాన్ని రోగగ్రస్తం చేశాయి. ఐరాస మానవ హక్కుల కమిటీ నివేదిక కేవలం స్త్రీల పునరుత్పత్తి హక్కులనే గాక మహిళలపై హింస, చట్టాలను అమలుచేసే సంస్థలచే అధిక బలప్రయోగం, వలసదారులపై అనుసరిస్తున్న అమానవీయ పద్ధతులు మొదలగు అనేక అమెరికా విధానాలను విమర్శించింది. ఈ మతవాద సంస్కృతితో మన మోడీ ప్రభుత్వం పోటీ పడుతోంది.

ఐరాస సర్వ సభ్యసభ సభ్యులు 30 ఏండ్లకు పైగా ప్రతి ఏడాది క్యూబాపై అమెరికా విధించిన అనాగరిక ఆంక్షలను ఖండించారు. అయితే ఏ అమెరికా నాయకుడు అమెరికా విదేశీ విధానాన్ని సరిదిద్దే ధైర్యం చేయలేదు. మాటవినని అనేక దేశాలపై అమెరికా పరోక్ష యుద్ధాలు, ఆర్థిక ఆంక్షలతో తన ఆర్థిక ఆధిపత్యాన్ని దుర్వినియోగం చేస్తూనే ఉంది. ఇరాన్‌ను కలిపే గ్యాస్ గొట్టాల పనిని కొనసాగిస్తే పాకిస్తాన్‌పై ఆంక్షలు విధిస్తామన్న బెదిరింపు ఇందుకు తాజా ఉదాహరణ. అమెరికా ఉపయోగించే ఇటువంటి బెదిరింపులు, ద్వంద్వ ప్రమాణాలు, విభజన విద్వేషాల విత్తనాలను మాత్రమే విత్తుతాయి. ఈ పశ్చిమ దేశాధిపత్య చర్యలు అమెరికా, దాని మిత్రదేశాలలో కొన్నింటిని ప్రపంచంలోని ఇతర దేశాల నుండి వేరుచేస్తాయి. ఇది దేశాల మధ్య విభజన. మన దేశంలో మోడీ పాలనలో సంఖ్యాధిక్య మతస్తులు, ఇతరులు అన్న సామాజిక చీలిక జరిగింది.

(చైనా డైలి సంపాదకీయం ఆధారంగా)

పేదల కోసమే నిరంతరం పోరాడుతాం

- సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడించండి
- బీఆర్ఎస్ నుంచి తిరిగి సీపీఐ(ఎం) ప్రజాసంఘాల్లోకి.. భారీగా చేరిక : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-హన్మకొండ

హన్మకొండ నగరంలో పేదల కాలనీల అభివృద్ధి, పట్టాలు వచ్చేంత వరకు సీపీఐ(ఎం) నిరంతరం పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అన్నారు. బీఆర్ఎస్ నాయకుడు మంద మల్లేశం ఆధ్వర్యంలో హన్మకొండలోని భగత్ సింగ్ కాలనీకి చెందిన సుమారు 200 కుటుంబాలు గురువారం రాంనగర్‌లోని సుందరయ్య భవన్‌లో సీపీఐ(ఎం), ప్రజాసంఘాల్లోకి చేరాయి. వారికి ఆ పార్టీ కండువా కప్పి సీపీఐ(ఎం)లోకి జిల్లా కార్యదర్శి, కార్యదర్శివర్గ సభ్యులు బొట్ల చక్రపాణి, సారంపల్లి వాసుదేవరెడ్డి, ఎం.చుక్కయ్య, టి.ఉప్పలయ్య ఆహ్వానించారు. ఈ సందర్భంగా సారంపల్లి వాసుదేవ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో చక్రపాణి మాట్లాడారు. ఎనిమిదేండ్ల కిందట బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేదలకు అనేక భ్రమలు కల్పించి వారిని పార్టీలో చేర్పించుకున్నారని, వారంతా ఇప్పుడు తిరిగి పార్టీలోకి రావడం సంతోషంగా ఉందని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేండ్లుగా.. పేదలపై భారాలు మోపడంతో పాటు నిరుద్యోగం, పేదరికం, ధరలను అరికట్టడంలో పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీఎస్టీ పేరుతో పేదలకు అవసరమయ్యే నిత్యావసర వస్తువులపై పన్నులు వేసిందని, బడాబాబులు ఉపయోగించే విలాస వస్తువుల ధరలు తగ్గించిందని విమర్శించారు. దేశభక్తి ముసుగులో ప్రభుత్వ సంస్థలని కార్పొరేట్ వ్యక్తులకు అమ్మేస్తున్నారని అన్నారు. వీటిపై ప్రజల దృష్టిని మరల్చడం కోసం కులం, మతం పేరుతో వైషమ్యాలు సృష్టిస్తున్నారని తెలిపారు. 400 సీట్లు వస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని బహిరంగంగా ప్రకటించారని, అదే జరిగితే దేశంలో ప్రజాస్వామ్యం మంటగలుస్తుందని అన్నారు. ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే బీజేపీని ఈ ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోత్ వీరన్న, గొడుగు వెంకట్, మంద సంపత్ నార్త్ ఏరియా కార్యదర్శి గాదె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సిరిసిల్లకు సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం సిరిసిల్ల, ధర్మపురి, ఉప్పల్ నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు ధర్మపురి, సాయంత్రం 4 గంటలకు సిరిసిల్ల జనజాతర సభల్లో పాల్గొంటారు. సాయంత్రం 6.30 గంటలకు ఉప్పల్ రోడ్ షో, కార్నర్ మీటింగ్‌లో పాల్గొంటారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అంతరాలు లేని విద్య

- వాటి బలోపేతానికి ప్రభుత్వాలు కృషి చేయాలి : ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ- యాదగిరిగుట్ట

ప్రభుత్వ పాఠశాలల్లోనే అంతరాలు లేని విద్య అందుతుందని, ప్రభుత్వ విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఉపాధ్యాయ ఉద్యమ జాతీయ నేత, పీడీఎఫ్ ఎమ్మెల్సీల మాజీ కన్వీనర్ దాచూరి రామిరెడ్డి 8వ వర్ధంతి సభ గురువారం యాదాద్రి- భువనగిరి జిల్లా యాదాద్రి క్షేత్ర విల్లా ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలన్నారు. విద్య ద్వారా విద్యార్థులకు సంపూర్ణ వికాసం కలగాలని, సామాజిక, మానసిక, శారీరక అభివృద్ధి జరగాలని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే సమాజానికి అవసరమైన అంతరాలు లేని విద్య అందుతోందని, ప్రజాస్వామ్యయుత వాతావరణం కల్పించబడుతుందని చెప్పారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచుకునే అవకాశం కల్పించడానికి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించి ఉపాధ్యాయులు ఉండే విధంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి కనీసం 18 మంది విద్యార్థులు ఉండే విధంగా కృషి చేయాలని, పాఠశాలల రీఆర్గనైజేషన్ చేయాలని ప్రభుత్వానికి సూచించారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె.జంగయ్య, చావ రవి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఉద్యమాన్ని జాతీయస్థాయికి విస్తరించి విద్యారంగం, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పూర్వ అధ్యక్షులు దాచూరి రామిరెడ్డి స్ఫూర్తి ఉద్యమానికి ఎంతో అవసరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన పెండింగ్ డీఏ వెంటనే ప్రకటించాలని కోరారు. ప్రమోషన్ల కోసం తప్పనిసరి చేసిన టెట్ నిర్వహణపై సర్వీస్‌లో ఉన్న టీచర్ల ఆందోళనపై వివరణ ఇచ్చి సందేహాలను తొలగించాలన్నారు. టెట్ నుంచి సర్వీస్ టీచర్లను మినహాయించాలని,సాధ్యాసాధ్యాలు చూడాలని కోరుతూ ఎమ్మెల్సీ నేతృత్వంలో ఎన్‌సీటీఈకి ప్రాతినిధ్యం చేయడానికి ఢిల్లీ వెళుతున్నామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నింటినీ ఎప్పటికప్పుడూ రిలీజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.టీఎస్ యూటీఎఫ్ నిర్వహిస్తున్న కుటుంబ సంక్షేమ నిధి ఉపాధ్యాయ కుటుంబాలకు ఎంతో సహకారిగా ఉన్నదని, ఇప్పటివరకు 21 మందికి ఆరు లక్షల చొప్పున బెనిఫిట్స్ అందించినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాములు, సిహెచ్ దుర్గ భవాని, వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ పత్రిక సంపాదకులు పి మాణిక్ రెడ్డి, కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు వెంకట్, నాగమణి, రాజశేఖర్ రెడ్డి, ఈ.గాలయ్య, డి.సత్యానంద్, కె.సోమశేఖర్, శాంతి కుమారి, ఆర్.రంజిత్ కుమార్, వై.జ్ఞాన మంజరి, కె.రవికుమార్, 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్లు పాల్గొన్నారు.

మోడీ నిరంకుశ, అవినీతి పాలనను ప్రశ్నించాలి

- తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్, ప్రొ. జి.హరగోపాల్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

పదేండ్లుగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం సాగిస్తున్న ఫాసిస్టు పాలనను, ఆర్థిక విధానాలను, అవినీతిని లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ప్రజలు ప్రశ్నించాలని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీపీజేఏసీ) రాష్ట్ర కన్వీనర్, ప్రొఫెసర్ జి.హరగోపాల్ పిలుపునిచ్చారు.మే 13న జరగనున్న ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. టీపీజేఏసీ ఆధ్వర్యంలో మే 2 నుంచి 11 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న 10 రోజుల ప్రచార కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను గురువారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ప్రొఫెసర్ ఎం.కోదండరామ్‌తో కలిసి ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ.. ప్రజల నిజమైన ఆకాంక్షలను ఎన్నికల్లో ప్రచారంలోకి తీసుకురాకుండా బీజేపీ నాయకులు, ప్రధాని మోడీ ముస్లింలు,మంగళ సూత్రాలు లాంటి అంశాలను ప్రస్తావిస్తూ.. చర్చను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు.పదేండ్లలో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దివాళా తీసిందని, నిరుద్యోగం, ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు నిత్య జీవిత సమస్యలతో పోరాడుతున్నారని, కానీ వీటిని పట్టించుకోకుండా మతం, దేవుడు, ముస్లింల పై విద్వేషం పునాదిగా మోడీ ప్రచారం సాగిస్తు న్నారని, దీనిని తెలంగాణ ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

ప్రొఫెసర్ రమా మేల్కొటె మాట్లాడుతూ.. బీజేపీ నాయకులు కనీస నైతిక విలువలు లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. బెంగళూర్‌లో బీజేపీ భాగస్వామ్య పార్టీ నాయకుడు, ఎంపీ స్త్రీలపై జరిపిన లైంగిక దాడులు జుగుప్సాకరంగా ఉన్నాయని, అలాంటి వ్యక్తికి మోడీ ప్రచారం చేశారని విమర్శించారు.తెలంగాణ ప్రజలు మత సామరస్యంతో జీవించారని, ఇప్పడు ఆ వాతావరణం లో బీజేపీ నాయకులు విద్వేషం నింపేందుకు ప్రయత్నిస్తున్నారని,ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలంగాణ జన సమితి అధ్యక్షులు, ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ మాట్లాడుతూ.. మోడీ ఆర్థిక విధానాల వల్ల కొంత మంది దేశ సంపద దోచుకుని బిలియనీర్లుగా మారారని, పేదలు మరింత పేదరికంలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఆర్థిక వ్యత్యాసాలు బాగా పెరిగిపోయాయన్నారు.ఈ సమయంలో బీజేపీ కేంద్రంలో మళ్లీ అధికారంలోకి రాకుండా ప్రజలు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో భారత్ జోడో అభియాన్ జాతీయ నాయకులు కురుగంటి కవిత, టీపీజేఏసీ కో-కన్వీనర్లు కన్నెగంటి రవి, రవిచందర్, మైసా శ్రీనివాస్, బి.జ్యోతి, వి.కిరణ్ కుమార్, కరుణాకర్ దేశయ్, నాయకులు ముత్తయ్య రామగిరి, ప్రకాష్, ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ వనమాల, ప్రొఫెసర్ సుకుమార్,అనిశెట్టి శంకర్,మహిళా రైతుల హక్కుల వేదిక నాయకులు డాక్టర్ రుక్మిణీరావు, విరసం నాయకులు రాము పాల్గొన్నారు.

సీబీఐపై మా నియంత్రణ లేదు

- సుప్రీంకోర్టుకు కేంద్రం వెల్లడి



న్యూఢిల్లీ : సీబీఐపై తమ నియంత్రణ లేదని కేంద్ర ప్రభుత్వం గురువారం సుప్రీంకోర్టుకు వెల్లడించింది. కేంద్ర సంస్థ దర్యాప్తు సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తీసుకోలేదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. రాజ్యాంగంలో ఆర్టికల్ 131 ప్రకారం.. కేంద్రంపై బెంగాల్ సర్కారు కేసు వేసింది. సీబీఐకి ఇచ్చిన సాధారణ సమ్మతిని రాష్ట్రం ఉపసంహరించుకున్నా.. దర్యాప్తు సంస్థ ఎఫ్ఐఆర్ నమోదు చేసి రాష్ట్రంలో కేసులను దర్యాప్తు చేస్తోందని ఆరోపించింది. కేసులను భారత ప్రభుత్వం దాఖలు చేయలేదని, సీబీఐ నమోదు చేసిందని ఎస్‌జీ తెలిపారు.

సీబీఐ కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో లేదని తెలిపారు. వాస్తవానికి 2018 నవంబర్ 16న బెంగాల్ ప్రభుత్వం రాష్ట్రంలో సీబీఐకి దర్యాప్తు చేసేందుకు ఇచ్చిన అనుమతిని ఉప సంహరించుకుంది. దీంతో బెంగాల్‌లో సీబీఐ దాడులు, దర్యాప్తులు చేయలేదు. అయితే, ఇటీవల ఈడీ బందంపై జరిగిన దాడిని సీబీఐ దర్యాప్తు చేస్తున్నది. సందేశ్‌ఖాలీలో అక్రమ భూకబ్జా తదితర కేసులపై సైతం విచారణ జరుపుతుండగా.. బెంగాల్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

కేజ్రీవాల్ అరెస్టు వెనుక కాషాయ కుట్ర

- పదేండ్ల పాటు విచారణ సాగితే అప్పటి వరకూ జైల్లోనేనా?: సునీతా కేజ్రీవాల్



భావనగర్ : ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను కాషాయ పాలకులు బలవంతంగా జైలుపాలు చేశారని ఆయన భార్య సునీతా కేజ్రీవాల్ ఆరోపించారు. కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసి 40 రోజులైందని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ జరుగుతున్నదని వారు చెబుతున్నారని, విచారణ పదేండ్ల పాటు సాగితే కేజ్రీవాల్‌ను వారు పదేండ్లు జైలులో ఉంచుతారా అని సునీతా కేజ్రీవాల్ ప్రశ్నించారు. గుజరాత్‌లోని భావనగర్‌లో గురువారం జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. కాషాయ పాలకుల తీరు స్పష్టంగా నియంతృత్వమేనని అన్నారు. నిజాయితీ, దేశభక్తి కలిగిన ఉన్నత విద్యావంతుడైన కేజ్రీవాల్‌ను అక్రమంగా నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు.సామాజిక సేవ కోసం కేజ్రీవాల్ తన ఉద్యోగాన్ని విడిచిపెట్టి మురికివాడల్లోకి వెళ్లి అక్కడి ప్రజల కోసం పనిచేశారని చెప్పారు. తమకు పెండ్లయిన తర్వాత ఆయన తనను ఒకటే ప్రశ్న అడిగారని, తాను సామాజిక సేవ చేయాలని అనుకుంటున్నానని, ఈ విషయంలో నీకేమైనా ఇబ్బందులున్నాయా అని అడిగారని ఆమె గుర్తు చేసుకున్నారు.

వ్యాపార, వర్తకుల ప్రయోజనాలపై మోడీ దెబ్బ

- జహంగీర్‌ని గెలిపించి అభివృద్ధికి పాటుపడండి : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్





నవతెలంగాణ-భువనగిరి/ నూతనకల్

వ్యాపారులు, వర్తకుల ప్రయోజనాలను దెబ్బతీస్తున్న మోడీని ఓడించి.. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ని గెలిపించి అభివృద్ధికి పాటుపడాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ గురువారం భువనగిరి పట్టణంలో బి.వెంకట్, సూర్యాపేట జిల్లా నూతనకల్‌లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి ప్రచారం చేశారు. భువనగిరిలో వ్యాపారులు, వర్తకులు, ప్రజల్ని కలిసి జహంగీర్‌కు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ.. చిన్న వ్యాపారులు, వర్తకుల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న ప్రధాని మోడీ.. కార్పొరేట్ వ్యవస్థ, వారి ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నారని విమర్శించారు. జీఎస్టీ ఎత్తేయాలని డిమాండ్ చేశారు. మతోన్మాద, కార్పొరేట్ బీజేపీని ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కష్టజీవుల ప్రయోజనాల కోసం నికరంగా పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజాస్వామ్యం, లౌకిక రాజ్యాంగం, సామాజిక న్యాయం, ఆర్థిక సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు ఎన్నికల్లో బీజేపీని సాగనంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జె.వెంకటేశ్, ఆర్.వెంకట్రాములు, నాయకులు దాసరి పాండు, కోమటిరెడ్డి చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించండి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి

పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. నూతనకల్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచార రథాలను ఆమె జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం చిల్పకుంట్ల, ఎడవెల్లి, వెంకేపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం చేశారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎండీ.జహంగీర్ గెలుపు ద్వారానే సాధ్యమవుతుందన్నారు. పదేండ్ల కాలంలో బీజేపీ ప్రజలు చెమటోడ్చి సంపాదించుకునే డబ్బును జీఎస్టీ రూపంలో తీసుకుని.. దేశ సంపదను కొద్దిమంది పెట్టుబడిదారులకు కట్టబెడుతోందని విమర్శించారు. బడా పెట్టుబడిదారులు బ్యాంకుల్లో తీసుకున్న వేల కోట్ల రూపాయల అప్పులను రద్దు చేసిందని తెలిపారు. ప్రభుత్వ రంగానికి సంబంధించిన సంస్థలను ప్రయివేటీకరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయివేటీకరణ వల్ల రిజర్వేషన్లు ఉండవని, కిందిస్థాయి ప్రజలకు ఉద్యోగ అవకాశాల్లేకుండా పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చే ఆలోచనలో ఉందని అన్నారు. మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తోందన్నారు. ఈ ప్రచారంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, నాయకులు పులుసు సత్యం, వేల్పుల వెంకన్న, నరసింహారావు, కొప్పుల రజిత, బొజ్జ శ్రీను, తోట్ల లింగయ్య, గజబెల్లి తదితరులు పాల్గొన్నారు.

చెరుకు రైతులకు శుభవార్త..

(మొదటిపేజీ తరువాయి)

మార్కెటింగ్, ముడి సరుకు లభ్యత తదితర అంశాలపై కమిటీ సుదీర్ఘంగా చర్చించింది. పాత పద్ధతిలో కాకుండా ఇప్పుడున్న మార్కెట్‌కనుగుణంగా పరిశ్రమను నడిపించాలనే నిర్ణయానికి వచ్చింది. ఈ క్రమంలో అటు బ్యాంకర్లతోనూ, ఇటు రైతులతోను చర్చలు జరిపి వాటి అప్పులు, బకాయిలపై సబ్‌కమిటీ లెక్కలు తీసింది. బోధన్, ముత్యంపేటలో మూతపడ్డ నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణకు చేయాల్సిన వ్యయంపై అంచనా వేసిన సర్కార్ ముందు బ్యాంకర్లకు పాత బకాయిలు చెల్లించాలని నిర్ణయించింది. వన్‌టైమ్ సెటిల్మెంట్‌కు బ్యాంకర్లు సమ్మతించటంతో రాష్ట్ర ప్రభుత్వం రూ.43 కోట్లు విడుదల చేసింది. సెప్టెంబర్ 17లోపు చక్కెర పరిశ్రమను పునరుద్ధరిస్తామని ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. ఆ క్రమంలోనే అందుకు వడివడిగా అడుగులు పడ్డట్టు సమాచారం. సర్కార్ చొరవతో దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న నిజాం షుగర్ ఫ్యాక్టరీలు త్వరలో తెరుచుకోనున్నాయి. ఈ పరిశ్రమలు తిరిగి ప్రారంభమైతే నిజామాబాద్, కోరుట్ల, తదితర ప్రాంతాల చెరుకు రైతులకు ఎంతో ఊరట లభించనుంది.

ఎన్నికల విధుల్లో నిక్కచ్చిగా వ్యవహరించండి

- పొరపాట్లు చేస్తే కఠినచర్యలు : వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్ర ఎన్నికల సంఘం డీసీ నితీశ్ వ్యాస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఈ నెల 13న జరగనున్న లోకసభ ఎన్నికల్లో పక్షపాతానికి ఆస్కారం లేకుండా నిక్కచ్చిగా వ్యవహరించాలని కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ కమిషనర్ నితీశ్‌వ్యాస్ సూచించారు. గురువారం న్యూ ఢిల్లీలోని ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం నుంచి వ్యాస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారి వికాస్ రాజ్, సీనియర్ ఐపీఎస్ అధికారి మహేష్ భగవత్, వ్యయ నోడల్ అధికారి సంజయ్ జైన్, అదనపు కమిషనర్ లోకేష్ కుమార్, సంయుక్త కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, 17 లోక్‌సభ నియోజకవర్గాల పరిశీలకులు, జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్‌లు (ఎస్పీలు), రిటర్నింగ్ అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో ఎన్నికల నిర్వహణపై నితీశ్ దిశా నిర్దేశం చేశారు. ఎపిక్ కార్డులు, బ్యాలెట్ బాక్స్‌ల పంపిణీ, పోలింగ్ స్టేషన్లలో త్రాగునీరు, ఇతర సౌకర్యాల ఏర్పాటు, ప్రత్యేక వైద్య బృందాలు, స్ట్రాంగ్ రూమ్‌లకు కల్పించాల్సిన భద్రత తదితరాంశాలు పరిశీలించి ఏమైనా పొరపాట్లు ఉంటే సరి చేయాలని ఆదేశించారు. ఎన్నికల్లో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వ్యవహరించాలనీ, విమర్శలకు ఆస్కారం లేకుండా ప్రతి అభ్యర్థిని, రాజకీయ పార్టీని సమానంగా చూడాలని సూచించారు. ప్రజలు, పార్టీలు, సంస్థల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. పోలింగ్‌కు ముందు 72 గంటల సమయం కీలకమనీ, ఆ దశలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధి నిర్వహణలో పొరపాట్లు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతి భద్రతలకు భంగం కలగకుండా భద్రతా చర్యలు చేపట్టినట్టు రాష్ట్ర ఎన్నికల అధికారులు ఈ సందర్భంగా నితీశ్ వ్యాస్‌కు వివరించారు.



థ్రిల్లర్‌లో మనమే విన్నర్

- రాజస్థాన్‌పై హైదరాబాద్ గెలుపు
- రాణించిన నితీశ్, ట్రావిశ్ హెడ్
- హైదరాబాద్ 201/3, రాజస్థాన్ 200/7

ఉప్పల్ థ్రిల్లర్‌లో సన్‌రైజర్స్ సూపర్ విక్టరీ సాధించింది. ఆఖరు బంతికి 2 పరుగులు అవసరమైన దశలో రాయల్స్ విజయంపై దీమాగా కనిపించినా.. భువనేశ్వర్ కుమార్ (3/41) అద్భుత బంతితో పావెల్ (27)ను బోల్తా కొట్టించాడు. 202 పరుగుల ఛేదనలో రాజస్థాన్ 7 వికెట్ల నష్టానికి 200 పరుగులే చేసింది. తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి (76 నాటౌట్), ట్రావిశ్ హెడ్ (58) అర్ధ సెంచరీలతో తొలుత సన్‌రైజర్స్ హైదరాబాద్ 201 పరుగులు చేసింది.

నవతెలంగాణ-హైదరాబాద్

వరుస పరాజయాల నుంచి సన్‌రైజర్స్ హైదరాబాద్ పుంజుకుంది. ఆఖరు బంతి వరకు ఉత్కంఠకు దారితీసిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై ఒక్క పరుగు తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్ థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది. ఛేదనలో రియాన్ పరాగ్ (77, 49 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సులు), యశస్వి జైస్వాల్ (67, 40 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సులు) అర్ధ సెంచరీలతో మెరిసినా.. సన్‌రైజర్స్ బౌలర్ల మెరుపులతో రాయల్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 200 పరుగులకే పరిమితమైంది. సన్‌రైజర్స్ బౌలర్లలో భువనేశ్వర్ (3/41), నటరాజన్ (2/35), కమిన్స్ (2/34) రాణించారు. తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నితీశ్ కుమార్ రెడ్డి (76 నాటౌట్, 42 బంతుల్లో 3 ఫోర్లు, 8 సిక్సులు), ట్రావిశ్ హెడ్ (58, 44 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సులు) అర్ధ సెంచరీలు సహా హెన్రిచ్ క్లాసెన్ (42 నాటౌట్, 19 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సులు) రాణించటంతో 20 ఓవర్లలో 3 వికెట్లకు 201 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఐపీఎల్ 17లో ఆరో విజయం సాధించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 12 పాయింట్లు ఖాతాలో వేసుకోగా.. రాజస్థాన్ రాయల్స్ ఈ సీజన్లో రెండో పరాజయం చవిచూసింది.



నితీశ్ కుమార్ అదుర్స్ : టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. యువ ఓపెనర్ అభిషేక్ శర్మ (12, 10 బంతుల్లో 1 సిక్స్) నిరాశపరిచినా.. విధ్వంసక ఓపెనర్ ట్రావిశ్ హెడ్ (58, 44 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సులు) అర్ధ సెంచరీతో చెలరేగాడు. నం.3 బ్యాటర్ అన్మోల్‌ప్రీత్ సింగ్ (5, 5 బంతుల్లో 1 ఫోర్) పవర్‌ప్లేలో బ్యాటింగ్‌కు వచ్చినా ఆకట్టుకునే ప్రదర్శన చేయలేదు. రాజస్థాన్ రాయల్స్ పేసర్లు కట్టుదిట్టంగా బంతులేయటంతో పవర్‌ప్లేలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆశించిన స్కోరు సాధించలేదు. ఆరు ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 37 పరుగులే చేసింది. మిడిల్ ఓవర్లలో ట్రావిశ్ హెడ్, నితీశ్ కుమార్ రెడ్డి (76 నాటౌట్) కీలక భాగస్వామ్యం నమోదు చేశారు. హెడ్, నితీశ్ మూడో వికెట్‌కు 57 బంతుల్లో 96 పరుగులు జోడించారు. ఆరు ఫోర్లు, రెండు సిక్సర్లతో 37 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించిన ట్రావిశ్ హెడ్.. హైదరాబాద్‌ను భారీ స్కోరు దిశగా నడిపించాడు. తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి రాయల్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. రెండు ఫోర్లు, ఐదు సిక్సర్లతో 30 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు. హెడ్ నిష్క్రమణ తర్వాత హెన్రిచ్ క్లాసెన్ (42 నాటౌట్) అదరగొట్టాడు. మూడు ఫోర్లు, మూడు సిక్సర్లతో డెత్ ఓవర్లలో విరుచుకుపడ్డాడు. నితీశ్ కుమార్ సైతం 8 సిక్సర్లు, మూడు ఫోర్లతో మెరుపు ప్రదర్శన చేశాడు. 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి సన్‌రైజర్స్ హైదరాబాద్ 201 పరుగులు చేసింది.

పోరాటం ముగిసింది

- క్వార్టర్స్‌లో ఓడిన అమ్మాయిలు, అబ్బాయిలు
- థామస్ కప్, ఉబెర్ కప్ ఫైనల్స్ 2024

చెంగ్డూ (చైనా) : ప్రతిష్టాత్మక థామస్ కప్‌లో డిఫెండింగ్ చాంపియన్ టీమ్ ఇండియా టైటిల్ డిఫెన్స్‌కు తెరపడింది. గురువారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో మెన్స్ జట్టు 1-3తో పరాజయం పాలైంది. అగ్ర జట్టు చైనా అలవోక విజయంతో సెమీఫైనల్లోకి ప్రవేశించింది. యువ షట్లర్ లక్ష్యసేన్ మినహా మనోళ్లు అందరూ నిరాశపరిచారు. మెన్స్ సింగిల్స్ రెండో మ్యాచ్‌లో లక్ష్యసేన్ 13-21, 21-8, 21-14తో లి షి ఫెంగ్‌పై మూడు గేముల్లో గెలుపొందగా.. హెచ్.ఎస్ ప్రణయ్ 21-15, 11-21, 14-21తో మూడు గేముల పోరులో షి యుకి చేతిలో నిరాశపరిచాడు. మెన్స్ డబుల్స్ తొలి మ్యాచ్‌లో సాత్విక్, చిరాగ్ జోడీ 15-21, 21-11, 12-21తో లియాంగ్, వాంగ్ చాంగ్ చేతిలో ఓటమి పాలయ్యారు. 51 నిమిషాల ఉత్కంఠ పోరులో సాత్విక్, చిరాగ్‌లు వెనుకంజ వేశారు. మెన్స్ డబుల్స్ రెండో మ్యాచ్‌లో కపిల, సాయిప్రతీక్ జోడీ 10-21, 10-21తో వరుస గేముల్లో చేతులెత్తేసింది. ఐదో మ్యాచ్ అవసరం లేకుండానే చైనా 3-1తో క్వార్టర్‌ఫైనల్లో గెలుపొందింది. ఉబెర్ కప్‌లో అమ్మాయిలు సైతం నిరాశపరిచారు. క్వార్టర్‌ఫైనల్లో జపాన్ చేతిలో 0-3తో ఓటమి పాలయ్యారు. టైటిల్ లేకుండానే స్వదేశానికి పయనమయ్యారు. వరుసగా తొలి మూడు మ్యాచుల్లోనే చేతులెత్తేసిన మనోళ్లు 0-3తో ఓటమి చెందారు. ఉమెన్స్ సింగిల్స్ తొలి మ్యాచ్‌లో అష్మిత చాలిహ 10-21, 22-20, 15-21తో మూడు గేముల పాటు పోరాడింది. గంటకు పైగా సాగిన మ్యాచ్‌లో అయ ఒహెూరి చేతిలో భంగపడింది. మహిళల డబుల్స్‌లో ప్రియ, శృతి మిశ్రా జంట 8-21, 9-21తో నమి, చిహరులకు వరుస గేముల్లో తలొంచగా.. మహిళల సింగిల్స్ రెండో మ్యాచ్‌లో ఇషారాణి 15-21, 12-21తో నొజొమి ఒకుహరతో పోరాడి ఓడింది.

త్వరలోనే టెట్ సమస్యకు పరిష్కారం : పీఆర్టీయూటీఎస్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియకు అడ్డంకిగా మారిన టెట్ అర్హత సమస్యకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని పీఆర్టీయూటీఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి తెలిపారు. టెట్ నుండి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఎన్‌సీటీఈ సభ్య కార్యదర్శి కేసంగ్ వై షెర్పను వారు గురువారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎస్జీటీ నుంచి పీఎస్‌హెచ్‌ఎం, స్కూల్ అసిస్టెంట్ నుంచి జీహెచ్‌ఎంగా పదోన్నతి పొందుటకు టెట్ ఉతీర్ణత అవసరం లేదని వారు తెలిపారు. ఎస్జీటీ నుంచి స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందుటకు టెట్ ఉతీర్ణత తప్పనిసరి అని పేర్కొన్నారు. కాబట్టి తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయులకు టెట్ నిర్వహించనందున ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పిస్తూ టెట్ అర్హత పొందుటకు ఐదేండ్ల కాలపరిమితిని అనుమతించే విషయంలో తగు సూచనలు జారీ చేస్తామంటూ ఆమె హామీ ఇచ్చారని తెలిపారు.

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫీజు గడువు రేపటి వరకు పొడిగింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లింపు గడువును ప్రభుత్వం శనివారం వరకు పొడిగించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజును సకాలంలో చెల్లించాలని కోరారు. జూనియర్ కాలేజీల ప్రిన్సిపాళ్లు విద్యార్థుల నుంచి ఫీజు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 24 నుంచి వచ్చేనెల ఒకటో తేదీ వరకు జరగనున్న విషయం తెలిసిందే. ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతాయి.

జూన్ 3 నుంచి టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

- ఫీజు చెల్లింపునకు తుదిగడువు 16
- షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు వచ్చేనెల మూడో తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. అదేనెల 13 వరకు జరుగుతాయి. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు గురువారం షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ ఫలితాల కోసం ఎదురుచూడకుండా అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు ఫీజు చెల్లించాలని కోరారు. ఫీజు చెల్లింపునకు తుది గడువు ఈనెల 16 వరకు ఉందని పేర్కొన్నారు. ఆలస్య రుసుం రూ.50తో పరీక్ష నిర్వహించే రెండు రోజుల ముందు వరకు చెల్లించే అవకాశముందని తెలిపారు. మూడు కంటే తక్కువ సబ్జెక్టులుంటే రూ.110, మూడు కంటే ఎక్కువ సబ్జెక్టులుంటే రూ.125 ఫీజు చెల్లించాలని కోరారు.

టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్

తేదీ	సబ్జెక్టు
జూన్ 3న	ఫస్ట్ లాంగ్వేజ్
జూన్ 5న	సెకండ్ లాంగ్వేజ్
జూన్ 6న	థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్)
జూన్ 7న	మ్యాథమెటిక్స్
జూన్ 8న	సైన్స్ (పార్ట్-1 ఫిజికల్ సైన్స్)
జూన్ 10న	సైన్స్ (పార్ట్-2 బయలాజికల్ సైన్స్)
జూన్ 11న	సోషల్ స్టడీస్
జూన్ 12న	ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1 (సంస్కృతం, అరబిక్)
జూన్ 13న	ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2 (సంస్కృతం, అరబిక్)

ఫోన్‌ట్యాపింగ్ కేసులో... రాధాకిషన్‌రావుకు కోర్టు బెయిల్ నిరాకరణ

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో నిందితుడైన నగర టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావుకు నాంపల్లి కోర్టు గురువారం బెయిల్ నిరాకరించింది. ఫోన్‌ట్యాపింగ్ కేసులో ఉన్నతాధికారు ల ఆదేశాల మేరకు రాధాకిషన్‌రావు ఫోన్‌ట్యాపింగ్‌కు పాల్పడినట్టు పంజాగుట్ట స్పెషల్ టీం పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కాగా, ఈ కేసులో అరెస్టు చేసిన రాధాకిషన్‌రావును వారం పాటు కస్టడీలోకి తీసుకొని స్పెషల్ టీం అధికారులు విచారణ కూడా జరిపారు. అనంతరం కోర్టు ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌లో ఆయన ఉన్నారు. కాగా, ఇటీవల ఆయన తల్లి అస్వస్థతకు లోనుకావటంతో ఆమెను పరామర్శించటానికి కరీంనగర్‌కు వెళ్లి రావటానికి నాలుగు గంటల పాటు తాత్కాలిక బెయిల్ ఇచ్చింది. తర్వాత, తనకు సాధారణ బెయిల్ మంజూరు చేయాలంటూ రాధాకిషన్‌రావు కోర్టులో పిటిషన్ వేయగా.. ఆయనకు బెయిలివ్వరాదనీ, ఒకవేళ బెయిల్ లభిస్తే ఈ కేసులో ఆధారాలను తారుమారు చేసే అవకాశమున్నదని ప్రాసిక్యూషన్ తరఫు న్యాయవాదులు వాదించారు. ఈ మేరకు ఇరుపక్షాల వాదనలు విన్న నాంపల్లి కోర్టు న్యాయమూర్తి.. ప్రాసిక్యూషన్ వాదనతో ఏకీభవిస్తూ రాధాకిషన్‌రావుకు బెయిల్‌ను నిరాకరించారు.

వృద్ధులకు ఆరోగ్య బీమాలో భారత్ వెనుకబాటు

- ఆసియా పసిఫిక్ దేశాల్లో పేలవ ప్రదర్శన .ఏడీబీ నివేదిక

త్బిల్లిసి (జార్జియా) : వృద్ధులకు ఆరోగ్య బీమా విషయంలో భారత్ వెనుకబడి ఉందని, ఆసియా పసిఫిక్ దేశాల్లోనే అత్యంత పేలవ ప్రదర్శన కనబరుస్తుందని ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) గురువారం తన నివేదికలో విమర్శించింది. భారత్‌లో వృద్ధులకు ఆరోగ్య బీమాను మరింత విస్తరించాలని, అలాగే.. వేగంగా పెరుగుతున్న వృద్ధుల అవసరాలను తీర్చడానికి స్థిరమైన వృద్ధిని కొనసాగించాల్సిన అవసరం ఉందని ఏడీబీ నివేదిక స్పష్టం చేసింది. 'ఏజింగ్ వెల్ ఇన్ ఆసియా' పేరుతో విడుదల చేసిన నివేదికలో ఏడీబీ ఈ విషయాలను వెల్లడించింది. ఒకవైపు దక్షిణ కొరియా, థాయిలాండ్ దేశాలు అందరికీ ఆరోగ్య బీమాను సాధించగా, మరొకవైపు భారత్ వృద్ధుల్లో 21 శాతం మందికి మాత్రమే ఆరోగ్య బీమాతో దిగువ స్థానంలో ఉందని నివేదిక విమర్శించింది. ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు అట్టడుగు ప్రజలకు నగదు రహిత ఆరోగ్య సంరక్షణను అందించడం ప్రారంభించి ఆరోగ్య కవరేజ్‌ను కొంత మెరుగు పరిచాయని ఏడీబీ సీనియర్ ఆర్థికవేత్త ఐకో కిక్కావా అన్నారు. అయితే ఇలాంటి పథకాలను మరింతగా విస్తరించాలని చెప్పారు. అలాగే, 60 ఏండ్లు దాటిన వారిని ఉత్పాదకలో భాగం చేసిన దేశాలకు మంచి ప్రయోజనం కనిపిస్తుందని చెప్పారు. అయితే దీనిని సాధించడానికి వృద్ధుల శారీరక, క్రియాత్మక సామర్థ్యాన్ని మెరుగుపర్చే సేవలను విస్తరించడం చాలా కీలకమని అన్నారు.2031-40లో వృద్ధాప్య జనాభా కారణంగా భారత దేశ ఆర్థిక వృద్ధి ఎలాంటి ప్రభావానికి గురికాదని, ఎందుకంటే అప్పటికే దేశంలో తగినంత యువ జనాభా ఉంటుందని నివేదిక స్పష్టం చేసింది. నివేదిక ప్రకారం 2050 నాటికి ఆసియా పసిఫిక్‌లో 60 ఏండ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వారి జనాభా సుమారు 200 కోట్లుకు చేరుకుంటుంది (ఇప్పుడు ఉన్న జనాభాకు రెట్టింపు). లేదా మొత్తం జనాభాలో నాలుగింట ఒక వంతు. దీంతో పెన్షన్, సంక్షేమ కార్యక్రమాలు, ఆరోగ్య సంరక్షణ సేవలను గణనీయంగా పెంచాల్సి ఉంటుంది. అలాగే ఇదే సమయంలో ఆయా దేశాలు వృద్ధుల ఉత్పాదక శక్తి కారణంగా స్థూల జాతీయోత్పత్తి సగటును 0.9 శాతం పెంచుతుందని ఏడీబీ ప్రధాన ఆర్థిక వేత్త ఆల్బర్ట్ పార్క్ చెప్పారు. ఆస్తుల నుంచి వచ్చే ఆదాయం, పదవీ విరమణ తరువాత వచ్చే ప్రయోజనాలు వినియోగ అవసరాలను తీర్చగలిగితే ఒక వ్యక్తిని వృద్ధాప్యానికి ఆర్థికంగా సిద్ధంగా ఉన్నట్లు పరిగణిస్తారు.

నిప్పుల గుండం

- భగభగమంటున్న రాష్ట్రం
- బయటకు రావాలంటే.. అల్లాడుతున్న జనం
- అశ్వాపురంలో 46.7 డిగ్రీలు నమోదు

ఇప్పటికే రాష్ట్రంలో 12 జిల్లాల్లో రెడ్ అలర్ట్ మరింత పెరిగే అవకాశం : వాతావరణ శాఖ హెచ్చరిక



నవతెలంగాణ- భూపాలపల్లి/కొత్తగూడెం

తెలంగాణలో ఉష్ణోగ్రతలు భగ్గుమంటున్నాయి. రోజురోజుకు ఎండల తీవ్రత మరింతగా పెరిగి పోతుండటంతో జనం ఇంటి నుంచి బయటికి రావాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలు దాటాయి. గురువారం అత్యధికంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురంలో 46.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రాబోయే రోజుల్లో 47 డిగ్రీల మార్క్‌ను దాటే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఉమ్మడి కరీంనగర్, ఖమ్మం, వరంగల్, నల్లగొండ, మహబూబ్‌నగర్.. తదితర జిల్లాల్లో అక్కడక్కడ తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరిక జారీ చేసింది. రాష్ట్రంలో 12 జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వేసవి తీవ్రతను తట్టుకుని ఇంటి నుంచి బయటకు రాకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు

అశ్వాపురంలో 46.7 డిగ్రీలు నమోదు

.వేసవి భానుడి భగభగలతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులు అల్లాడుతున్నారు. వారం రోజులుగా వేసవి తీవ్రత పెరిగింది. గతం కంటే అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇప్పటికే 46 డిగ్రీలు దాటి నమోదవుతున్న తరుణంలో ప్రజలు అల్లాడిపోతున్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో 46.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇంటి నుంచి బయటకు రావాలంటేనే భయ భ్రాంతులకు గురవుతున్నారు. ఉదయం 9 గంటల నుండే భానుడు తన ప్రతాపం చూపిస్తుండడంతో వేడి తీవ్రత పెరుగుతోంది. ఈ క్రమంలో ఉదయం 9 గంటలలోపే కార్యక్రమాలు ముగించేసుకుంటున్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటికి రావాలంటే ప్రజలు అల్లాడి పోతున్నారు. ఒక క్షణం కరెంటు పోయిందంటే ఉక్కపోతతో విలవిలల్లాడుతున్న తీరు కనిపిస్తుంది. చంటి బిడ్డలు ఉన్న ఇంట్లో కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. గత వేసవి కాలం కంటే ఈసారి అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న క్రమంలో సామాన్య ప్రజలతో పాటు, వయోవృద్ధులు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారు. అధికారికంగా 47 డిగ్రీలు నమోదు అవుతున్నప్పటికీ 50 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు ఉన్నాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. మధ్యాహ్నం పూట రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. ఇతర ప్రాంతాల నుంచి కొత్తగూడెం పట్టణానికి వచ్చి వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వేడి వాతావరణం తట్టుకోలేక నీడ కనిపించిన చోట, చెట్ల కింద సేద తీరుతున్నారు. ఎండాకాలం అధిక వేడి తీవ్రత దృష్ట్యా జిల్లాలో ఇప్పటికే వాతావరణ శాఖ రెడ్ అలర్టు ప్రకటించిన విషయం విధితమే. ముఖ్యంగా సింగరేణి ప్రాంతంలో బొగ్గుగని కార్మికులు అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడిపోతున్నారు.

అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ సీహెచ్ మధుసూదన్, డీఎంహెచ్ఓ, భూపాలపల్లి జిల్లా

ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా చిన్నపిల్లలు, గర్భిణులు, వృద్ధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. సాధ్యమైనంత వరకు పగటిపూట బయటకు రాకుండా చూడాలి. మిగతా వారు కూడా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఇంట్లోనే ఉంటే ప్రమాదం ఉండదు. ఖద్దరు, కాటన్ దుస్తులు ధరించడమే కాక బయటకు వెళ్లినప్పుడు గొడుగు, చలువ కళ్లద్దాలు ధరిస్తే మంచిది. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి. ఎండవేడికి దాహం వేసినా, వేయకున్నా ప్రతి గంటకు గ్లాస్ నీరు తాగటం మంచిది. పండ్లు, పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలి. మద్యం, టీ, కాఫీలకు దూరంగా ఉండాలి. గ్రామపంచాయతీల పరిధిలో నీటి సరఫరాలో జాగ్రత్తలు పాటించేలా పంచాయతీరాజ్ శాఖతో సమన్వయం చేస్తున్నాం. ఓఆర్ఎస్ ప్యాకెట్లు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబాటులో ఉంచాం. నవజాత శిశువులను పల్చటి గుడ్డతో సగం వరకు కప్పి ఉంచాలి

నిప్పుల కొలిమిగా.. భూపాలపల్లి జిల్లా

భానుడు నిప్పులు చెరుగుతుండటంతో భూపాలపల్లి జిల్లా నిప్పుల కొలిమిగా మారింది. జిల్లా వ్యాప్తంగా సాధారణం కన్నా ఐదు డిగ్రీలపైనే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కొద్ది రోజులుగా ఉష్ణోగ్రతలు అప్రమత్తత స్థాయికి చేరగా, గురువారం మాత్రం హెచ్చరిక స్థాయి (ఆరెంజ్ నుంచి రెడ్) చేరువకు చేరింది. జిల్లా అంతటా 42.7 నుంచి 44.9 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు ఉష్ణోగ్రతలు నమోదు కావడం గమనార్హం. అత్యధికంగా కొత్తపల్లిగోరిలో 45.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దాంతో జిల్లాకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఉదయం 8గంటల నుంచే సూర్య ప్రతాపంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. దాంతో పని ప్రదేశాల్లో కార్మికులు, కర్షకులు ఇబ్బంది పడుతుండగా, పిల్లలు, వృద్ధులు ఎండ తీవ్రతను తట్టుకోలేకపోతున్నారు. విద్యుత్ వినియోగం కూడా పెరుగుతోంది. భూపాలపల్లి విద్యుత్ సర్కిల్ ఆపరేషన్ పరిధిలో ప్రస్తుతం నిత్యం విద్యుత్ కోటా 2.25 మిలియన్ యూనిట్లు కాగా.. వారం రోజుల నుంచి 2.35 మిలియన్ యూనిట్లకుపైగా వినియోగిస్తున్నారు. ఉష్ణోగ్రతలు పెరుగు తుండటంతో అధికారులు సబ్ స్టేషన్ల నిర్వహణపై దృష్టి సారించారు. యాసంగి పనులు చివరి దశలో ఉన్న తరుణంలో ఎండ తీవ్రతతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. పలుచోట్ల వరి, మిర్చి, మొక్కజొన్న కోతలు, వాటిని ఆరబెట్టడం, కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడం వంటి పనుల్లో రైతులు నిమగ్నమై ఉన్నారు. ఎండలో పనులకు వెళ్లడానికి కూలీలు వెనకడుగు వేస్తున్నారు. పలు ప్రాంతాల్లో పని వేళలను మార్చుకున్నారు. ఉదయాన్నే పనులకు వెళ్లి మధ్యాహ్నానికి తిరిగి ఇండ్లకు చేరుతున్నారు. సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులు, కేటీపీపీలో పని చేసే కార్మికులు, హమాలీలు ఎండ వేడికి తట్టుకోలేకపోతున్నారు. దుకాణాల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో రద్దీ ఉంటుండగా, మధ్యాహ్నం కర్ఫ్యూను తలపిస్తున్నాయి. శుక్రవారం కూడా ఉష్ణోగ్రతల తీవ్రత కొనసాగుతుందని వాతావరణశాఖ హెచ్చరించింది. రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత మరికొంత పెరిగే అవకాశం ఉంటుందని, వృద్ధులు, పిల్లలు, వీధి వ్యాపారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

17 నుంచి ఐజీబీసీ గ్రీన్ ప్రాపర్టీ షో

- హరిత భవనాలపై అవగాహన పెరగాలి : నేషనల్ వైస్ ఛైర్మన్ సి శేఖర్ రెడ్డి వెల్లడి



నవ తెలంగాణ - హైదరాబాద్

దేశంలో హరిత భవనాలపై మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని ఐజీబీసీ నేషనల్ వైస్ ఛైర్మన్ సి శేఖర్ రెడ్డి అన్నారు. వీటితో పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఐజీబిసి హైదరాబాద్ చాప్టర్ కో ఛైర్మన్ జి శ్రీనివాస్ మూర్తి, ఐజీబిసి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం ఆనంద్, సీనియర్ కౌన్సెలర్ సందీప్ వుల్లికంటతో కలిసి శేఖర్ రెడ్డి ప్రాపర్టీ షో పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఐజీబిసి గ్రీన్ ప్రాపర్టీ షో 2వ ఎడిషన్ వివరాలను వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్యంతో దీన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. నగరంలోని హైటెక్స్‌లో మే 17, 18, 19 తేదిల్లో నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో గ్రీన్ బిల్డింగ్ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు తమ ప్రయత్నాలను మరింత ముందుకు తీసుకువెళ్తామన్నారు. రాష్ట్రంలో గతేడాది 730 గ్రీన్ ప్రాజెక్టులుండగా.. ఈ ఏడాది 860కి చేరాయని తెలిపారు.

ఇవి రెండు, మూడు రెట్లు కావాల్సిన అవసరం ఉందన్నారు. ఐజీబిసిలో దేశ వ్యాప్తంగా 13,380 పైగా ప్రాజెక్టులు రిజిస్టర్ అయి ఉన్నాయన్నారు. వీటి వైశాల్యం 1167 కోట్లుగా ఉందన్నారు. ఐజీబిసికి ఇదొక్క పెద్ద మైలురాయి అన్నారు. పర్యావరణహిత నిర్మాణాల్లో ప్రపంచంలోనే భారత్ రెండో అతిపెద్ద దేశంగా ఉందన్నారు. ప్రధానంగా నీరు, విద్యుత్ ఆదాతో పాటు గాలి, పగటి వెలుతురు పడేలా చూడటంతో పాటుగా నిర్మాణ వ్యర్థాల తగ్గింపు ఐజీబిసి ప్రధాన లక్ష్యమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా హరిత కార్యక్రమాలను ప్రోత్సహించడంలో ప్రభుత్వం ముందుందన్నారు. పర్యావరణ పరిరక్షణ, వనరుల పరిరక్షణ అనే రాష్ట్ర ప్రభుత్వ విస్తృత లక్ష్యాలకు అనుగుణంగా ప్రజల్లో ఈ విషయంపై అవగాహన కల్పించడం, గ్రీన్ బిల్డింగ్ పద్ధతులను అనుసరించడాన్ని ప్రోత్సహించడం తమ లక్ష్యమన్నారు. గత కొన్నేళ్లుగా హైదరాబాద్ గ్రీన్ బిల్డింగ్ ప్రాజెక్టుల పరంగా ఎంతగానో మార్పు చెందిందన్నారు.

కవులు, రచయితలపై మతోన్మాదుల దాడి దుర్మార్గం : ఐద్వా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కవులు, రచయితలపై మతోన్మాద ఏబీవీపీ, బీజేపీ మూకల దాడి అమానుషమని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ అరుణజ్యోతి, మల్లు లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో "లౌకిక విలువలు-సాహిత్యం" అనే అంశంపై "సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరమ్" ప్రజాస్వామ్య యుతంగా సదస్సు నిర్వహించారని తెలిపారు. దానిపై అరాచకశక్తులు దాడి చేయటం దుర్మార్గమని పేర్కొన్నారు. దాడికి పాల్పడ్డ వారిని తక్షణమే అరెస్టు చేసి చట్ట పరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అవకాశాల మేరకు, భావ ప్రకటనా స్వేచ్ఛలో భాగంగా, అభిప్రాయాలను వెల్లడించడంలో తప్పేంటని ప్రశ్నించారు. రోజు రోజుకూ పతనమవుతున్న రాజ్యాంగ, లౌకిక విలువలను కాపాడుకోవాలని కవులు, రచయితలు, మేధావులు సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరమ్‌గా చర్చించటం నేరం ఎలా అవుతుందని ప్రశ్నించారు. అది ఒక సామాజిక బాధ్యతగా అర్థం చేసుకోవాలని సూచించారు. కానీ.. సంఘపరివార్ శక్తులు సమావేశ మందిరంలోకి జొరబడి, కవులను, రచయితలను పరుష పదజాలంతో దూషిస్తూ, పోలీసుల సాక్షిగానే ఫ్లెక్సీలు చింపి వేశారనీ, కుర్చీలు చిందరవందర చేస్తూ నానా బీభత్సం సృష్టించటం ఆందోళన కరమని తెలిపారు. పోలీసుల సాక్షిగానే డాక్టర్ పసునూరి రవీందర్, నరేష్ కుమార్ సూఫీ, మెర్సీమార్గరెట్, ప్రొఫెసర్ క్యాతాయిని, భూపతి వెంకటేశ్వర్లతో పాటు ఇతరులపై దాడి చేయడం దుర్మార్గమన్నారు. దీన్ని ప్రజాస్వామిక, లౌకిక శక్తులు ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

ఇది మా యుద్ధం కాదు : ఉక్రెయిన్

- సహాయానికి వ్యతిరేకంగా పోలెండ్‌లో ప్రదర్శన



ఉక్రెయిన్‌కు మద్దతు ఇవ్వడం మానేయాలని పోలీస్ అధికారులను బుధవారం వార్సా డౌన్‌టౌన్‌లో వందలాది మంది నిరసనకారులు అడ్డుకున్నారు. ప్రభుత్వ వైఖరి చివరికి దేశాన్ని యుద్ధంలోకి లాగే ప్రమాదం ఉందని వాదించారు. పెద్ద పోలీస్ జాతీయ జెండాను, యుద్ధ వ్యతిరేక బ్యానర్లను పట్టుకుని నిరసనకారులు నగరం గుండా కవాతు నిర్వహించారు. 'పీస్ మార్చ్'గా పిలువబడే ఈ కార్యక్రమాన్ని అనేక స్థానిక యుద్ధ వ్యతిరేక గ్రూపులు నిర్వహిం చాయి. నిరసనకారులు 'ఇది మా యుద్ధం కాదు' వంటి నినాదాలు వినిపించారు, అలాగే 'ఈ రోజు మన ట్యాంకులు, రేపు మన పిల్లలు', 'పోలాండ్‌లో అమెరికీకరణను ఆపండి' వంటి నినాదాలతో కూడిన వివిధ బ్యానర్‌లను మోసుకెళ్లారు.'వేరొకరి యుద్ధంలోకి లాగడాన్ని మేము అంగీకరించము. ఫిరంగి మందుగుండుగా మారటానికి మేము అంగీకరించము. ఉక్రెయిన్‌కు బేషరతు, అర్థరహిత మద్దతును మేము అంగీకరించము' అని ఈ మార్చ్ వెనుక ఉన్న ముఖ్య వ్యక్తులలో ఒకరైన ప్రముఖ పోలీస్, రాజకీయ శాస్త్రవేత్త లెస్జెక్ సైకుల్స్కి అన్నారు. ఉక్రెయిన్‌కు పోలండ్ అందిస్తున్న సైనిక సహాయాన్ని నిలకడగా వ్యతిరేకించటమే కాక రష్యాతో మెరుగైన సంబంధాలను ఏర్పరుచుకోవాలని సైకుల్స్కి సంవత్సరాలుగా వాదిస్తున్నాడు. 2022 ఫిబ్రవరి నుంచి ఉక్రెయిన్, రష్యాల మధ్య కొనసాగుతున్న యుద్ధంలో పోలాండ్ ఉక్రెయిన్‌కు కీలక మద్దతుదారులలో ఒకటిగా మారింది. ఆ దేశం ఉక్రెయిన్‌ను విపరీతమైన సైనిక సహాయంతో ముంచెత్తింది. అంతేకాకుండా ఇతర పాశ్చాత్య దేశాలు ఉక్రెయిన్‌కు చేస్తున్న ఆయుధ సరఫరాకు పోలండ్ కీలక కేంద్రంగా మారింది. అయితే కీవ్, వార్సాల మధ్య సంబంధాలు ఆర్థిక సమస్యలపై దెబ్బతిన్నాయి. ఉక్రెయిన్ నుండి చౌకైనవ్యవసాయ ఉత్పత్తుల ప్రవాహం, స్థానిక సరుకు రవాణా కంపెనీల పోటీతో ఆందోళన చెందిన పోలీస్ రైతులు, ట్రక్కర్లు నెలల తరబడి నిరసన ప్రదర్శనలు చేశారు. నిరసన కారులకు, పోలీస్ వ్యవసాయ మంత్రి సెస్లావ్ సికియర్స్కికి మధ్య జరిగిన చర్చల తరువాత గత వారాంతంలో రైతులు సరిహద్దు దిగ్బంధాన్ని ఎత్తివేశారు.

ఉక్రెయిన్ ప్రధాన సైనిక కార్యాలయంపై రష్యా దాడి



యుద్ధ క్షేత్రంలోని దక్షిణ సెక్టార్‌లోగల ఉక్రెయిన్ సైనిక ప్రధాన కార్యాలయంపై రష్యా దాడి చేసిందని మాస్కోలోని రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. మిలిటరీ ఇన్‌స్టాలేషన్లు, ఉక్రేనియన్ దళాలు, హార్డ్‌వేర్లు రష్యా సంయుక్త వాయు, క్షిపణి, ఫిరంగి దాడులలో దెబ్బతిన్నాయని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది. ఓడరేవు నగరం ఒడెస్సా మధ్యలో ఉన్న ఉక్రేనియన్ సైనిక ప్రధాన కార్యాలయాన్ని రష్యా సైన్యం లక్ష్యంగా చేసుకున్నట్లు ఆర్ఐఏ నొవోస్తి వార్తాసంస్థ రిపోర్ట్ చేసింది. ఈ ప్రాంతంలో మూడు పేలుళ్లు సంభవించాయని, ముఖ్యంగా అత్యంత శక్తివంతమైన పేలుడు సైనిక కార్యాలయానికి సమీపంలో సంభవించిందని, అనేక అంబులెన్స్‌లు సైనిక ప్రధానకార్యాలయం వైపు తరలివస్తున్నట్లు, ఆ ప్రాంతాన్ని ఉక్రేనియన్ అధికారులు చుట్టుముట్టినట్లు ఆర్ఐఏ నొవోస్తి రాసింది.

నగరంపై క్షిపణి దాడి జరిగిందని, పౌర మౌలిక సదుపాయాలు మాత్రమే దెబ్బ తిన్నాయని, ముగ్గురు మాత్రమే చనిపోయారని ఒడెస్సా ప్రాంతీయ పరిపాలన అధిపతి ఒలేగ్ కిపర్ ధృవీకరించాడు.

రక్షణ కార్యకలాపాలకు మద్దతిచ్చే సైనిక స్థాపనలు, సౌకర్యాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుంటామని రష్యా పదేపదే చెబుతూ, పౌర మౌలిక సదుపాయాలను ఎప్పుడూ లక్ష్యంగా చేసుకోవద్దని నొక్కి చెప్పింది. రష్యా సరిహద్దులోని ఖార్కోవ్ నగర శివారులోని ఉక్రేనియన్ దళాలను సన్నద్ధం చేసే ప్రాంతంపై రష్యా బాంబు దాడి చేసిందని, మరో దాడి దక్షిణ నికోలెవ్ ప్రాంతంలో మిలిటరీ హార్డ్‌వేర్ నిల్వ చేసే గిడ్డంగిని ధ్వంసం చేసిందని కూడా ఆర్ఐఏ నొవోస్తి వార్తాసంస్థ రిపోర్ట్ చేసింది.రష్యా అనుకూల ప్రతిఘటన ఉద్యమం అనేక ఉక్రేనియన్ ప్రాంతాలలో చురుకుగా డేటాను సేకరిస్తూ కీవ్ సైన్యానికి వ్యతిరేకంగా ధ్వంసానికి పాల్పడుతోందని యుద్ధ క్షేత్రంనుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. పాశ్చాత్య దేశాలు సరఫరా చేస్తున్న సైనిక పరికరాలను నిలువచేసే లాజిస్టిక్స్ హబ్‌లు, గిడ్డంగులపై దాడులను తీవ్రతరం చేస్తామని రష్యా రక్షణ మంత్రి సెర్గీ షోయిగు గత నెలలో ప్రకటించిన తరువాత ఈ దాడుల పరంపర కొనసాగుతోంది.

ఓయూలో విద్యుత్ కొరత ఉందని నిరూపిస్తావా?

- ఆర్ట్స్ కాలేజ్ ముందు ముక్కు నేలకు రాస్తావా?: కేటీఆర్‌కు చనిగాని దయాకర్ సవాల్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఓయూలో కరెంట్ కొరత ఉందని నిరూపిస్తావా? లేక ఆర్ట్స్ కళాశాల ముందు ముక్కు నేలకు రాస్తావా? ఏదో ఒకటి తేల్చుకోవాలని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్‌గౌడ్ మాజీ మంత్రి కేటీఆర్‌కు గురువారం ఒక ప్రకటనలో సవాల్ విసిరారు. అధికారులు ఇచ్చిన సెలవుల లేఖను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెట్టిన మన్నె క్రిశాంక్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బ తీసేలా కేటీఆర్ కుట్ర చేశారని ఆరోపించారు. దీనిపై చర్చించేందుకు కేటీఆర్‌కు దమ్ముందా? అని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా కరెంట్ కోతలు లేనప్పుడు ఓయూలో మాత్రం ఎలా ఉంటాయో చెప్పాలని నిలదీశారు. కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో ఒక్కరోజైనా ఓయూకు వచ్చి సమస్యలు తెలుసుకున్నారా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపైగానీ, ప్రభుత్వంపైగానీ తప్పుడు ప్రచారం చేస్తే జైలుకు పోకతప్పదని ఆయన హెచ్చరించారు.

27న టెట్ వాయిదా వేయండి

- సీఈవోకు అభ్యర్థుల విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ పోలింగ్ రోజు ఈనెల 27న రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) రాతపరీక్షను వాయిదా వేయాలని పలువురు అభ్యర్థులు ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో)కు విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన ఎన్నికల కమిషన్ పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి గురువారం లేఖ రాసింది. అభ్యర్థుల ఫిర్యాదు మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ రోజు టెట్ రాతపరీక్షను వాయిదా వేయాలని ఆదేశించింది. రాష్ట్రవ్యాప్తంగా టెట్‌కు 2,86,386 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. వారిలో పేపర్-1కు 99,958 మంది, పేపర్-2కు 1,86,428 మంది ఉన్నారు. ఈనెల 20 నుంచి జూన్ మూడో తేదీ వరకు టెట్ రాతపరీక్షలను ఆన్‌లైన్‌లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో నిర్వహిస్తారు. అయితే ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్, వచ్చేనెల నాలుగున సాధారణ ఎన్నికల ఫలితాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు ఉన్న విషయం తెలిసిందే. దీంతో ఈనెల 27న, వచ్చేనెల మూడున జరిగే టెట్ రాతపరీక్షల తేదీల్లో మార్పు చేయాలని విద్యాశాఖ సూత్రప్రాయంగా అంగీకరించింది. టెట్ రాతపరీక్షల షెడ్యూల్‌ను త్వరలోనే విడుదల చేయనుంది

పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు చర్యలు తీసుకోండి

- ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రామీణ ప్రాంతాల్లో పోలింగ్ 90 శాతం వరకూ నమోదవుతుండగా, హైదరాబాద్, సికింద్రాబాద్ వంటి మహానగరాల్లో 50 శాతం మించకపోవడం పట్ల ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు గురువారం ఫోరం అధ్యక్షులు యం.పద్మనాభరెడ్డి రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారి వికాస్ రాజ్‌కు కొన్ని సూచనలు చేస్తూ లేఖ రాశారు. తెలంగాణలో మే 13న పోలింగ్ ఉండగా, అంతకు ముందు రెండు రోజులు అంటే మే 11, 12 తేదీలు కూడా సెలవు దినాలున్నాయని గుర్తుచేశారు. దీంతో ఉద్యోగులు, ముఖ్యంగా ఐటీ రంగంలో పని చేసే వేరే ప్రాంతాలకు వెళ్లే అవకాశముందని చెప్పారు. మే 13 సెలవును ఓటు వేస్తేనే సెలవుగా పరిగణించాలనీ, లేకపోతే లాస్ ఆఫ్ పే కింద తీసుకోవాలని సూచించారు.

ఎక్కువసేపు కూర్చుంటున్నారా?



ప్రస్తుతం జీవనశైలి పూర్తిగా మారిపోయింది. ఒకప్పుడు శారీరక శ్రమ ఎక్కువగా చేసే వారు. కానీ ఇప్పుడు శారీరక శ్రమ పూర్తిగా తగ్గిపోయింది. గంటలతరబడి కూర్చొని పనిచేయాల్సి వస్తున్నది. దీంతో ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. అదేపనిగా ఎక్కువ సేపు కూర్చునే వారిలో చనిపోయే ప్రమాదం ఇతరులతో పోల్చితే 16శాతం ఎక్కువగా ఉంటుందని పరిశోధనల్లో తేలింది. ఇందుకు సంబంధించిన వివరాలను ఓ అధ్యయనం వెల్లడించింది. పరిశోధన ఏం చెబుతుందో ఇప్పుడు తెలుసుకుందాం..

అదేపనిగా గంటలతరబడి కూర్చొని పనిచేసే వారిలో గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. 4,81,688 మంది వ్యక్తులపై జరిపిన అధ్యయనం తర్వాత, ఇతర వ్యక్తులతో పోలిస్తే అలాంటి వారికి హృదయ సంబంధ వ్యాధులతో మరణించే ప్రమాదం 34 శాతం ఎక్కువగా ఉందని తేలింది. ఇతర వ్యాధుల వల్ల మరణించే ప్రమాదం 16 శాతం ఎక్కువగా ఉన్నట్టు గుర్తించారు.

పరిశోధనల ప్రకారం.. వద్ధాప్యం వరకు నడక శరీరాన్ని చురుకుగా ఉంచుతుంది. అలాకాకుండా ఎక్కువసేపు కూర్చోవడం వల్ల బ్లడ్ షుగర్, అధిక రక్తపోటు, ఊబకాయం, నడుము చుట్టూ కొవ్వు పేరుకుపోయే ప్రమాదం పెరుగుతుంది. ఇది కొలెస్ట్రాల్ సమస్యలను కలిగిస్తుంది. ఇవన్నీ కలిసి గుండె జబ్బులు, క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా పెంచుతాయి.

మహిళలు మరింత జాగ్రత్త..


8 గంటల కంటే ఎక్కువసేపు కూర్చునే వారి ఆరోగ్యానికి ధూమపానం చేసినంత ప్రమాదం ఉంటుందని పరిశోధనలో తేలింది. రోజంతా కూర్చొని జిమ్‌కి వెళ్లినా ఉపయోగం లేదని పరిశోధకులు చెబుతున్నారు. ఒక నివేదిక ప్రకారం, ఊబకాయం, కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు వంటి ప్రమాదకరమైన వ్యాధులు మహిళల్లో వేగంగా వ్యాప్తి చెందుతాయి. ఇలాంటి వారు తమ ఫిట్‌నెస్‌పై శ్రద్ధ వహించి, ఎక్కువసేపు ఒకేచోట కూర్చోవద్దని సూచిస్తున్నారు.

అమ్మమ్మ పుస్తకాల హోటల్



74 ఏండ్ల భీమాబాయి జోందాలే చాలా మందికి ప్రేరణగా నిలిచింది. ఈ వయసులో ఆమె ప్రారంభించిన ఉచిత లైబ్రరీనే దీనికి కారణం. ఆమెను అక్కడి వారంతా ఆజీ అని ప్రేమగా పిలుచుకుంటారు. తన చిన్న టీ స్టాల్‌ను ఆమె 'అజ్జిచ్య పుస్తకాంచ హోటల్' (అమ్మమ్మ పుస్తకాల హోటల్) పేరుతో ఓ పెద్ద లైబ్రరీనే సృష్టించింది. తన హోటల్‌కి వచ్చే కష్టమర్లు పుస్తకాలు చదివేలా ప్రోత్సహిస్తున్న ఆ అమ్మమ్మ కృషి గురించి నేటి మానవిలో...

ఒక చిన్న టీ స్టాల్ నడుపుతున్న భీమాబాయి తన దగ్గరకు వచ్చిన కస్టమర్లను నిత్యం గమనించేది. వారు టీ తాగుతూ గంటల కొద్ది తమ ఫోన్లకు అతుక్కుపోవడం చూసింది. దాంతో ఆమెకు ఓ ఆలోచన వచ్చింది. ఆ ఆలోచనతోనే తన టీ స్టాల్‌లో మరింత ఆకర్షణీయమైన వాతావరణాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించుకుంది. ఆమెకు చదవడమంటే చాలా ఇష్టం. కానీ ఆ అవకాశం తనకు దొరకలేదు. కనుక తన వద్దకు వచ్చే కష్టమర్లకు చదివే అలవాటును పరిచయం చేయాలనుకుంది. అలా 2015లో అజ్జిచ్య పుస్తకాంచ హోటల్ (అమ్మమ్మ పుస్తకాల హోటల్) ప్రారంభమైంది.



తినుబండారాలతో పాటు

ముంబై - ఆగ్రా మధ్య జాతీయ రహదారి 3 వెంబడి ఉన్న ఈ టీ స్టాల్లో తినుబండారాలు కూడా ఉంటాయి. ఆ స్టాల్ ఆహారపు సువాసనలతో పాటు అందమైన అనేక పుస్తకాలతో నిండి ఉంటుంది. ఆజీ అని ముద్దుగా పిలవబడే 74 ఏండ్ల భీమాబాయి ప్రారంభించిన ఈ హోటల్ తినడానికి మంచి ఆహారం, తాగడానికి చక్కని టీతో పాటు చదవడానికి ఉచిత పుస్తకాలను కూడా అందిస్తుంది. ఇందులో ప్రస్తుతం మరాఠీ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో 5,000 పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి.

ఒంటరి పోరాటం

నాసిక్‌లోని ఖట్వాడ్ గ్రామానికి చెందిన భీమాబాయికి ఆరో తరగతి చదువుతున్నప్పుడే వివాహమైంది. ఆమెకు చదవడం అంటే చాలా ఇష్టం. అయితే పెండ్లి తర్వాత ఆమె దాన్ని కొనసాగించలేకపోయింది. మద్యానికి బానిసైన భర్తతో జీవితం ఆమెకు ఎన్నో కష్టాలను తెచ్చిపెట్టింది. 'నాకు బాగా గుర్తుంది, అతను నిద్రలేచి తాగడం మొదలుపెట్టేవాడు. మాకు 20 ఎకరాలకు పైగా భూమి ఉంది. మద్యం కోసం అతను చేసిన ఖర్చుల వల్ల ఇప్పుడు కేవలం 2 ఎకరాలు మాత్రమే మిగిలింది' అని ఆమె చెబుతోంది. అటువంటి భర్తతో ఆమె ఒంటరి పోరాటం చేయాల్సి వచ్చింది. కొడుకు ప్రవీణ్‌పై ఉన్న ప్రేమతో కుటుంబాన్ని పోషించే బాధ్యత భుజాలకెత్తుకుంది.

భూమి అమ్మేసి...

తల్లి తనను చూసుకోవడంతో పాటు కుటుంబాన్ని పోషించడం కోసం పొలం పనులు కూడా చేసేదని, ఆమె మల్టీ టాస్కర్ అని తల్లి గురించి ప్రవీణ్ అంటున్నాడు. అయితే వారి భూమికి సమీపంలో ఫ్యాక్టరీ ప్రారంభించడంతో పరిస్థితి మరింత దిగజారింది. భూమిలో రసాయనాలు చొచ్చుకుపోవడంతో పంట ఉత్పత్తులకు నష్టం వాటిల్లింది. స్థానిక పంచాయితీకి ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించినా ఎలాంటి మద్దతు లభించలేదు. ఇతర ఆదాయ మార్గాలేవీ లేకపోవడంతో భూమిని అమ్మేసి హైవేకి సమీపంలో టీ స్టాల్‌ను ప్రారంభించాలని నిర్ణయించుకుంది. అలా ఆమె 2010లో ఒక టీ స్టాల్‌ను ప్రారంభించింది. అది తర్వాత కాలంలో బుక్ హోటల్‌గా మారింది. 'నా బంధువులు చాలా మంది నేను టీ స్టాల్ ప్రారంభించినందుకు, అందులో నా కొడుకుతో కలిసి పని చేస్తున్నందుకు ఎన్నో మాటలు అన్నారు. అంతేకాకుండా పుస్తక హోటల్‌ను నడపాలనే నా ఆలోచన చూసి ప్రజలు నవ్వుకున్నారు. కానీ ఇవేవీ నన్ను ముందుకు సాగకుండా ఆపలేదు' అని భీమాబాయి అంటుంది.

ఒక సామాజిక కారణం

'పుస్తక హోటల్ ఒక సామాజిక కారణం. మేము దీన్ని వ్యాపార కోణంలో చూడడం లేదు. మా హోటల్‌ను ప్రతిరోజూ సుమారు 100 మంది సందర్శిస్తారు. వారిలో ఎక్కువ మంది తమ ఆర్డర్ల కోసం ఎదురుచూస్తున్నప్పుడు పుస్తకాలు చదువుతారు. నేను కూడా ప్రతి రోజూ ఖాళీ సమయం దొరికినప్పుడు, నిద్రపోయే ముందు కచ్చితంగా కొన్ని పేజీలను చదువుతాను. నేను నా చిన్న తనంలో పెద్దగా చదువుకోలేకపోయాను. కానీ హోటల్‌కి వచ్చి చదివేవాళ్ళను చూసినప్పుడు నాకు చాలా సంతోషం కలుగుతుంది' అని భీమాబాయి అంటుంది.

ఐదు వేల పుస్తకాలతో...

తండ్రి బాధ్యతా రాహిత్యంతో ప్రవీణ్ చదువును పదో తరగతితో ఆపేయాలనుకున్నాడు. కానీ తల్లి మాత్రం కొడుకు చదువును కొనసాగించమని ప్రోత్సహించింది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రవీణ్ తన చదువు కోసం, కుటుంబ ఆదాయానికి సహకరించడానికి రోజూ ఉదయాన్నే పత్రికలు వేసేవాడు. అలా కష్టపడి జర్నలిజంలో మాస్టర్స్ పూర్తి చేసి స్థానిక వార్తా పత్రికలో కొంత కాలం పని చేశాడు. తర్వాత ఆ ఉద్యోగం వదిలేసి చిన్న పబ్లిషింగ్ హౌస్‌ని ప్రారంభించాడు. ఇప్పుడు పబ్లిషింగ్ హౌస్‌ని నడపడంతో పాటు, హోటల్లో తల్లికి సహాయం చేస్తాడు. అది మొదట్లో 50 పుస్తకాలతో ప్రారంభించబడింది. కానీ ఇప్పుడు 5,000 కంటే ఎక్కువ పుస్తకాలు అందులో ఉన్నాయి. ప్రారంభంలో వారు మరాఠీ పుస్తకాలను మాత్రమే ఉంచారు. అయితే వాటికి వస్తున్న స్పందన చూసి హిందీ, ఆంగ్ల పుస్తకాలను కూడా ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు.



ప్రత్యేక సందర్భాలలో...

ప్రారంభంలో ప్రజలు ఉచితంగా ఆ పుస్తకాలను ఉపయోగించుకునేవారు. తర్వాత కొందరు లైబ్రరీ కోసం విరాళాలు ఇవ్వడం ప్రారంభించారు. 'మా హోటల్‌కి వచ్చి తినేటప్పుడు చదువుకోమని ఒక పుస్తకం వారికి ఇచ్చి చదవడం పట్ల వారిలో ఆసక్తి పెంచాము' అని ఆమె జతచేస్తుంది. ఆ హోటల్ ప్రజలలో చదివే అలవాటును పెంపొందించడానికి మహిళా దినోత్సవం, గణతంత్ర దినోత్సవం వంటి ప్రత్యేక సందర్భాలలో ఉచిత పుస్తకాలను అందిస్తుంది. అంతే కాకుండా ఆసుపత్రులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేయడం కూడా ప్రారంభించారు.

- సలీమ

కేసీఆర్‌కేనా నోటీసులు - మోడీకి ఎందుకివ్వరు..?

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రైతులు, నేత కార్మికుల దీన స్థితి గురించి తెలుసుకుని ఆవేదనతో కొంత పరుషంగా మాట్లాడిన కేసీఆర్‌కు నోటీసులిచ్చిన ఎన్నికల కమిషన్....మత వైషమ్యాలు రెచ్చగొడుతూ, పదే పదే ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తున్న ప్రధాని మోడీకి నోటీసులెందకు ఇవ్వలేదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, సీనియర్ నేత రావుల చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఎనిమిది ఫిర్యాదులతో కలుపుకుని కాంగ్రెస్‌పై మొత్తం 27 ఫిర్యాదులను బీఆర్‌ఎస్ చేసినా చర్యలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనుసన్నల్లో ఎన్నికల సంఘం పని చేస్తున్నదని ఆయన ఆరోపించారు. ఎలక్షన్ కమిషన్ కాస్తా... బీజేపీ కమిషన్‌గా మారిపోయిన నేపథ్యంలో ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా ఎలా జరుగుతాయని అనుమానం వ్యక్తం చేశారు. ఎలక్షన్ కమిషన్ నిజంగా స్వయం ప్రతిపత్తి గల సంస్థే అయితే, మత వైషమ్యాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్న బీజేపీ నాయకులు, పదే పదే బూతు పురాణం ఎత్తుకుంటున్న సీఎం రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు. తమకు న్యాయవ్యవస్థపై నమ్మకముందనీ, సత్యమే జయిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అరాచకంగా మాట్లాడిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులను వదిలేసీ, రైతులు, నేతన్నల బాధలు చూసి ఆవేదనతో మాట్లాడిన కేసీఆర్ ప్రచారంపై 48 గంటల నిషేధం విధించడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటుతో బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలను కోరారు.

కేంద్రంలోని బీజేపీ సర్కారు అనుకున్నట్టు నియామకాలు జరపుకోవడంతో ఎన్నికల కమిషన్ కాస్తా బీజేపీ కమిషన్‌గా వ్యవహరిస్తున్నదని కేటీఆర్ ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. పీఎంతో పాటు కేంద్ర హోంశాఖ మంత్రి, బీజేపీకి చెందిన పలువురు నేతలు, అభ్యర్థులు పదే పదే మతాన్ని ప్రచారానికి ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. ఆ పార్టీ సోషల్ మీడియాలో ముస్లీంలపై విషం చిమ్ముతున్నా ఒక్క చర్యా లేదని గుర్తుచేశారు. ఏప్రిల్ 10న తుక్కుగూడ సభతో పాటు అనేక సందర్భాల్లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు ఎలక్షన్ కమిషన్‌కు ప్రవచనాలు, సుభాషితాలు, నీతి సూక్తులుగా వినిపించాయా? అని ఎద్దేవా చేశారు. పండబెట్టి తొక్కుతం...లాగులూడదీసీ తొండలొదులుతం, కేసీఆర్ తల నరకండి, తల తెగ్గోయండి వంటి అనేక మాటలను రేవంత్ రెడ్డి మాట్లాడారంటూ స్క్రీన్‌పై ప్రదర్శించి చూపించారు.

కేసీఆర్ బస్సు యాత్రకు వస్తున్న అనూహ్య ప్రజా స్పందన, పలు సర్వేల్లో బీఆర్‌ఎస్‌కు 10 నుంచి 12 ఎంపీ సీట్లు వస్తాయనే రిపోర్టులు, నిఘా సంస్థలు కూడా బీఆర్‌ఎస్‌కు వాతావరణం అనుకూలంగా ఉందని చెప్పడంతోనే కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ సోషల్ మీడియాల్లో వ్యక్తిగత హననం చేస్తున్నా, రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా పోస్టులు పెడుతున్నా ఈసీకి పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

అది ఫేక్ సర్టిఫికెట్...
సీఎం రేవంత్‌ను అరెస్టు చేయాలి

ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించి గతేడాది బీఆర్‌ఎస్ విడుదల చేసిన సర్క్యులర్ అంటూ ఒక దాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ట్విట్టర్ హ్యాండిల్‌లో ప్రచారం చేశారని కేటీఆర్ తెలిపారు. అది ఫేక్‌దని విమర్శించారు. ఇలాంటి నకిలీ సర్క్యులర్ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే విషయంపై ఇప్పటికే ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం హోదాలో ఉండి ఇలాంటి చిల్లర పనులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

భయపడం...

ఓయూ సర్క్యులర్‌కు సంబంధించి ఫోర్జరీ కేసులో రేవంత్‌రెడ్డిని అరెస్టు చేయకపోగా, అది ఫోర్జరీదని చెప్పినందుకు బీఆర్‌ఎస్ సోషల్ మీడియా నాయకులు మన్నె క్రిశాంక్‌ను అరెస్టు చేశారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్‌కు ఉద్యమ కాలంలో 14 ఏండ్ల పాటు అక్రమ కేసులను ఎదుర్కొన్న చరిత్ర ఉందని ఆయన గుర్తుచేశారు. అందువల్ల కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. ఒక వైపు రాహుల్ గాంధీ నఫ్రత్ కీ బాజార్ మే... మొహబ్బత్ కీ దుకాన్ (ద్వేషం నిండిన మార్కెట్లో ప్రేమ దుకాణం) అంటూ మాట్లాడుతుంటే, రాష్ట్రంలో కాంగ్రెస్ అక్రమ కేసులను బనాయిస్తున్నదని విమర్శించారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్న సమయంలో ఫోర్జరీ, ప్రజలను తప్పుదోవ పట్టించడం అనేవి తీవ్రమైన నేరాలని కేటీఆర్ తెలిపారు. ప్రస్తుతం పోలీసులు ఎన్నికల సంఘం పరిధిలో ఉన్నారనీ, నిజంగా ఈసీ స్వయం ప్రతిపత్తి గల సంస్థే అయితే ఫోర్జరీపై చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ రెండూ ఒక్కటేననీ, ఆ రెండు పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

కేసీఆర్ గొంతు నొక్కారు..

"మాజీ సీఎం కేసీఆర్‌కు ఈసీ ఆగమేఘాల మీద నోటీసులు జారీ చేసింది. నోటీసులు అందిన తర్వాత మా లాయర్లు, నాయకుల స్పందించి లీగల్ సెల్ ద్వారా జవాబు ఇచ్చారు. ఈ మధ్యకాలంలో ఎండిన పంటల పరిశీలనకు కరీంనగర్‌లో పర్యటించిన సందర్భంగా సిరిసిల్లలో మీడియా సమావేశం నిర్వహించారు కేసీఆర్. ఎండిన పంటలు చూసి, రైతుల ఆర్తనాదాలు విన్న తర్వాత కాంగ్రెస్ పార్టీకి బుద్ధి లేదు.. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు.. నీళ్లు ఉండి ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం అంటూ కొంత పరుషంగా మాట్లాడారు. బతుకమ్మ చీరలు ఆర్డర్లు ఇవ్వండి.. మా బతుకులను కాపాడండి, మళ్లీ ఆత్మహత్యలు మొదలయ్యాయని మొర పెట్టుకున్నారు. వారి ఆవేదన, బాధ చూసిన తర్వాత భావోద్వేగంతో కేసీఆర్ ఒక మాట అన్నారు. ఆ ఒక్క మాట మాట్లాడేసరికి కేసీఆర్ గొంతు నొక్కారు. 48 గంటల పాటు ప్రచారంపై నిషేధం విధించారు...

" అని కేటీఆర్ వాపోయారు.

యువరాజును ప్రధానిని చేయాలని పాక్ ఉబలాటం

(మొదటిపేజీ తరువాయి)

నాయకులు ప్రత్యేక ప్రార్థనలు కూడా చేస్తున్నారని విమర్శించారు. పాకిస్తాన్‌కు కాంగ్రెస్ అంటే అభిమానం అనే విషయం అందరికీ తెలిసిందేనని, కాంగ్రెస్ పార్టీ కూడా పాకిస్తాన్‌ను అనుసరిస్తుందని, వాటి మధ్య ఉన్న అనుబంధం ఇప్పుడు బయటపడిందని చెప్పారు. ఇక్కడ కాంగ్రెస్ చనిపోతుంటే అక్కడ పాకిస్తాన్ విలపిస్తోందని గురువారం గుజరాత్‌లోని ఆనంద్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో మోడీ ఎద్దేవా చేశారు.

పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ క్యాబినెట్‌లో పనిచేసిన చౌదరి ఫవాద్ హుస్సేన్ బుధవారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రశంసించిన నేపథ్యంలో మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీని, మోడీని లక్ష్యంగా చేసుకొని రాహుల్ విమర్శలు చేస్తున్న ఓ వీడియోను హుస్సేన్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 'రాహుల్ ఆన్ ఫైర్...' అంటూ దానికి ఓ వ్యాఖ్యను జత చేశారు. మోడీ తన ఎన్నికల ప్రచార సభలో కాంగ్రెస్‌పై మండిపడుతూ 'ఈ దేశం 60 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పరిపాలనను, పది సంవత్సరాల పాటు బీజేపీ సేవాకాల్‌ను చూసింది. 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో గ్రామీణ జనాభాలో అరవై శాతం మందికి మరుగుదొడ్ల సౌకర్యం కూడా లేదు. ఈ పనిని బీజేపీ కేవలం పదేండ్లలో పూర్తి చేసింది' అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టడానికి రాజ్యాంగాన్ని మార్చాలని కాంగ్రెస్ పార్టీ కోరుతోందని మోడీ ఆరోపించారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం కోసం రాజ్యాంగాన్ని మార్చబోమని లిఖితపూర్వకంగా తెలపాలని ఆయన కాంగ్రెస్‌ను సవాలు చేశారు. బీజేపీ ప్రభుత్వం సాధించిన విజయాలను ఏకరువు పెడుతూ గత పదేండ్లలో 14 కోట్ల ఇండ్లకు కుళాయి కనెక్షన్లు ఇచ్చామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న 60 సంవత్సరాల్లో కేవలం మూడు కోట్ల ఇండ్లకు మాత్రమే కుళాయిలు వచ్చాయని చెప్పారు.

'నేను గుజరాత్‌లో చాలా సంవత్సరాల నుండి పనిచేస్తున్నాను. 2014లో దేశానికి సేవ చేయమని మీరు నన్ను పంపారు. గుజరాత్‌లో పనిచేస్తున్నప్పుడు మనకు ఓ మంత్రం ఉండేది. అదేమిటంటే భారత్ అభివృద్ధి కోసం గుజరాత్ అభివృద్ధి. నాకు ఒకే ఒక కల ఉంది. 2047లో మనం వంద సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకునే సమయానికి మన దేశం వికసిత్ భారత్ కావాలి' అని తెలిపారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన సంపన్న దేశంగా మార్చేందుకు రాత్రింబవళ్లూ కష్టపడతానని మీకు గ్యారంటీ ఇస్తున్నానని మోడీ చెప్పారు.

కామాంధుడికి మోడీ మద్దతు

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీ నేతకు తెలుసునని, అయినా వాళ్లు ఆ రేపిస్టుకు మద్దతు ఇచ్చారని, జేడీఎస్‌తో కూటమి ఏర్పాటు చేశారని విమర్శించారు. ప్రజ్వల్ రేవణ్ణ 400 మంది మహిళల్ని రేప్ చేశాడని, వాటి వీడియోలు తీశారని ఆరోపించారు. శివమొగ్గలో జరిగిన సభలో రాహుల్ మాట్లాడుతూ ఆ మాస్ రేపిస్టుకు ప్రధాని మోడీ మద్దతు ఇచ్చారని ఆరోపించారు.

బుల్డోజర్లతో యోగి

(మొదటిపేజీ తరువాయి)

సింగ్ యాదవ్ స్వస్థలమైన మెయిన్‌పురిలో బీజేపీ అభ్యర్థి జైవీర్ సింగ్‌కు మద్దతుగా సీఎం యోగి ఆదిత్యనాథ్ రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో సుమారు పద్నాలుగు బుల్డోజర్లు పాల్గొన్నాయి.

ఎస్పీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ భార్య డింపుల్ యాదవ్ మెయిన్‌పురి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. రెండేండ్ల కిందట ములాయం సింగ్ యాదవ్ మరణం నేపథ్యంలో జరిగిన ఉప ఎన్నికల్లో సుమారు మూడు లక్షల మెజార్టీతో బీజేపీ అభ్యర్థిపై ఆమె గెలిచారు.

మరోవైపు 1996 నుంచి మెయిన్‌పురి లోక్‌సభ నియోజకవర్గంలో ఎస్పీ ఎప్పుడూ ఓడిపోలేదు. దీంతో ఈ స్థానం ఎస్పీకి కంచుకోటగా నిలిచింది. అయితే 2022 అసెంబ్లీ ఎన్నికల్లో మెయిన్‌పురి జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను బీజేపీ రెండింటిని గెలుచుకుంది. తాజా లోక్‌సభ ఎన్నికల్లో మెయిన్‌పురి స్థానంపై బీజేపీ దృష్టిసారించింది.

కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పు వాయిదా

(మొదటిపేజీ తరువాయి)

శుక్రవారం కవిత బెయిల్ పిటిషన్ పై తుది తీర్పు వెలువడుతుందని భావించారు. అయితే ట్రయల్ కోర్టు ప్రారంభం కాగానే... తీర్పును వాయిదా వేస్తున్నట్టు స్పెషల్ జడ్జి కావేరి బవేజా వెల్లడించారు. ఈడీ కేసులో బెయిల్ పిటిషన్ తో కలిపి 6న సీబీఐ కేసులో తీర్పును వెలువరిస్తామని స్పష్టం చేశారు. కాగా, లిక్కర్ స్కాం వ్యవహారంలో ఈ ఏడాది మార్చి 15న ఈడీ, ఏప్రిల్ 11న సీబీఐలు కవితను అరెస్ట్ చేశాయి. అనంతరం ఆమెకు ట్రయల్ కోర్టు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ప్రస్తుతం జైల్లో ఉన్న తనకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కవిత రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. ఏడేండ్లలోపు శిక్ష పడే కేసులకు అరెస్టు అవసరం లేదని కవిత తరపున న్యాయవాది విక్రమ్ చౌదరి వాదనలు వినిపించారు. అలాగే పీఎంఎల్‌ఏ సెక్షన్ 45 ప్రకారం కవిత ..మహిళ కాబట్టి బెయిల్‌కు అర్హురాలని కోర్టుకు నివేదించారు. అప్రూవర్ల స్టేట్‌మెంట్లే తప్ప, సరైనా ఆధారాలు లేనందున కవితకు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. అయితే, లిక్కర్ స్కాంలో కవితదే కీలకపాత్రని సీబీఐ తరపు న్యాయవాది పంకజ్ గుప్తా ఆరోపించారు. కేసు దర్యాప్తు కీలక దశలో ఉందని, ఆమె బయటికి వస్తే కేసును ప్రభావితం చేస్తారని, అందువల్ల బెయిల్ ఇవ్వొద్దని కోరారు. మరోవైపు కవిత జ్యుడిషియల్ కస్టడీ ఈనెల 7తో ముగియనుంది. ఈ నేపథ్యంలో కవితకు బెయిల్ వస్తుందా? లేదా అన్న అంశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఒకవేళ ట్రయల్ కోర్టు కవితకు బెయిల్ తిరస్కరిస్తే.. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాలని ఆమె తరపు న్యాయవాదులు యోచిస్తున్నట్టు తెలిసింది. గతంలో కవిత తన మైనర్ కొడుకు ఎగ్జామ్స్ నేపథ్యంలో మధ్యంతర బెయిల్ ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేయగా, ఈ బెయిల్ ఇచ్చేందుకు ఇది సరైన కారణం కాదంటూ ట్రయల్ కోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది.

ఆ పార్టీలకు దమ్ముందా?

(మొదటిపేజీ తరువాయి)

చుక్క రాములు, ఎండీ అబ్బాస్, సిద్దిపేట, జనగామ జిల్లా కార్యదర్శులు ఆముదాల మల్లారెడ్డి, మోకు కనకరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామగ్రామాన సీపీఐ(ఎం) అభ్యర్థికి ఘనస్వాగతం లభించింది. టచేర్యాల పట్టణంలోని గాంధీ సెంటర్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి జహంగీర్ పూల మాల వేశారు. పీఎన్‌ఎం కళా బృందాలు ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్నర్ మీటింగ్‌ల్లో జహంగీర్ మాట్లాడారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో గతంలో ఎంపీలుగా గెలిచిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బూరనర్సయ్యగౌడ్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. ఈ ప్రాంతానికి ఏం చేశారని ప్రశ్నించారు. ఒక్కసారి సీపీఐ(ఎం)ని గెలిపిస్తే చేర్యాల నియోజకవర్గాన్ని సాధించేందుకు పోరాటం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. పదేండ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పేదలకు కనీసం ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. ఇండ్ల స్థలాలు లేని పేదలకు స్థలాలు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదల సుఖ సంతోషాలను కోరుకునేది, పేదల కోసం ఆస్తులను, జీవితాలను త్యాగాలు చేసిన పార్టీగా సీపీఐ(ఎం) చరిత్రలో నిలిచిపోయిందని, అలాంటి పార్టీ గెలిస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఓట్లు వేరే పార్టీలకు వేసి పోరాటాలు తాము చేస్తే సమస్యలు పరిష్కారం కావన్నారు. ప్రస్తుతం పార్లమెంటులో 370 మంది ఎంపీలు శతకోటీశ్వరులు, 306 మంది ఎంపీల మీద వివిధ రకాల కేసులు ఉన్నాయని తెలిపారు. డబ్బున్నోడు గెలిస్తే.. పేదలను పట్టించుకోరని, వారి ఆస్తులు కాపాడుకోవడానికి పనిచేస్తారన్నారు. పార్లమెంటుకు నిజాయితీపరులు, పోరాటాలు, ప్రజల కష్టాలు తెలిసినవారు పోవాలని, అందుకు సీపీఐ(ఎం) అభ్యర్థిగా తనను గెలిపిస్తే పేదల కోసం గళం విప్పుతానన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్కరాములు మాట్లాడుతూ.. బీజేపీ పదేండ్ల పాలన అభివృద్ధి ఉద్యోగ కల్పన లేకుండా కులాల, మతాల మధ్య చిచ్చు పెట్టి కాలం గడిపిందని అన్నారు. యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసినందుకు, గ్యాస్, నిత్యవసరాల ధరలు పెంచినందుకు, రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చినందుకు, కార్మిక చట్టాలు నిర్వీర్యం చేసినందుకు, అదానీ అంబానీల ఆస్తులు పెంచినందుకు బీజేపీ పార్టీకి మళ్లీ ఓట్లు వేయాలా అని ప్రశ్నించారు. ఈసారి దేవుడి పేరుతో ఓట్లు అడగాలని చూస్తున్న మతోన్మాద బీజేపీని ఓడించి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలన్నారు.

సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ.. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ(ఎం)ను గెలిపిస్తే.. చేర్యాల నియోజకవర్గ ఏర్పాటు, రెవెన్యూ డివిజన్, కొమురవెల్లిలో జరుగుతున్న అవినీతి అక్రమాల సమస్యలపై పోరాటం నిర్వహించి సాధిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. అడివయ్య, మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు నక్కల యాదవరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్, గోపాలస్వామి, భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు తాడూరు రవీందర్, సర్పంచ్ అత్తిని శారద, దాసరిప్రశాంత్, తేలు ఇస్తారి, వుల్లంపల్లి నరసవ్వ, సాయిలు, సురేందర్‌రెడ్డి, బాలరాజు, దేవకుమార్, లావణ్య, విగ్నేశ్వరి, నవనీత, పద్మ, కర్రోళ్లఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వాక్ స్వాతంత్ర్యానికి సంకెళ్లు

(మొదటిపేజీ తరువాయి)

విధ్వంసానికి సంబంధించిన పోస్టర్‌ను క్యాంపస్‌లో ప్రదర్శించినందుకు జనవరి 24న పూనే ఫిల్మ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన ఏడుగురు విద్యార్థులపై కేసులు పెట్టారు. అంతకు ముందు రోజే హిందూత్వ మూకలు క్యాంపస్‌లో ప్రవేశించి నినాదాలు చేశారు. 'బాబ్రీని, రాజ్యాంగ మరణాన్ని గుర్తుంచుకోండి' అని రాసి ఉన్న బ్యానర్‌ను దగ్ధం చేశారు. ఓ విద్యార్థిని సహా విద్యార్థి సంఘం నేతలపై దాడి చేశారు. 'రామ్ కే నామ్' పేరిట నిర్మించిన డాక్యుమెంటరీ ప్రదర్శనను పలు రాష్ట్రాల్లో అడ్డుకున్నారు. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్‌కు చెందిన దళిత విద్యార్థి, పీహెచ్‌డీ స్కాలర్ రాందాస్ ప్రిని శివానందన్‌ను రెండు సంవత్సరాల పాటు సస్పెండ్ చేయడానికి ఈ డాక్యుమెంటరీ ప్రదర్శన కూడా ఓ కారణమే.

Format C-1

(For Candidate to publish in news Papers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the Judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of the Candidate : **RAJENDER EATALA** son of **MALLAIAH @ PEDDA MALLAIAH**, Aged 60 Years, Resident of H.No: 7-155/5, Pudur Village, Medchal Mandal, Medchal Malkajigiri District, TELANGANA State, Pin Code: 501401 District (Warangal Urban Dist), T.S

Name of the Political Party : **BHARATIYA JANATHA PARTY**

Name of the Election : **HOUSE OF PEOPLE (LOK SABHA)**

Name of the Constituency : **7-MALKAJIGIRI LOK SABHA CONSTITUENCY**

I, **EATALA RAJENDAR** , a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl No.	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section(S) of Acts concerned and brief description of offence
1	Judicial First Class Magistrate	Cr.No: 226/2023 P.S.Medchal	For Summons	U/section 151 CR.P.C Protest being conducted by Eatala Rajender against the arrest of Bandi Sanjay
2	Addl Chief Metro Politian Magistrate	Cr. No: 123/ 2023 P.S.Saifabad	For Summons	U/section 151 CR.P.C Gathered near Gunpark, Hyderbad and staged Dharna
3	Hon'ble Metropolitan Magistrate court(Railway court), Kazipet	C.C.No: 215/ 2017 dt: 02-03-2013 In Cr.No. 30/2013, Railway police, Kazi pet of Waran gal district. T.S (Previously it was registered before P.S.Kamalapur vide Cr.No:164/ 2011 and the same was transferred to railway police)	Pending trial	U/sec. 143,147,188,290,341,506 r/w 149 IPC formed unlawful assembly at Uppal railway station assaulted on public servants and **trespassed railway track**
4	Not known	Cr. No: 123/ 2022 P.S.Munugode	Not charged sheeted	U/section 341,324 r/w 34 IPC Wrongfully restraint and beat with sticks and pelting stones
5	JMFC Huzurabad	Cr. No: 367/ 2021 P.S.Huzurabad	Referred as Lack of Evidence vide Memo C.No: 24/ LE/H/2022 dt: 31-01-2022 of ACP Huzurabad	U/section 171-C, 188 IPC , sec.67 of IT Act Chaithanya C/o PRO Eatala Rjander posted the fake news about Raithu Bandu scheme
6	II-Addl.JMFC Huzurabad	CC.No.470/2022 In Cr.No.356/2021 of P.S. Jammikunta	For Summons	U/Sec.153, 505 (2) 188 r/ w 34 IPC. Sec. 51 BO of DMA Act.Violated the protocol of covid-19 and election code
7	I-Addl. JFCM Huzurabad	CC.No.132/2022 In Cr.No.317/ 2021 of P.S. Huzurabad	For Summons	U/Sec.188 IPC, Sec.51 (b) of DM Act 2005Violated the protocol of covid-19 and election code.
8	Spl. JFCM Excise Court Hyderabad	CC.No.241/2022 in Cr.No.316/ 2021 of P.S. Jammikunta	For framing charge	U/Sec. 188 IPC, Sec.51 (b) of DM Act 2005 Violated the protocol of covid-19 and election code
9	I-Addl. JFCM Huzurabad	CC.No.1140/ 2021 In Cr.No. 316/2021 of P.S. Huzurabad	For summons	U/Sec.188 IPC, Sec.51 (b) of DM Act 2005 Violated the protocol of covid-19 and election code.
10	Spl. JFCM Excise Court Hyderabad	CC.No.235/2022 In Cr.No.315/ 2021 of P.S. Jammikunta	For Examination	U/Sec. 188 IPC, Sec.51 (b) of DM Act-2005 Violated the protocol of covid-19 and election code.
11	Not Known	Cr.No.222/2021, P.S. Karimnagar III town	For summon	U/Sec.341, 188, 290 IPC, Sec.51(1) DM Act. Conducted Procession with party members and caused obstruction to the general public vehicle flying on the road and violated the covid-19 rules
12	Spl. JFCM Excise court Hyderabad	CC.No.240/2022 In Cr.No.220/2021 of P.S. Kamalapur	For Examination	U/Sec.188 IPC, 126 OREURPA Violated the election code and raised slogans
13	Spl. JFCM Excise court Hyderabad	CC.No.238/2022 in Cr.No.217/ 2021 of P.S. Kamalapur	For Examination	U/Sec.188 IPC, 126 OREURPAViolated the election code and raised slogans
14	IV-ADDL.JMFC, Hanamkonda	CC.No.647/2023in Cr.No.215/2021 of P.S. Kamalapur	For summon	U/Sec.188 IPC, 51 (B) DM Act Violated the protocol of covid-19 and election code.
15	IV-ADDL.JMFC Hanamkonda	CC.No.237/2022 inCr.No.199/ 2021 of P.S. Kamalapur	For summon	U/Sec.188, 171-G, 504 IPC, 123(1) RPA Advertised that the TRS party are going rs.20,000/- to 50,000/- rupees net cash and 2-Kgs of Mutton and Rs.2000/- to each person on the eve of Dassera festival.
16	IV-ADDL. JMFC, Hanamkonda	CC.No.7753/2022 In Cr.No.198/2021 of P.S. Kamalapur	For summon	U/Sec.188, 341, r/w 34 IPC, 51(1)(B) DM Act. Violated the protocol of covid-19 and election code.
17	IV-ADDL.JMFC, Hanamkonda	CC.No.7087/ 2022In Cr.No.79/2021 of P.S. Kamalapur	For summon	U/Sec.188, 285, r/w 34 IPC, 3(1) EDA, 51(1)(B) DM Act Violated the protocol of covid-19 and election code.
18	I-Addl. JFCM Huzurabad	CC.No.1088/ 2021 In Cr.No. 329/2020 of P.S. Huzurabad	For summon	U/Sec.188 IPC, Sec.51 (b) of DM Act 2005Violated the protocol of covid-19 and election code.
19	Not known	Cr.No.55/2014 of P.S. Jangoan	Acquittal on 20-05-2016	U/Sec.353 IPC Abused police personnel.
20	Addl Chief Metro Politian Magistrate	Cr.No.300/2013, P.S Saifabad	For Summon	U/Sec.151 Cr.P.C Knowingly joining or continuing in assembly of five or more persons
21	Addl Chief Metro Politian Magistrate	Cr.No:271/2013 of P.S. Abid Road	For Summons	U/Sec.151 Cr.P.C Knowingly joining or continuing in assembly of five or more persons
22	Executive Magistrate at Second Class	Cr.No:102/2013 of P.S. Subedari	For Summons	U/Sec.151 Cr.P.C Knowingly joining or continuing in assembly of five or more persons
23	Not Known	Cr.No: 40/2013 R.P.S.Mancheryal	Prosecution withdrawn vide G.O.Rt. No: 611 dt: 12-11-2018 (Law (LA. &I Home-Courts-B1) Department. CA Copy Received vide CC No: 92/2018	U/section 143, 448, 109 r/ w 149 IPC sec. 147 Rly.ActCame to the railway track and squattered on the railway tract
24	Not Known	Cr.No.36/2013, P.S.Manopad	The case is prosecution dropped on 26-03-2015	U/Sec 147,148, 341, 427, 109 r/w 149 IPCTress pass, damaged the RTC buses
25	Not Known	Cr.No: 35/ 2013P.S.Manopad	The case is prosecution dropped on 26-03-2015	U/section 147, 148, 341, 427, 188, 109 r/w3&4 PDPP act. Sec.7(1) Criminal amendment act Damaged the RTC Bus stand by pelting stones
26	Not Known	Cr.No.635/2012 of P.S. Panjagutta	Discharged on 17-02-2018	U/Sec.448, 341, 353, 188, 506, 309, r/w 34 IPC. Obstructed police personnel from their official duties.
27	Not Known	Cr.No.633/2012 of P.S. Panjagutta	Compromised in Lok-Adalath on 06-12-2014	U/Sec.353, 341, 188, 506, 297 r/w 34 IPC.Abusing police personnel in filthy language, threatened with dire consequences and attacked on police personnel
28	Addl Chief Metro Politian Magistrate	Cr.No.290/2012, P.S Panjagutta	For Summons	U/Sec.151 Cr.P.C Knowingly joining or continuing in assembly of five or more persons
29	Not Known	CC.No.78/ 2017InCr.No.252/ 2012 of R.P.S. Mancherial	This case was prosecution withdrawal on 04/10-2017 by Hon'ble JFCM Rlys Kazipet court vide CC. No.78/2017 G.O. Rt. No. 558 Law	U/Sec.143, 448, 109, r/w 149 IPC & Sec.147 of Railway Act-1989. Abstracted train
30	Hon'ble IInd Metropolitan Magistrate court at Kazipet (Railway court)	Cr.No.251/2012, Railway Police Mancheryal	For Summon	U/sec. 143, 448, 109 r/w 149 IPC, sec. 147 of Railway Act No knowledge about the description of the offence
31	Not known	Cr.No.250/2012 of R.P.S. Mancherial	This case was referred as "action dropped" on 31/08/2020 vide RC. No. 363/ C3/RCRB / Sc, 31-08-2020 vide G.O. Rt. No. 611, Law (LA, LA & J- Home Courts-B1) department, date: 12-11-2018	U/Sec.143, 448, 109, r/w 149 IPC & Sec.147 of Railway Act - 1989.Abstracted train.
32	VII MM Court Nampally	Cr.No.388/2011, P.S. Saifabad	For Summons	U/Sec.151 Cr.P.C Knowingly joining or continuing in assembly of five or more persons
33	Not known	Cr.No.164/2011 of P.S. Kamalapur	This case was transferred to railway Court For summons	U/Sec.143, 188, 353, 506, 109 IPC, Sec.7 of Criminal Law Amendment Act 1932, Sec. 147, 150 (A) Railway Act 1989.Common intention and object, criminally trespassed into Railway Track at Uppal.

34	Addl Chief Metro Politian Magistrate	Cr.No.134/2011, P.S.Thirumalgiri	For summons	U/Sec.151 Cr.P.C Knowingly joining or continuing in assembly of five or more persons
35	Addl. Chief Metro Politian Magistrate	Cr.No:130/2011 of P.S. Saifabad	For summons	U/Sec.151 Cr.P.CKnowingly joining or continuing in assembly of five or more persons
36	2nd Addl. JMFC Godavarikhani	Cr.No.127/2011, P.S Ramagundam	For Summon The CD file is transferred to GRP mancheryal on 14-02-2013 vide memo C. No:137/C1/ DCRB/201 dt: 14-02-2013	U/Sec.143,188, 506 r/w 109 r/w 149 IPC sec 7 of Criminal law amendment Act sec 147, 151 of Railways Act No knowledge about the description of the offence
37	2nd Addl. JMFC Godavarikhani	Cr.No:126/2011 of P.S. Ramagundam	For Summons the CD file is transferred to GRP Mancheryal on 14-02-2013 vide memo C. No:138/C1/ DCRB/201 dt: 14-02-2013	U/Sec.143,188, 506 r/w 109 r/w 149 IPC sec 7 of Criminal law amendment Act sec 147, 151 of Railways Act No knowledge about the description of the offence
38	1st Addl.JMFC Huzurabad	Cr.No.122/2011, P.S Huzurabad	For Summons	U/Sec.151 Cr.P.C Knowingly joining or continuing in assembly of five or more persons
39	Not Known	Cr.No29/2011 P.S. Huzurabad	Action Dropped	U/Sec.151 Cr.P.C Preventive custody when gathered before Tahsildar office Huzurabad
40	Addl Judicial First Class Magistrate	Cr.No.12/2011, P.S.Huzurabad	For summons	U/Sec.151 Cr.P.C Knowingly joining or continuing in assembly of five or more persons
41	Not Known	Cr.No.1355/ 2010, P.S. Banjarahills	For Summons	U/Sec.151 Cr.P.C Knowingly joining or continuing in assembly of five or more persons
42	Not Known	Cr.No.280/2010 of P.S. Osmania University	GO Rt.No. 1155, Dt:10-11-2014 from the DGP Telanagana, Hyd CNO.83/CI. TS /2014 dt 13-09-2014 and case is disposed in Mega Lok Adalath vide MP No.2622/ 2014, dt:06-12-2014	U/Sec.117, 143, 447, 504, 505, 506 IPC.On the name of Telangana Athma Gourava Sabha against the Supreme Court orders and conducted public meeting at Arts College.
43	IV th addl MM Court Nampally	Cr.No.264/2010 P.S Osmania University	For summons	U/Sec.151 Cr.P.C Knowingly joining or continuing in assembly of five or more persons
44	Judicial First Class Magistrate	Cr.No: 117/2010 P.S.Huzurabad	Action Dropped	U/section 151 CR.P.C Preventive custody of Rasto Roko
45	Hon'ble Metropolitan Magistrate court (Railway court), Kazipet	Cr.No.89/2010 Railway police, Kazipet of Warangal district. T.S (Previously it was registered before P.S. Kamalapur vide Cr.No:169/2009 and the same was transferred to railway police)	For summons	U/sec. 1 43,147, 188, 290, 341, 506 r/w 149 IPCRail rokho by stopping goods train forcibly and caused nuisance
46	Hon'ble Metropolitan Magistrate court (Railway court)	Cr.No:79/2010 dt:28/05/2010 of P.S. Mahabubabad Warangal district, T.S	For summons	U/Sec. 147,148,332,307 r/w 149 IPC Eatala rajender and some other came to the railway station and raised slogans and thereby pelted stones on pro telangana in which policepersonnel received injuries.
47	Not Known	Cr. No: 29/2010 P.S.Mahabooba Bad Town	On 10-09-2020 final report submitted to the Hon'ble Court Addl JMFC War angal,The Hon' ble Magistrate referred the case as " LACK OF EVIDENCE" vide RCS No: 01/2020	U/section 147, 148, 307, 332 r/w 149 IPC Unlawfully gathered at railway station Mahaboobabad and pelted stones
48	Addl Chief Metro Politian Magistrate	Cr.No:343/2009 of P.S. Osmania University	For summons	U/Sec. 151 Cr.P.C Knowingly joining or continuing in assembly of five or more persons
49	Addl. District Metro politan Magistrate	Cr.No:268/2009 of P.S. Karimnagar	For summons	U/Sec.151 Cr.P.C Knowingly joining or continuing in assembly of five or more persons
50	Not known	Cr.No.169/2009 of P.S. Kamalapur	This case was transferred at Railway Court	U/Sec. 324, 34, 506, 447 IPC. Unlawful Assembly, rioting causing public nuisance, wrongful rest rain, criminal intimi dation disobedience of lawful orders, with comm on object committed Rail Roko at Uppal.
51	1st Addl JMFC Excise Court Karimnagar	Cr.No.159/2009, P.S. LMD Colony	Case was withd rawn on 12/12/2013 on the file of Excise Court Karimnagar vide CC No: 501/2012 as per the court order vide G.O.Rt No: 1069 dtL 23-05-2023	U/Sec.143,188, 427, 421 r/w 149IPC Knowinglyjoining or continuing in assembly of five or more persons
52	JMFC Huzurabad	Cr. No: 53/2009 P.S.Huzurabad	Action Dropped	U/section 151 CR.P.C Preventive custody of Rasto Roko
53	1st Addl JMFC Karimnagar	Cr.No.294/2008, P.S. Karimnagar	For summons	U/Sec.151 Cr.P.C Knowingly joining or continuing in assembly of five or more persons
54	1 Addl JMFC Warangal	Cr.No.89/2010, P.S. Mahabubabad	In the case final report submitted bon 24-03-2016 before the 1st Addl. JMFC Wa rangal. Accor dingly after scru tiny the Hon'ble Magistrate has treated this case as "FALSE" on 19-12-2016 vide RCS No.01/ 2016	U/Sec.147, 307 r/w 149 IPC , Sec.3(1)(X) of SC & ST(POA) Act 1989 TRS Party leaders etc., attacked with bombs with an intention to do away their lives.

(B) Details about the cases of conviction for criminal offences

Sl No.	Name of Court &date(s) of order(s)	Description of offence(s) and Punishment Imposed	Maximum Punishment Imposed
1	**Hon'ble Metropolitan Magistrate court at Kazipet(Railway Court) in CC.NO:420/2014 Date of order24-5-2018**	Trespassed into railway premises	Sec. 147 of Railway ActImposed fine of Rs.800/-
2	**Hon'ble Metropolitan Magistrate court at Kazipet(Railway Court) in CC.No: 418/2014, date of order 14-06-2018**	Trespassed into railway premises	Sec. 147, 145(b) of Railway ActImposed fine of Rs.800/-
3	**Hon'ble Metropolitan Magistrate court at Kazipet(Railway Court) in CC.NO; 226/2014 , date of order 24-05-2018**	Trespassed into railway premises	Sec. 147, 174(a) of Railway ActImposed fine of Rs.1500/-
4	**Hon'ble IV Addl. Chief Metropolitan Magistrate in CC.No: 157/2012 date of order30-6-2012**	Disobedience of Promulgation order	Sec. 188 IPCImposed fine of Rs.100/-
5	**Hon'ble Metropolitan Magistrate court at Kazipet(Railway Court) in CC.No: 417/2009, date of order14-6-2018**	Trespassed into railway premises	Sec. 147 of Railway ActImposed fine of Rs.800/-

Sd/-
Etala Rajender

Format C-1

(For Candidate to publish in news Papers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the Judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of the Candidate : **MOUTAM SAMPATH**
S/o Ramulu, Age: 34 Years, Resident of H.No: 8-133, Kamalapur Village and Mandal of Hanamkonda District(Warangal Urban District) T.S

Name of the Political Party : **INDEPENDENT**

Name of the Election : **HOUSE OF PEOPLE (LOK SABHA)**

Name of the Constituency : **7-MALKAJIGIRI LOK SABHA CONSTITUENCY** I, **MOUTAM SAMPATH** , a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl No.	Name of the Court	Case No. and dated	Status of Cases	Section(S) of Acts concerned and brief description of offence
1	2nd Addl.J.M.FC at Huzurabad	CC No: 407/ 2021 2nd Addl. JMFC HuzurabadIn Cr.No: 2/2021 P.S.Veenavanka	Trail	U/s290,323,505,324,427 r/w 34 IPC Illegally trespassed into victims and beat him and threatened him with dire consequence

(B) Details about the cases of conviction for criminal offences

Sl No.	Name of Court &date(s) of order(s)	Description of offence(s) and Punishment Imposed	Maximum Punishment Imposed
1	Not Applicable	Not Applicable	Not Applicable

Sd/-
MOUTAM SAMPATH

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
శుక్రవారం | మే 03, 2024 | www.navatelangana.com

గడప గడపకూ కాంగ్రెస్ పార్టీ ప్రచారం



నవతెలంగాణ - చైతన్యపురి
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డా.గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యులు కిచ్చేన్న గారి లక్ష్మా రెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఆర్కేపురం డివిజన్ పరిధిలోని టెలిఫోన్ కాలనీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీ పీసీసీ ప్రతినిధి దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో రంజిత్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పగడాల ఎల్లన్న, శ్రీకాంత్ రెడ్డి,పెద్దవూర సైదులు, శ్యామ్ సుందర్, యాదగిరి, చిలకరాజు సాయి, జగదీష్, సుధాకర్ రెడ్డి, సాయికిరణ్, అంజన్ రావ్, శైలజ, శివ, సుమన్, రమేష్, కృష్ణ, అజయ్, నగేష్, అరుణ్, మంగమ్మ పాల్గొన్నారు.

పదిలో ప్రతిభను చాటిన 'గీతాంజలి'



నవతెలంగాణ - సంతోష్ నగర్
పది ఫలితాల్లో సైదాబాద్ సరస్వతి నగర్ గీతాంజలి విద్యాలయ విద్యార్థులు ప్రతిభను చాటారని స్కూల్ ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి కరెస్పాండెంట్ దయాకర్ రెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి. ప్రణీత 10/10 జీపీఏతో స్కూల్ మొదటి స్థానంలో నిలిచిందని సంతోషం వ్యక్తం చేశారు. పది ఫలితాల్లో 100 శాతం విద్యార్థు లు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అనంతరం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, వారికి ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందించారు. విద్యార్థులను, ఉపాధ్యాయ బృందాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మోడీ అధికారంలోకి వస్తే
రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రద్దు చేయడం ఖాయం

- టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్

నవతెలంగాణ - హయత్‌నగర్
మరోసారి కేంద్రంలో మోడీ సర్కార్ అధికారంలోకి వస్తే.. రాజ్యాంగాన్ని రద్దు చేయడం, రిజర్వేషన్లు ఎత్తివేయడం జరుగుతుందని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కీ గౌడ్ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డితో పాటు రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి, టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్‌లతో కలిసి గురువారం ఎల్బీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల బీజేపీ పాలనలో తెలంగాణకు చేసింది ఏమీ లేదన్నారు. మోడీ ఇచ్చిన హామీలన్నింటినీ విస్మరించారని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదని, రూ.75 లక్షల నల్లధనం తీసుకొస్తానన్న మాట నీటిమూటలయ్యాయని విమర్శించారు. 57 లక్షల కోట్లు ఉన్న అప్పును 180 లక్షల కోట్లకు తీసుకెళ్లాడని ఆరోపించారు.

రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రజా పాలనను మెచ్చి ఇతర పార్టీల నుండి భారీగా కాంగ్రెస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజులనే మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణ నిర్ణయాలు తీసుకొని ముందుకు వెళ్తున్నారన్నారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ కలిసి వస్తున్నాయని, వాటిని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు దర్పల్లి రాజశేఖర్, సుజాత నాయక్, ఎల్బీనగర్ యూత్ అధ్యక్షుడు గుర్రం శివ చరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన మిలీనియం హై స్కూల్



నవతెలంగాణ - సిటీబ్యూరో
పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మిలీనియం హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు స్కూల్ చైర్మన్ ఎంవివి రఘుబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.రమ్య 10/10, ఏ. చరిత 9.8, పి. దివ్య 9.7, టి. భార్గవి 9.5, వి. నందిని 9.5, ఎస్. భాను 9.5, టి. వెంకట సాయి చరణ్ 9.5, ఏ. చతుర్య 9.3, బి. దివ్య దుర్గా 9.0, ఎస్. మనస్విని 9.0, పి. నవ్యశ్రీ 9.0, కే. పూజిత 9.0, ఎస్. శిరీష 9.0 సాధించారని తెలిపారు. మా స్కూలు ప్రారంభించి 25 సంవత్సరాలు అవుతుందని పేర్కొన్నారు. మా స్కూల్ నుండి ఎంతోమంది విద్యార్థులు పాసై ఉన్నత స్థానాల్లో నిలిచారని కొనియాడారు. మేము చాలా గర్వపడుతున్నామని, మా మీద విద్యార్థుల తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడుతున్నామని అన్నారు. పిల్లలకి బ్రైట్ ఫ్యూచర్, ఈజీ మెథడ్ టీచింగ్, ఎంతో అనుభవం ఉన్న ఉపాధ్యాయులు, పిల్లలకి స్టడీ అవర్స్, ప్రతివారం పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. స్పోర్ట్స్, యోగ మెడిటేషన్, వివిధ రకాల ఆటలతో ఎలాంటి ఒత్తిడి పిల్లల మీద పడకుండా తగు జాగ్రత్తలు తీసుకొని, మారుతున్న కాలనుగుణంగా భవిష్యత్‌లో పిల్లలు రాణించాలంటే కంప్యూటర్స్‌పై అవగాహన పెంచుతూ పిల్లలకు జీవితంలో ఉపయోగపడే ఐటీ నీట్ ఫౌండేషన్ వంటి కోర్సుల్లో పాఠాలు చెబుతూఉద్యోగ భవిష్యత్‌కు బాటలు వేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అల్మాస్‌గూడలో బీఆర్ఎస్ ఇంటింటీ ప్రచారం



నవతెలంగాణ - బడంగ్‌పేట్
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా అల్మాస్‌గూడలోని 2వ డివిజన్‌లో గురువారం ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరిగిందన్నారు. ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజా సమస్యలను పరిష్కారం చేయటంలో పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు. మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బలపరిచిన కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, ముత్యాల లలిత కృష్ణ, నాయకులు తుపాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య



నవతెలంగాణ - తుర్కయంజాల్
భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని రంగారెడ్డి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా గురువారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి శ్రీ రామ్ నగర్ కాలనీలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తరపున కిరణ్ కుమార్ రెడ్డి సతీమణి డింపుల్‌తో కలిసి ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి, కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ, బొక్క రవీందర్ రెడ్డి, నాయకులు శివ కుమార్, సామ భీం రెడ్డి, స్వామి గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా గోపాల్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - సంతోష్ నగర్
ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోపాల్ ముదిరాజ్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి తమ్ముడు ఎనముల కొండల్ రెడ్డి విచ్చేసి శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలలో హనుమాన్ టెంపుల్ చైర్మన్ నల్ల రఘుమా రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి, శ్రీపాల్ రెడ్డి, జిట్టా సురేందర్ రెడ్డి, ఓరుగంటి వెంకటేష్ గౌడ్, జంగయ్య గౌడ్, భాను ప్రకాష్ రెడ్డి, శివ దాసరి వెంకటేష్, నోముల రవీందర్ గౌడ్, జక్కా సందీప్ నిష్కాంత్ రెడ్డి గౌతంరెడ్డి బాలకృష్ణ పూల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



పదవులు అనుభవించి పార్టీని వీడారు

- పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ సత్తా చాటుతాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



నవతెలంగాణ - చైతన్యపురి
బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్నీ రోజులు స్వార్థపర నాయకులు పదవులు అనుభవించి పార్టీని వీడారు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో యువ నాయకులు పటోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆకుల అరవింద్ దాదాపు 150 మందితో గురువారం పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పదవులు అనుభవించి, లబ్ది పొందిన వారు వెళ్లారు తప్ప.. ప్రజలు, నాయకులు, సబ్బండ వర్గాలు బీఆర్ఎస్ వెంటే ఉన్నారని అన్నారు. కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. అది చూసి ఓర్వలేకనే కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఒక్కటై ఈసీని అడ్డం పెట్టుకొని 48 గంటల పాటు కేసీఆర్‌ను ప్రచారం చేయకుండా అడ్డుకున్నారని విమర్శించారు. ఏకంగా తెలంగాణ గొంతు పైనే నిషేధమా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్, సుశీల రెడ్డి, కొండల్ రెడ్డి, అంకిరెడ్డి, రిషి, లక్ష్మీనర్సింహా రెడ్డి, సుదమా, సలీం, ఇస్మాయిల్, జహీర్, నరేష్ గౌడ్, యశ్వంత్ రెడ్డి, రాజేష్ గౌడ్, గోవేర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌పై
48 గంటల నిషేధం అప్రజాస్వామికం

- ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ



నవతెలంగాణ - చైతన్యపురి
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై ఎలక్షన్ కమిషన్ 48 గంటల పాటు నిషేధం విధించడం అప్రజాస్వామికం అని మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. గురువారం ఆర్కే పురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ బస్సు యాత్రతో ప్రజల్లో వస్తున్న స్పందనను చూసి కాంగ్రెస్, బీజేపీలకు వెన్నులో వణుకు పుడుతుంది అని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి చేసిన కుట్ర అని, ఇది ముమ్మాటికీ తెలంగాణ గొంతుక నులిమే ప్రయత్నమే అని మండిపడ్డారు. రెండు రోజులు ఆపినంత మాత్రాన కేసీఆర్ గొంతు నొక్కలేరని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. మోడీ విద్వేష వ్యాఖ్యలు ఈసీకి కనిపించలేదా అని ప్రశ్నించారు. ప్రతి బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడే బూతులు ఈసీకి ప్రవచనాలు లాగా అనిపించాయా అని ఎద్దేవా చేశారు. బడే బాయ్ ..చోటే బాయ్ చేసిన కుట్రని అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దామని కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు.

ఈటల గెలుపు కోసం ప్రచారం



నవతెలంగాణ - నాగోల్
దేశ రక్షణ, అభివృద్ధి కేవలం నరేంద్ర మోడీ వలనే సాధ్యమవుతుందని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేంద్రనాథ్ యాదవ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కోసం గురువారం నాగోల్ డివిజన్ పరిధిలోని మమత నగర్‌లో బూత్ నంబర్- 59లో ఇంటింటికీ ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీకి మద్దతు ఇస్తూ.. కమలం పువ్వు గుర్తుకు ఓటేసి మల్కాజిగిరి ఎంపీగా ఈటలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు శివశంకర్, విజయ్, శంకర్, మహేష్ శెట్టి, మనోజ్ కుమార్, నరేందర్ రెడ్డి, బీజేవైఎం నాగోల్ డివిజన్ ప్రెసిడెంట్ పంపారి మనోజ్, రఘు, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే
సమాజంలో మంచి గుర్తింపు

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ - బడంగ్‌పేట్
విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని న్యూ మాస్టర్ మైండ్ జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ర్యాంకులు పొందిన విద్యార్థులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు కృషి పట్టుదలతో చదువుకొని శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు గట్టు బాలకృష్ణ, కళాశాల యాజమాన్యం శ్రీనివాస్, పాండు తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరిలో 'పట్నం' గెలుపు ఖాయం

- ఉప్పల శ్రీనివాస్ గుప్త



నవతెలంగాణ- నాగోల్
మల్కాజిగిరి ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి గెలుపు ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ అయ్యప్ప కాలనీ హనుమాన్ నగర్ సహారా రోడ్‌లో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, చేతి గుర్తు మీద ఓటేసి, మల్కాజిగిరి ఎంపీగా ఆడబిడ్డ పట్నం సునీతా మహేందర్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 4 గ్యారెంటీలను అమలు చేసిందని, అదే విధంగా 6 గ్యారెంటీలను తప్పక నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు జెక్కిడి ప్రభాకర్ రెడ్డి , చిరంజీవి, నాగోల్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మంజుల రెడ్డి, గౌరీ, భవాని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పదిలో లోటస్ ల్యాబ్ స్కూల్ ప్రభంజనం



నవతెలంగాణ- సిటీబ్యూరో
పదో తరగతి పరీక్ష ఫలితాల్లో లోటస్ ల్యాబ్ స్కూల్ ప్రభంజనం సృష్టించిందని లోటస్ ల్యాబ్ స్కూల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా విజయం పరంపర కొనసాగిస్తున్నామని ఈ సంవత్సరం పదిలో వందకు వంద శాతం ఫలితాలు సాధించామని అన్నారు. ఈ. అతిథి 10/10, ఆర్. ప్రణవి 10/10, డి. జెరిసితారెడ్డి 10/10, పి. అఖిరం 10/10, గురున్షా సింగ్ 10/10, ఎం. సాయి చరిత 10/10 , కే. దీపికా రెడ్డి 10 / 10 , జి .సృజన 10/10, జి . లాస్య రెడ్డి 10 / 10, 8 మందికి 9.8, 11 మంది 9.7, 14 మంది 9.5, 18 మంది 9.3, 9 మంది 9.2, 15 మంది 9.0 ఫలితాలు సాధించారని హర్షం వ్యక్తం చేశారు.

దీనికి ముఖ్య కారణం ఉత్తమ ఉపాధ్యాయులు బోధన, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం, విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు జీవిత లక్ష్యాలను నిర్దేశిస్తూ ఉన్నతికి తోడ్పాటు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం'



నవతెలంగాణ - చైతన్యపురి
చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని రంగారెడ్డి జిల్లా సీనియర్ మైనార్టీ నాయకుడు ఎస్కే మహమ్మద్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి సూచనల మేరకు గురువారం ఆర్కేపురంలోని ఎన్టీఆర్ నగర్ ఫేజ్ -1 దర్గా నుండి తెలంగాణ ఫంక్షన్ హాల్, హరిపురి కాలనీలో గడప గడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ పాలన పట్ల ప్రజలు చాలా సంతోషాన్ని వెలిబుస్తున్నారని అన్నారు. అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. వందరోజుల పాలనలోనే ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసిన ప్రభుత్వమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎండి రఫిక్ బాబా, ఎస్ కే అక్బర్, పాషా, ఇస్మాయిల్, జహంగీర్, హైమద్, పటేల్, షేక్ నబి, కిరణ్, రాజు నాయక్, భాస్కర్ నాయక్, శ్రీశైలం, కవిత, సంతోష, మాధవి, శిరీష, లావణ్య, మమత తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్
రానున్న పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ జీ.రంజిత్ రెడ్డి విజయం ఖాయం అని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడ పరిధిలో ఉన్న గడ్డం ఎన్క్లేవ్ ఫేస్ 1,2,3, అరవింద్ నగర్ కాలనీవాసులతో కలిసి రానున్న ఎన్నికల్లో భాగంగా చేవెళ్ళ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటానికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మహేశ్వర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, చప్పిడి సంతోష్ రెడ్డి, నాగేందర్ గౌడ్, ఐలమ్మ, రమేష్ గౌడ్, విజ్ఞాన్ రెడ్డి, లక్ష్మీనర్సమ్మ, సంరెడ్డి సుధాకర్ రెడ్డి, కొవ్వూరి రాకేష్, కాలనీ కమిటీ సభ్యులు సురేష్, వేణు, సోము నాయక్, ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
శుక్రవారం | మే 03, 2024 | www.navatelangana.com

ఘనంగా జై భీమ్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బక్క నరేంద్ర జన్మదిన వేడుకలు



నవతెలంగాణ- మేడ్చల్

జై భీమ్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బక్క నరేంద్ర జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామ బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, జీ.బాలనందం తదితరులు ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు బక్క నరేంద్రను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సద్ది నిషితారెడ్డి, శామీర్‌పేట జడ్పీటీసీ అనీత, తదితరులు ఉన్నారు.

కార్యకర్తలు ఐక్యతతో పనిచేయాలి : ఎమ్మెల్యే మర్రి



నవతెలంగాణ-అల్వాల్

రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు కార్యకర్తలు ఐక్యతతో పోరాడాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం అల్వాల్‌లోని 135 డివిజన్ వెంకటాపురం సత్యసాయి ఎన్‌క్లేవ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. తనను ఎమ్మెల్యేగా ఎలాగైతే అధిక మెజార్టీతో గెలిపించారో అలాగే రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ పది రోజులు కష్ట పడి పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ సబితా అనీల్ కిషోర్, రావుల అంజయ్య, అనీల్ కిషోర్ గౌడ్, సంపత్, దేవయ్య గౌడ్, శంకర్, ప్రభాకర్, ఆషారాణి, సంధ్య, అమృత, రమ్య దేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు భావి సైంటిస్టులుగా ఎదగాలి

- ఈటీడీసీ సైంటిస్టు కర్రె మల్లేశం



నవతెలంగాణ-కాప్రా

నేటి విద్యార్థులే రేపటి సైంటిస్టు లుగా ఎదగాలని ఈటీడీసీ సైంటిస్టు కర్రె మల్లేశం అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో మీట్ ద సైంటిస్టు ప్రోగ్రాంకు హాజరై విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ, పారిశ్రామిక, పౌల్ట్రీ వంటి అనేక రంగాల్లో సైంటిస్టులు కొత్త ఆవిష్కరణలు చేసి అధిక ఉత్పత్తిని పెంచగలిగారని తెలిపారు. తద్వారా ఆర్థిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలను పెంచడంలో తోడ్పడ్డారని పేర్కొన్నారు. సైంటిస్టులు నేటికీ ప్రయోగాలు చేస్తూ నూతన ఆవిష్కరణలను ప్రపంచానికి పరిచయం చేస్తున్నారని చెప్పారు. నూతన ఆవిష్కరణలపై విద్యార్థులు అవగాహన పెంచుకుంటే భవిష్యత్‌లో దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని సూచించారు. సైన్స్ రంగంలో రాణించాలంటే ఇంటర్మీడియట్‌లో ఎలా ప్రిపేర్ కావాలో, డిగ్రీలో ఎలాంటి కోర్సులు తీసుకోవాలోనే విషయాలను వివరించారు. అనంతరం విద్యార్థులు అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. కార్యక్రమంలో టి. శ్రీనివాస్, శివశంకర్ రెడ్డి, శివప్రసాద్, జెన్నీ, సోమయ్యచారి, బసవ పున్నయ్య, వివిధ పాఠశాలల విద్యార్థులు ఉన్నారు.

బీఆర్ఎస్‌ను అన్ని డివిజన్లలో బలోపేతం చేస్తాం



- పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

బీఆర్ఎస్ పార్టీని అన్ని డివిజన్లలో బలోపేతం చేస్తామని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్ అధ్యక్షతన కార్పొరేటర్లు కొండే పోచయ్య, దొంతిరి హరిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన సమన్వయ కమిటీల ఏర్పాటుకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 14వ డివిజన్ నూతన అధ్యక్షుడిగా జావీద్ ఖాన్‌ను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులు, వైస్ ప్రెసిడెంట్ అక్కల శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి మల్లం వెంకటేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద మల్లేష్, సలహాదారులు కర్రె కుమార్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. నగర పరిధిలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు పార్లమెంట్ ఎన్నికల్లో రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. పార్టీకోసం కష్టపడిన కార్యకర్తలను గుర్తించి పార్టీ పునఃనిర్మాణంలో అవకాశం కల్పించినందుకు మేయర్, పార్టీ అధ్యక్షకార్యదర్శులకు జావీద్‌ఖాన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ ప్రధాన కార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు, నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు మాదిగల ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు



- వడ్డేపల్లి శివకుమార్ మాదిగ

నవతెలంగాణ-జవహర్‌నగర్

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు మాదిగల ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శివకుమార్ మాదిగ అన్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల బీజేపీకి మేడ్చల్ ఎమ్మార్పీఎస్ నాయకులు పూర్తిస్థాయిలో మద్దతు తెలిపారు. గురువారం మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈటల గెలుపునకు ప్రతి ఒక్క మాదిగ బిడ్డ ఓట్లు వేయాలని కోరారు. మాదిగలకు మూడు ఎస్సీ రిజర్వ్ ఎంపీ స్థానాల్లో ఒక్క టికెట్టు కూడా ఇవ్వకుండా మోసం చేసిన కాంగ్రెస్‌కు మాదిగల ఓట్లను అడిగే నైతిక హక్కును కోల్పోయిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేండ్లు మాదిగలను రాజకీయంగా అణచివేసే కుట్ర చేసిందన్నారు. ఈ విషయాలను మాదిగ సమాజం పరిశీలిస్తుందని, మాదిగలంతా బీజేపీకి మద్దతుగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి నాగు నూరి ప్రభాకర్ మాదిగ, బీజేపీ కార్యకర్తలు అనీల్, డాక్టర్ యాదగిరి పాల్గొన్నారు.

ఇంద్రానగర్‌లో ఈటల రాజేందర్ పాదయాత్ర



నవతెలంగాణ-అల్వాల్

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గురువారం ఇంద్రానగర్ కాలనీ, ఖానాజీ గూడలో స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రజల కష్టాలు తీర్చి వారిని అభివృద్ధి పథంలో నడిపించేది బీజేపీ పార్టీనే అన్నారు. ప్రజల అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుకు వేసి తనను గెలిపించాలని కోరారు. అంతకుముందు మూడు గుళ్ల అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవి కిరణ్, మాణిక్యరెడ్డి, మహిపాల్ రెడ్డి, మురళీ, నరేందర్‌రెడ్డి, సుజాత, పద్మిని, తదితరులున్నారు.

చెరువులో దూకి యువకుడు ఆత్మహత్య



నవతెలంగాణ-జవహర్‌నగర్

ఓ యువకుడు చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జవహర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం మధ్యాహ్నం 30 ఏండ్ల గుర్తు తెలియని వ్యక్తి చెన్నాపురం చెరువులో దూకి ప్రాణాలను కోల్పోయాడు. చెరువుకు ఫెన్సింగ్ పనులు చేస్తున్న వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఒక గంట పాటు గాలింపు చర్యలు చేపట్టి మృతదేహన్ని బయటకు తీశారు. అతని కుడి చేతిపై ఆర్య కరుణ అని పచ్చబొట్టు రాసి ఉన్నట్లు గుర్తించారు. మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. భారత ఎన్నికల కమిషన్‌కు చెందిన సీనియర్ డిప్యూటీ సీఈవో నితీష్ వ్యాస్ న్యూ ఢిల్లీ నుంచి తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు ఎన్నికల జనరల్, పోలీస్ వ్యయ పరిశీలకులు రిటర్నింగ్ అధికారులతోపాటు రాష్ట్ర సీఈవో అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్‌లు ప్రతి ఇంటికీ వెళ్లి పంపిణీ చేస్తున్నట్లు, హోమ్ ఓటింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎండ తీవ్రతకు గురికాకుండా షామియానా(టెంట్) తాగునీరు, లైటింగ్, ఫ్యాన్స్, పోలింగ్ అసిస్టెంట్ బూత్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీ సెంటర్, పోలింగ్ అధికారులు ర్యాండమైజేషన్, సప్లమెంటరీ బ్యాలెట్ యూనిట్, ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ అధికారుల రెండో దశ ట్రైనింగ్, హోమ్ ఓటింగ్‌లో పాల్గొనే పోలింగ్ అధికారులు, సిబ్బందికి శిక్షణ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ వివరించారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సెక్యూరిటీ ప్లాన్ పోలింగ్ స్టేషన్‌లో బందోబస్తు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. హైదరాబాద్ సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు కూడా ఏర్పాట్లపై వివరించారు. ఈ కాన్ఫరెన్స్‌లో సికింద్రాబాద్ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ సరోజ్ కుమార్, శ్రీవిద్య, పోలీస్ పరిశీలకులు శశాంక్ ఆనంద్, సికింద్రాబాద్, హైదరాబాద్ వ్యయ పరిశీలకులు అమిత్ శుక్లా, సెంథిల్ కుమార్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ మధుకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాల వద్ద అభ్యర్థులు ప్రచారం చేయొద్దు

- పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు నిషేధం
- పోలింగ్ ప్రక్రియ జాగ్రత్తగా నిర్వహించాలి
- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధులు అప్రమత్తంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. నేటి నుంచి (ఈ నెల 3) ప్రారంభం కానున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నేపథ్యంలో గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో పోలింగ్ నిర్వహణకు కేటాయించిన ఆయా బృందాలకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రంలో ముందస్తు ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియకు సంబంధించిన అంశాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై శిక్షణా తరగతులు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఆయా అధికారులు అత్యంత జాగ్రత్తగా పోలింగ్ నిర్వహించాలన్నారు. ఏలాంటి తప్పిదాలకు ఆస్కారం ఇవ్వరాదన్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ఏ విధంగా నిర్వహించాలో వివరించారు. ఓటు వేయడానికి వచ్చిన ఓటర్ల ఐడి కార్డు మరోసారి చెక్ చేయాలని సూచించారు. ఓటర్ లిస్ట్‌లో చెక్ చేసి పంపాలన్నారు. ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోలింగ్ నిర్వహణకు కావాల్సిన ఆయా ఏర్పాట్లను సజావుగా చేసుకోవాలన్నారు. ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల వద్ద అభ్యర్థులు ఎలాంటి ప్రచారం చేయరాదన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఓటర్ల మొబైల్ ఫోన్లు అనుమతించరాదని స్పష్టం చేశారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటర్లకు, సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని, పోలింగ్ నిర్వహణ సిబ్బంది విధులు పూర్తి అవగాహనతో నిర్వహించాలని తెలిపారు. ఓటర్లు తమ పోస్టల్ బ్యాలెట్‌ను బాక్స్‌లో వేస్తున్నది లేనిది జాగ్రత్తగా గమనించాలన్నారు. ఓటు వేయడంలో తప్పులు జరగకుండా ఓటర్లు సరిగా ఓటు వేసేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ నెల 3 నుండి 8 వరకు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం జనరల్ అబ్జర్వర్ పి.ఐ. శ్రీవిద్య, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, హైదరాబాద్ అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, సీఈవో మధుకర్ నాయక్, అడిషనల్ కమిషనర్ సునంద తదితరులు పాల్గొన్నారు.

రాగిడి గెలుపు ఖాయం : ఎమ్మెల్యే బండారి



- పలు చోట్ల బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ ప్రచారం

నవతెలంగాణ-కాప్రా

పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖయామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రకుంట, శ్రీరాంనగర్, గాంధీ నగర్‌లో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. బస్తీలలో ప్రతీ ఒక్కరిని కలిసి ఓటు అభ్యర్థించారు. ఆయన ఆయన వెంట ఎన్నికల ఇన్‌చార్జి జహంగీర్, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్, నాచారం డివిజన్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు ఎర్రగుంట, శ్రీరామ నగర్, గాంధీనగర్ ప్రజలు ఎమ్మెల్యేకు హారతులు ఇచ్చి వీర తిలకం దిద్దారు. మీ వెంట మేము ఉంటామంటూ నినాదాలు చేశారు.

చర్లపల్లి డివిజన్‌లో..

బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే ధ్యేయంగా చర్లపల్లి డివిజన్ నాగార్జున నగర్ కాలనీ, ఇంద్రానగర్, సుభాష్ నగర్, కృష్ణారెడ్డి నగర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు గురువారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు డప్పుగిరి బాబు, ప్రధాన కార్యదర్శి సారా అనీల్ ముదిరాజ్, నేమూరి మహేష్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, నా రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, తాళ్ల వెంకటేష్ గౌడ్, ఉద్యమకారులు, బీఆర్ఎస్వీ నాయకులు, తదితరు లున్నారు.

కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో..

బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా మల్లాపూర్ డివిజన్ పరిధిలో డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం ఓల్డ్ మల్లాపూర్, ఎస్‌వీ నగర్ కాలనీల్లో గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బోడుప్పల్‌లో విస్తృత ప్రచారం..

బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గురువారం జోరుగా ప్రచారం నిర్వహించారు. 3వ డివిజన్‌లో కోనేటి వెంకట్ ఆధ్వర్యంలో సాయికృష్ణ, సాయి ఐశ్వర్య, సత్యనారాయణపురం, సాయి ప్రియా కాలనీలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, అధ్యక్షులు బండారి రవీందర్, కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రఘువర్ధన్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి పింగళి జోగిరెడ్డి, డివిజన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



చర్లపల్లి డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం



బోడుప్పల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఉత్తమ ఫలితాలకు చిరునామా 'సాగర్ గ్రామర్ హై స్కూల్'



నవతెలంగాణ-ఉప్పల్

ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో ఉప్పల్‌లోని 'సాగర్ గ్రామర్ హైస్కూల్' విద్యార్థులు విజయ కేతనం ఎగురవేశారు. పి.వినయ్ 10/10, ఎస్. శ్వేత 10/10, సాహితీ 9.8/10, వరుణ్ 9.8/10 స్వామ్య 9.8/10 కె.రిషిత 9.8/10, వీరబ్రహ్మేంద్ర 9.8/10 అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా దన్ సాగర్ మాట్లాడుతూ అత్యుత్తమ ఫలితాలకు చిరునామాగా 'సాగర్ గ్రామర్ హై స్కూల్' నిలిచిందన్నారు. విద్యార్థులు ఆత్మవిస్వాసం, క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు ప్రతిష్ఠ తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో 'లిటిల్ పెరల్స్ హైస్కూల్' ప్రభంజనం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఇటీవల వెలువడిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో నేరేడ్‌మెట్ కాకతీయ నగర్‌కు చెందిన "లిటిల్ పెరల్స్ హైస్కూల్" విద్యార్థులు సత్తా చాటారు. టీవీ జైసూన్ 10/10, కె.దివ్యశ్రీ 9.8/ 10, ఎం.తనుశ్రీ 9.8/ 10 జీపీఏ సాధించి స్కూల్ టాపర్స్‌గా నిలిచారు. ఈ సందర్భంగా 'లిటిల్ పెరల్స్ హైస్కూల్' కరస్పాండెంట్ మహమ్మద్ కాజా గౌసియుద్దీన్ మాట్లాడుతూ.. ఈ ఏడాది విద్యార్థులు మంచి ఫలితాలను సాధించారని తెలిపారు. స్కూల్ టాపర్స్‌ను, పాఠశాల ఉపాధ్యాయుల కృషిని ఆయన అభినందించారు.

ప్రధాని మోడీ వాఖ్యలు విడ్డూరం



- కాంగ్రెస్ హిందూ మహిళల తాళిబొట్లను ముస్లిం మహిళలకు అందజేస్తుందనడం సిగ్గుచేటు
- ఎన్నికల ప్రచారంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి దామోదర్‌రెడ్డి


నవతెలంగాణ-కాప్రా

కాంగ్రెస్ పార్టీ హిందూ మహిళలు ధరించిన బంగారు తాళిబొట్లను లాక్కొని వాటిని దేశంలోకి చొరబడిన ముస్లిం మహిళలకు అందజేస్తుందంటూ ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వాఖ్యలు సిగ్గు చేటని సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదం రెడ్డి అన్నారు. కాంగ్రెస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సీపీఐ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో ఏఎస్‌రావు నగర్, కమలానగర్ ప్రాంతాల్లో గురువారం కరపత్రాలను పంచుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ అసమర్థ విధానాలతో కార్మిక కుటుంబాలకు చెందిన మహిళల మంగళసూత్రాలు, ఇతర సంపన్నుల ఖజానాకు చేరుతున్నాయన్నారు. మోడీ ప్రభుత్వం సామాన్య కార్మిక కుటుంబాల చేతిలో చాలినంత డబ్బు ఉంచకపోవడమే దీనికి ప్రధాన కారణమని ధ్వజమెత్తారు. పెద్ద నోట్ల రద్దు, కోవిడ్ వంటి పరిణామాల సమయంలో మోడీ ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.శంకర్ రావు, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్, సీపీఐ నియోజకవర్గ నేతలు ఎం.నర్సింహా, లక్ష్మీనారాయణ, నర్సింహారావు, కాంగ్రెస్ నేతలు అంజిరెడ్డి, రాఘవరెడ్డి, పావనీరెడ్డి, క్రాంతిరెడ్డి, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బొంతు శ్రీదేవి ఆధ్వర్యంలో..

పట్నం సునీతారెడ్డిని గెలిపించాలని చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ కోరారు. గురువారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని మధుసూదన్‌రెడ్డి నగర్‌లో మహిళలతో సమావేశమై మాట్లాడారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో నాలుగు గ్యారెంటీలను అమలు చేసిందని పేర్కొన్నారు.

ఘట్కేసర్‌లో..



పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతారెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మేడ్చల్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. గురు వారం ఘట్కేసర్ మున్సిపాలిటీలో నిర్వహించిన కార్నర్ సమావేశానికి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వజ్రేష్‌యాదవ్ మాట్లాడుతూ.. మల్కాజి గిరి అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. సునీతా మహేందర్ రెడ్డి గెలుపు లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాపోలు రాములు, బీ బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు మామిడ్ల ముత్యాలు యాదవ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ చైర్మెన్ పావనీ జంగయ్య యాదవ్, కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌లో..



నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ అన్నారు. గురువారం జవహర్ నగర్‌లోని 18వ డివిజన్ గబ్బిలాలపేటలో స్థానికులతో కలిసి మేయర్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. చేతి గుర్తుపై ఓటేసి మల్కాజిగిరి నుంచి పోటీ చేస్తున్న సునీతా మహేందర్‌రెడ్డి గెలిపించాలని ఓటర్లను కోరారు.

మైనంపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరిలోని 140 డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీని వీడి గురువారం మైనంపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారిలో నిరుగొండ హరిబాబు గౌడ్, 140 మల్కాజిగిరి డివిజన్ ప్రధాన కార్యదర్శి నిరుగొండ వినయ్ గౌడ్, నిరుగొండ వెంకటేశ్ గౌడ్, కుమార్, నిరుగొండ సాయిగౌడ్, నిరు గొండ విశాల్ గౌడ్, రాజ శేఖర్, వినోద్ కుమార్, ఈశ్వర్ రావు, మక్బూల్, విజయ్ కుమార్, రాజేష్, లింగం, శివ, శ్రీకాంత్ చేరారు. వారికి దూలపలిలోని మైనంపల్లి హన్మంతరావు నివాసంలో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సతీష్ కుమార్, మల్కాజిగిరి డివిజన్ అధ్యక్షులు జీడి.సంపత్ గౌడ్,సీనియర్ నాయకులు నిరుగొండ నాగేందర్ గౌడ్, సంతోష్ రాందాస్, వినోద్ యాదవ్, సంజయ్, రాజు,అజాం,శాగంటి సాయి గౌడ్, శ్రీనివాసు, మహేష్, కన్న తదితరులు పాల్గొన్నారు.



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మల్కాజిగిరి ఎంపీ సునీత మహేందర్ రెడ్డిని గురువారం నిజాంపేటలో 13 వ డివిజన్ పరిధిలో ఇన్‌చార్జి హన్మంతరెడ్డి సూచనలతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలోన్ శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్ర ప్రారంభించారు. ప్రజలతో మమేకమై ప్రతీ ఒక్కరూ ఓటు వినియోగించుకోవాలని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బలపరుస్తూ ఎంపీ అభ్యర్థి అయినటువంటి పట్నం సునీతామహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మహిళలను పార్లమెంట్‌కు పంపాలని కొలన్ శ్రీనివాసరెడ్డి కాలనీల పాదయాత్ర కొనసాగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్

ఇంటర్ సప్లిమెంటరీ ఫీజు గడువు పెంపు

- డీఐఈవో దాసరి ఒడ్డెన్న

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లింపు గడువును ఈ నెల 4వ తేదీ వరకు పొడిగించినట్టు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దాసరి ఒడ్డెన్న గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 2వ తేదీతో ఈ గడువు ముగియగా.. వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఇంటర్మీడియట్ బోర్డు మరో రెండు రోజులపాటు సమయాన్ని పొడిగించిందని ఆయన తెలిపారు. టీఎస్‌బీఐఈ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ విధానంలో ఫీజు చెల్లింపు ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చునని డీఐఈవో చెప్పారు.

విద్యతో విశ్వాన్ని జయించవచ్చు



- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్
- పదిలో ప్రభంజన ఫలితాలు సృష్టించిన నవజ్యోతి విద్యార్థులు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యతో విశ్వాన్ని జయించవచ్చునని అసాధ్యాన్ని సుసాధ్యం చేసే సత్తా కేవలం విద్యార్థుల పైనే ఉందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. 2024 పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నవజ్యోతి పాఠశాల విద్యార్థులు ప్రభంజన ఫలితాలు సృష్టించారు. ఈ మేరకు గురువారం రంగారెడ్డినగర్ డివిజన్ వైఎంఎస్ కాలనీలోని పట్వారినగర్,ఆదర్శనగర్ బ్రాంచీల పదవ తరగతి విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచిన సందర్భంగా పట్వారినగర్ లో పాఠశాల క్యాంపస్ గ్రౌండ్స్‌లో పాఠశాల చైర్మెన్ కరస్పాండెంట్ మలిరెడ్డి ఇందిరా రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో "అభినందన సభ "ఏర్పాటు చేశారు. టాపర్ విద్యార్థుల కు నగదు బహుమతులతో పాటు పుష్పగుచ్చాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే స్పూర్తి కొనసాగించి ఉన్నతులుగా ఎదగాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అంకితభావంతో చదివితే విద్యారంగంలో అద్భుత ఫలితాలు సృష్టిస్తారని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు, ఉపాధ్యాయుల మనోధైర్యం తోడైతే ఆణిముత్యాల్లా తయారవుతారన్నారు. నియోజకవర్గంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించిన పాఠశాల యాజమాన్యాని, ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ కరెస్పాండెంట్ ఎం.ఇందిరా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగా విద్యాబుద్ధులు నేర్పుతూ వారి ఉజ్వల భవిత పునాదులు వేస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం పదో తరగతిలో ఈ ప్రాంతంలోనే విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననలతోనే అసాధారణ ఫలితాలు సృష్టిస్తున్నామన్నారు. అనంతరం జీపీఏ 10.10 సాధించిన 14 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10.000 చొప్పున నగదు పారితోషికంతో పాటు జీపీఏ 9.8 సాధించిన 11 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2.000 చొప్పున నగదు బహుమతులు యాజమాన్యంతో కలిసి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ చేతులమీదుగా అందజేశారు. మొత్తం 252 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా జీపీఏ 10/10. 14 మంది,జీపీఏ 9.8 .11 మంది, జీపీఏ 9.0. 108 మంది విద్యార్థులు అరుదైన ఫలితాలు సాధించి 99.2%తో ఈ ప్రాంతానికే నవజ్యోతి విద్యార్థులు తలమానికంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఆదిత్య కృష్ణారెడ్డి బి.రూపాంజలి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బ్యాలెట్ యూనిట్ల యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ పూర్తి



నవతెలంగాన-సిటీబ్యూరో

పారదర్శకంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మల్కాజిగిరి నియోజకవర్గంలో 22 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున అదనంగా, బ్యాలెట్ యూనిట్ల యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని మల్కాజిగిరి పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని వీసీ హాలులో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియతో కలసి జిల్లా ఎన్నికల అధికారి మల్కాజిగిరి జిల్లాలో మొదటి రాండమైజేషన్‌లో 3,029 బ్యాలెట్ యూనిట్లను కేటాయించడం జరగగా, నామినేషన్ల ప్రక్రియ అనంతరం 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున అదనంగా బ్యాలెట్ యూనిట్లు యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్టు తెలిపారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టామని అన్నారు. జిల్లాలోని మేడ్చల్, మల్కాజ్గిరి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్ ఐదు నియోజక వర్గాలలో గల 2,425 పోలింగ్ కేంద్రాలకు గాను ఆన్ లైన్ ద్వారా బ్యాలెట్ యూనిట్లు యంత్రాలను కేటాయించినట్టు తెలిపారు. జిల్లాలో ఉన్న మేడ్చల్ నియోజకవర్గం పరిధిలో 591 పోలింగ్ కేంద్రాలకు 738 బ్యాలెట్ యూనిట్లు కేటాయించగా, మల్కాజ్గిరి నియోజకవర్గానికి 418 పోలింగ్ కేంద్రాలకు 522 బ్యాలెట్ యూనిట్లు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో 592 పోలింగ్ కేంద్రాలకు 740 బ్యాలెట్ యూనిట్లు, కుకట్ పల్లి, నియోజకవర్గం పరిధిలో 417 పోలింగ్ కేంద్రాలకు 521 బ్యాలెట్ యూనిట్లు, ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో 407 పోలింగ్ కేంద్రాలకు 508 బ్యాలెట్ యూనిట్లు, మొత్తం 3,029 బ్యాలెట్ యూనిట్లు కేటాయించినట్టు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ర్యాండంమై జేషన్ నిర్వహించి కేటాయించినట్టు తెలిపారు. మొదటి సప్లమెంటరీ ర్యాండమైజేషన్‌కు సంబంధించిన హర్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట



- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

హైదర్ నగర్ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని అల్లాపూర్ సొసైటీ విజేత గ్రీన్ హోమ్స్‌లో చేపడుతున్నటువంటి యూజీడి పైప్ లైన్ నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ యూజీడీ వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అదేవిధంగా డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సంగమేశ్వర రావు, లోకేష్, అప్పి రెడ్డి, రావూరి శ్రీనివాస్, ఆనంద్, రమణ, అప్పారావు, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యం వికటించి మహిళ మృతి





- ఆస్పత్రి ముందు మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువుల ఆందోళన

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మేడ్చల్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. వైద్యం వికటించి మహిళ మృతి చెందిన ఘటన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధి అంజయ్యనగర్‌లోని చైతన్య నర్సింగ్ హోమ్‌లో చోటు చేసుకుంది. బాధితురాలి బంధువులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... సిద్దిపేట జిల్లా, గువ్వాలెగి గ్రామానికి చెందిన హారిక (30) భర్త ఇద్దరు చిన్నపిల్లలతో కలిసి అంజయ్యనగర్‌లో నివాసం ఉంటున్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కొరకు అదే ప్రాంతంలో ఉండే చైతన్య నర్సింగ్ హోమ్‌లో మూడు రోజుల క్రితం వైద్యం చేశారు. ఉదయం అపస్మారక స్థితికి చేరుకోవడంతో అదే ఆస్పత్రిలో కుటుంబ సభ్యులు చూపించగా సమీపం లోని మరో ప్రయివేటు ఆస్పత్రికి తీసుకు వెళ్ళమని వైద్యుడు చెప్పాడు. ఆస్పత్రికి వెళ్ళగా అప్పటికే మృతి చెందిందని సదరు ఆస్పత్రి వర్గాలు తెలిపారు. వైద్యం వికటించి గురువారం ఉదయం మృతి చెందిందని దీంతో కుటుంబ సభ్యులు వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందిందని హాస్పిటల్ ముందు బైఠాయించి న్యాయం చేయాలని పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. గతంలో కూడా ఎన్నో సంఘటనలు వెలుగు చూసినప్పటికీ ఇప్పటివరకు ఉన్నత సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం లేదని బాధితులు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి హాస్పిటల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాచారం పోలీసులకు తెలవడంతో అక్కడికి చేరుకొని మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చారు. తాము న్యాయం చేసే విధంగా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనకు విరమించారు. ఆస్పత్రి వైద్యుడు, అతని భార్యను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అనుమతులు లేని ఆసుపత్రులపై అధికారులు చర్యలు తీసుకోవాలి

జగద్గిరిగుట్ట పరిసర ప్రాంతాలలో ప్రయివేట్ క్లినిక్‌లు, నర్సింగ్ హోమ్‌లు విచ్చలవిడిగా చలామణి అవుతున్నాయని దాదాపుగా ఎక్కువ క్లినిక్‌లకు లైసెన్సులు లేకుండా నడుపుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇకనైనా వైద్యాధికారులు అనుమతులు లేని వాటిపైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

పట్టుదలతో చదివితే ప్రతిభవంతులవుతారు

- ట్రస్మా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు శివరాత్రి యాదగిరి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులు చిన్ననాటి నుంచే పట్టుదలతో చదివితే భవిష్యత్తులో ప్రతిభావంతులవుతారని ట్రస్మ రాష్ట్ర కార్యనిర్వా హక అధ్యక్షులు, చైతన్య విద్యానికేతన్ పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్‌లోని చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో "అకాడమిక్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ 2024" ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నర్సరీ నుంచి తొమ్మిదో తరగతి టాపర్స్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో అత్యుత్తమ వస్తాయి ప్రతిభ కనబరిచిన మానస 989/1000,అవంతి 972/1000, అన్నా 953/1000, సునిధి 968/1000, అఖిల 467/470, ఈ.హరి చందన 466/470, కావేరి 465/470, కిరణ్ కుమార్ 464/470, సాయి శివ శ్రావణ్ 464/470, దుర్గా మణి కంఠ శేఖర్ 464/470, విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల క్యాంపస్‌లో పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. తమ పాఠశాలలో చదివిన విద్యార్థులకు చిన్ననాటి నుండే క్రమశిక్షణ, సామాజిక విలువలు, నేర్పడంతోపాటు వారి మనోభావాలకు అనుగుణంగా అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యా బుద్ధులు నేర్పుతున్నందులకే విద్యార్థులు ఇంతటి ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు.

అందాల పోటీ, సామాజిక సేవలో రాణిస్తున్న డాక్టర్ గాధిరాజు స్రవంతి



- మిసెస్ ఇండియా గ్లోబల్ అంబాసిడర్ కిరీటం కైవసం

నవతెలంగాన-సిటీబ్యూరో

వైద్య వృత్తియే కాకుండా, సామాజిక సేవ రంగాలతో పాటు అందాల పోటీల్లో తన కంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకుంది డాక్టర్ గాధిరాజు స్రవంతి. హైదరాబాద్ నగరానికి చెందిన ప్రముఖ గైనిక్ అంకాలజిస్టు డాక్టర్ స్రవంతి గాధిరాజుకు మిసెస్ ఇండియా గ్లోబల్ అంబాసిడర్ అనే ప్రతిష్టాత్మక బిరుదు లభించింది. మిసెస్ ఇండియా తెలంగాణ - 2023 విజేత అయినా డాక్టర్ గాధిరాజు జాతీయ వేదికపై తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించారు. ఇటీవల న్యూ ఢిల్లీలోని గురుగ్రామ్‌లో అందాల కిరీటంతో సత్కరించబడ్డారు. ఈ సందర్భంగా డాక్టర్ గాధిరాజు స్రవంతి మాట్లాడుతూ ప్రపంచ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. దేశం సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను ప్రచారం చేసే అవకాశం వచ్చిందన్నారు. భారతదేశాన్ని భిన్నత్వంలో ఏకత్వానికి, ప్రేమ, శాంతికి నిర్వచనమని చెపుతూ, మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ, తన వంతు ప్రతిభాపాటవాలను ప్రదర్శించడానికి కృషి చేస్తానని అన్నారు.

ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన



నవతెలంగాన-సిటీబ్యూరో

మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్పి. రఘునాథస్వామి, కీసర డివిజన్ ఉప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎన్.నారాయణ రావుతో పాటు అన్ని ప్రోగ్రాం అధికారులు గురువారం ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు నాన్ కమ్యూనికబుల్ డిసీజ్, క్షయ, లెప్రసీ, నిర్మూలన కార్యక్రమం, మాతాశిశువు కార్యక్రమం, వెక్టర్ బోర్న్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్, టి డయాగ్నోస్టిక్స్, ఆరోగ్య నిర్వహణ సమాచార వ్యవస్థ, ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్‌ఫారమ్లతో సహా ఇతర జాతీయ, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది అనుసరించిన సంబంధిత రికార్డులు, డాక్యుమెంటేషన్ ప్రక్రియను పరిశీలించి, ఉన్నతాధికారులు జారీ చేసిన ప్రోగ్రామ్ సంబంధిత మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, వారి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని, వైద్య అధికారులు, సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అలాగే అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా అధికారులు సవివరమైన కార్యక్రమ సమీక్షల కోసం సందర్శిస్తారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సంధ్యా రాణి, డాక్టర్ సరస్వతి, డాక్టర్ చంద్రకళ, డాక్టర్ గీతా ప్రసాద్, డాక్టర్ కౌశిక్ , శేషు పద్మ పాల్గొన్నారు.

కాసాని జ్ఞానేశ్వర్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలి



- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

చేవెళ్ల బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. గురువారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ హిల్స్‌లో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కొరకు జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ కాసాని శ్వేత సుధాకర్, నిజాంపేట్ 19వ వార్డు కార్పొరేటర్ కాసాని సుధాకర్, మాజీ ఎంపీపీ వెంకటేష్ ముదిరాజ్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో పేదల అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 150 రోజులు దాటినప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ఆరోపించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో పూర్తి స్థాయి మద్దతు కాసాని జ్ఞానేశ్వర్‌కి వుండాలని అని, వారికి అన్ని విధాలుగా అండగా ఉండి అఖండ మెజారిటీతో గెలిపించుకోని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి కానుకగా ఇద్దాం అని ముక్త కంఠంతో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళ పై అసభ్యంగా ప్రవర్తించిన ఆకాతాయికి దాహశుద్ధి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని, గాజుల రామారం పరిధిలోని ఉషోదయ కాలనీలో గురువారం ఉదయం కాలనీలోని పార్క్ వద్ద గుర్తు తెలియని యువకుడు పార్క్‌కు వచ్చి మహిళా పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఇది గమనించిన స్థానికులు ఆకాతాయిని పట్టుకొని స్తంభానికి తాళ్లతో కట్టి దేహశుద్ధి చేశారు. వెంటనే స్థానిక జగద్గిరిగుట్ట పోలీసులకు సమాచారం అందజేశారు. వెంటనే స్పందించిన పోలిస్ సిబ్బంది సకాలంలో అక్కడికి చేరుకొని మహిళా పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఆకాతాయిని పెట్రోలింగ్ వాహనంలో పోలిస్ స్టేషన్‌కు తరలించారు. సమాచారం తెలియజేసి న కాలనీ యువకులను పోలీసులు అభినందించారు. కాలనీలలో అనుమానస్పదంగా ఎవరైనా తిరుగుతూ కనిపిస్తే తమకు సమాచారం తెలియజేయగరని కోరారు.



వెంటనే స్పందించిన పోలీసులపై కాలనీ వాసుల హర్షం...

మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన యువకున్ని పట్టుకున్న జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బందిని సదరు ఆకాతాయిని అదుపులోకి తీసుకోవడంతో కాలనీవాసులు పోలీసుల పనితీరుపై హర్షం తెలియజేశారు.

రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీ గెలిపించండి



- ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

నవతెలంగాణ-బాలానగర్

కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు ఆదేశాల మేరకు మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని కార్మిక నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బలపరిచిన రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ గురువారం ఇంటింటికీ తిరిగి డివిజన్ పరిధిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో మాధవరం కృష్ణారావు వేలాది కోట్లు వెచ్చించి అనేక అభివృద్ధి పనులు చేశారని తెలిపారు. అంతేకాకుండా ఫ్లైఓవర్లు, అండర్ రైల్వే బ్రిడ్జి, పార్కులు, ఇండోర్ స్టేడియంలు, అనేక అభివృద్ధి నిర్మాణ పనులతో పాటు బస్తీ దవఖానాలు, దళితబంధు, రజకులకు, కౌర శాలలకు ఉచిత విద్యుత్, చెరువుల పునరుద్ధరణ, కేసీఆర్ కిట్టు వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రజాదరణ పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మెజార్టీ లోక్‌సభ స్థానాలల్లో గెలుపే లక్ష్యం

- కుత్బుల్లాపూర్ రోడ్ షోలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

రాష్ట్రంలో త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో, మెజార్టీ లోక్‌సభ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది మరోవైపు రాష్ట్రంలో ఎన్నికలకు పోలింగ్ తేదీ సమీపిస్తుండటంతో, ఎన్నికల ప్రచారాలు జోరందుకున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం రాష్ట్రవ్యాప్తంగా విస్తతంగా ప్రచార సభలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభలతో పాటు పలు చోట్ల రోడ్లషో, కార్నర్ మీటింగ్‌లు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డికి మద్దతుగా గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షాపూర్ నగర్‌లోని ఇందిరా గాంధీ , వైయస్ జశేఖర్ రెడ్డి విగ్రహం నుండి మొదలై, సాగర్ రెస్టారెంట్ వరకు రోడ్ షో నిర్వహించారు. దీంతో ప్రజలు , అభిమానులు, కార్యకర్తలు, నాయకులు. భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్, బీజేపీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మోడీ తెలంగాణకు ఇచ్చింది, తెచ్చింది ఏమీ లేదఅన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోసం రెండు కలిసి పనిచేస్తున్నాయని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో ఇరు పార్టీలకు సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజులలో ఆరు గ్యారంటీలలో 5 గ్యారెంటీలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంతో పాటు మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, పార్లమెంట్ ఇన్‌చార్జి మైనంపల్లి హన్మంత్ రెడ్డి ,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి హన్మంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకే ఓటేద్దాం - బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిద్దాం



- కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటేద్దాం బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపిద్దాం అని రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్ ఓటర్లను చైతన్య వంతులను చేశారు. ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా గురువారం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని రంగారెడ్డినగర్ ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీ బలపరచిన ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కాంక్షిస్తూ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులుతో కలిసి ఇంటింటి ప్రచారంలో కరపత్రాలు పంచుతూ అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పని చేసిన పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీ అని ఎంపీగా రాగిడిని గెలిపించడమే తమకవర్తవ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏ.శంకరయ్య, జి.సుధాకర్ తోపాటు నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

దేశ ప్రజలకు అండ... కమలం జెండా



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు అండ.. కమలం జెండా.. అని మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీజేపీ నాయకులు,గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని ఉషోదయ కాలనీ కమిటీ హాల్‌లో చేరికల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో దాదాపు 2 వేల మంది బీఆర్ఎస్ పార్టీ నుంచి బీజేపీలో చేరారు. వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ముందుగా గౌరవ కార్పొరేటర్ రావుల శేషగిరి మాట్లాడుతూ కుత్బుల్లాపూర్‌లో బీజేపీ అభ్యర్థి ఈటలకు అత్యధిక మెజార్టీ తీసుకువస్తామని రాబోయే కార్పొరేటర్ ఎన్నికల్లో ఎనిమిది సీట్లు బిజెపి గెలుస్తుందని, 2029 లో కుత్బుల్లాపూర్‌లో బీజేపీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎంపీ అభ్యర్థి ఈటల మాట్లాడుతూ దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపరచాలని వచ్చేది మూడోసారి మోడీ ప్రభుత్వమే అని తప్పకుండా అందరూ కమలం గుర్తుకు ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. డాక్టర్ సింగిరెడ్డి మల్లారెడ్డి, డివిజన్ బీజేపీ అధ్యక్షులు శ్రీనాథ్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షుడు కే. పున్నారెడ్డి, బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంపీగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి విజయం ఖాయం

అందెల శ్రీరాములు యాదవ్

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలను మోసం చేసి అధికారంలోకి రావటం జరిగిందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించటానికి సిద్ధంగా ఉన్నారని మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్ పరిధిలో ఉన్న సుబ్రమణ్యం కాలనీలో కార్పొరేటర్ అనిత ప్రభాకర్, రంగారెడ్డి జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి ఆధ్వర్యంలో కొండ విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి రావటం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజల సంక్షేమం అరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా



విఫలమైనట్లు తెలిపారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జీ హెచ్ ఎం సి కంటే ఎక్కువ ట్యాక్స్‌లు చెల్లించటం భాధాకరమని అవేదన వ్యక్తం చేశారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ట్రైక్స్‌లను తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదగిరి, నాయకులు చిత్రం శ్రీను,భాస్కర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

ఓఆర్ఆర్ ప్రాజెక్టు ఫేజ్ -2 పనుల పరిశీలన

- జూన్ వరకు రిజర్వాయర్లు అందుబాటులోకి తేవాలి
- జలమండలి ఎండీ ఆదేశం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో విస్తరించిన గ్రామాలు, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలకు తాగునీటి సరఫరా చేసేందుకు జలమండలి చేపట్టిన ఓఆర్ఆర్ ప్రాజెక్టు ఫేజ్ -2 లోని ప్యాకేజీ 1 లో ఉన్న తుక్కుగూడ, పహాడీ షరీఫ్, సుల్తాన్ పూర్, కాషాన్ గుట్ట, గుర్రంగూడ, కమ్మగూడ, తిరుమల నగర్, నంది హిల్స్ రిజర్వాయర్లను సుదర్శన్ రెడ్డి గురువారం సందర్శించారు. అనంతరం సాహెబ్ నగర్ డివిజన్ ఆఫీసులను సందర్శించి అక్కడి ఫిల్లింగ్ స్టేషన్లో ట్యాంకర్ల వివరాలు తెలుసుకుని రికార్డులు పరిశీలించారు. ఎండీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్యాకేజీలో నిర్మిస్తున్న 33 రిజర్వాయర్లకు గానూ ఇప్పటికే 22 పూర్తయి అందుబాటులోకి వచ్చాయన్నారు. మిగిలిన 11 రిజర్వాయర్ల నిర్మాణ పనులు సైతం 90 శాతం పూర్తయినట్లు తెలిపారు. వాటి పనుల్ని త్వరితగతిన పూర్తి చేసి ఈ జూన్ వరకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఇందులో కొత్తగా 1522.27 కిలో మీటర్ల మేర కొత్త పైపు లైన్ వేస్తున్నామని..ఇదిదాదాపు పూర్తి కావచ్చినట్లు తెలిపారు. అలాగే ఇన్ లెట్, అవుట్ లెట్ పనులు పరిశీలించి త్వరగా



పూర్తి చేయాలన్నారు. రిజర్వాయర్ల ప్రాంగణాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం కోసం సుందరీకరణ పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ - 2 సుదర్శన్, సీజీఎం అమరేందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బడంగ్ పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు జిజ్ఞాస పోటీలో

రాష్ట్రస్థాయి బహుమతులు అందజేత

- ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాధిక

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు జిజ్ఞాసలో రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి పొందారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఎస్. రాధిక బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ఉన్నత విద్యా మం డలి, రాష్ట్ర ఉన్నత విద్యా కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహి ంచే రాష్ట్రస్థాయి అన్ని సబ్జెక్టులలో పోటీలు నిర్వహిస్తుందని, ప్రతి కళాశాల నుండి ఆరుగురు విద్యార్థులు ఒక టీంగా ఏర్పడి సంబంధిత సబ్జెక్టు అధ్యాపకుల పర్యవేక్షణలో ఆయా సబ్జెక్టులలో ఒక అంశాన్ని ఎన్నుకొని చక్కగా పరిశోధన జరిపి క్షేత్ర పర్యటన చేసి ఇంటర్వ్యూలు నిర్వహించి ఒక ప్రాజెక్టును తయారుచేసి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన ప్రాజెక్టులలో ప్రథమ ద్వితీ య తృతీయ బహుమతులు ఎంపిక చేస్తారని ఈ పోటీలలో గెలుపొం దిన ప్రతి సబ్జెక్టులోని విద్యార్థులకు ప్రథమ స్థాయి 30 వేల రూపాయలు ద్వితీయ స్థాయి 21, 000 తృతీయ స్థాయిలో 12 వేల రూపాయలు బహుమతిగా ఇస్తూ సర్టిఫికెట్ ప్రధానం చేయటం జరిగిందన్నారు.ఈ సంవత్సరంలో జరిగిన జిజ్ఞాస పోటీలలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీఏ విభాగం విద్యార్థులు ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కరీముల్లా సూపర్విజన్‌లో కల్యాణ లక్ష్మి అనే అంశాన్ని ఎన్నుకొని రాష్ట్ర స్థాయిలో



చక్కని ప్రదర్శనచేసి, ద్వితీయ స్థాయిలో నిలిచి, 21000వేల రూపాయలు సర్టిఫికెట్ను పొందడం జరిగిందన్నారు.హైదరాబాద్‌లోని సంస్కృతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఉన్నత విద్య కమిషనర్ బుర్ర వెంకటేశం చేతుల మీదుగా బహుమతిని అందుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో యాదగిరి జెడి, రాజేందర్ సింగ్ జెడి, డాక్టర్. బాల భాస్కర్ ఏజిఓ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ రాధిక, ప్రాజెక్టు సూపర్వైజర్ డాక్టర్ కరీముల్లా విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన బి. ఏ. విద్యా ర్థులు మంజూష, రాజేశ్వరి, నాగలక్ష్మి సానియా, సందీప్, శ్రీచందన విద్యార్థులకు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రాధిక మేడం, వైస్ ప్రిన్సిపాల్ బి.అనిల్‌కుమార్, తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చందోజ రావు, కాంట్రాక్ట్ లెక్చరర్స్, కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు అధ్యాపకేతర బృందం కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గంల నియోజకవర్గ పరిధిలోని వార్డ్-5 కాంగ్రెస్ నాయకులు విక్కీ సాయి ఆధ్వర్యంలో రైల్వే కాలనీ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గురువారం కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్‌వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో శంకర్, రాజయ్య, నాగరాజ్ , పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంతో ఏర్పడినట్టు కేంద్ర ప్రభుత్వంతో ఉద్యమం చేస్తేనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన నిధులని సకాలంలో వస్తాయని రాష్ట్ర ప్రజల కోసం పనిచేసే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని మన్నే గోవర్ధన్ రెడ్డి, విప్లవ్ కుమార్ ఇంటింటి పాదయాత్రలో పాల్గొని ప్రచారం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మారావు గౌడ్నీ మరి మెజార్టీతో గెలిపించాలని కోరారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

బీసీ మైనార్టీ, ఎస్సీ ఎస్టీల జీవితాలతో

ఆటలాడుతున్న బీజేపీ

- జి చెన్నయ్య

నవతెలంగాణ-బంజారాహిల్స్

దళితుల అభ్యున్నతికి సాధికారత కోసం గతంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో కృషి చేసిందని ప్రస్తుతం రాష్ట్రంతో పాటు దేశంలో అధి కారంలో ఉంటే దళిత బలహీన వర్గాలకు మరింత మేలు జరిగే అవకాశం ఉన్నదని అందుకే కాంగ్రెస్‌పార్టీకి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు మాల ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ జి చెన్నయ్య పేర్కొన్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మెన్లు బూర్గుల వెంకటేశ్వర్లు గోపోజు రమేష్ మన్నె శ్రీధర్‌రావులతో కలిసి చెన్నయ్య మాట్లాడారు.గతంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం తెచ్చి చట్టబద్ధత చేయడం ఆహార భద్రత చట్టం భూ పంపిణీ బ్యాంకుల జాతీయకరణ పబ్లిక్ రంగ సంస్థల ఏర్పాటు ఇలాంటి చట్టాల ద్వారా దళిత గిరిజన బలహీన వర్గాల బహుముఖ అభివృద్ధికి పాటుపడింది కాంగ్రెస్ పార్టీ అని చెన్నయ్య తెలిపారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ కేవలం కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ వారికి దేశ సంపదను దోచిపెడుతుందని దేశంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చివేసి ఎస్సీ, ఎస్టీ బీసీల రిజర్వేషన్లు తొలగించే ప్రమాదం ఉందని, అంబేద్కర్ వాదులను అణిచివేయడానికి



బీజేపీ తెలంగాణలో కంటోన్మెంట్ అసెంబ్లీతో సహా మూడు పార్లమెంటు రిజర్వ్ స్థానాలలో ఒక్కటి కూడా మాలలకు కేటాయించలేదని ఆయన పేర్కొన్నారు దళిత బహుజనులు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థు లను గెలిపించాలని అభివృద్ధి నిరోధకులైన బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించాలని చెన్నయ్య దళిత బహుజనులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాల ప్రజాసంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు గోపోజు రమేష్ మన్నె శ్రీదర్ రావు, మాల మహానాడు గ్రేటర్ అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్ మాల మహానాడు నాయకులు కనకం ఎల్లస్వామి, చేపూరి శంకర్,కమల్ కుమార్, ఒగ్గు అనిల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

ఈటల రాజేందర్ గెలుపు కోసం ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-ఓయూ

ఎన్నికల ప్రచారంలో భాగంగా భారతీయ భారతీయ జనతా పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని హబ్సిగూడ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు కక్కిరేణి హరిష్, కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డితో కలిసి డివిజన్లోని సాయిచిత్ర నగర్ రవీంద్ర నగర్‌లో ఈ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాల నీలోని ప్రతి ఇంటికి తిరుగుతూ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ కమలం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ కమలం పువ్వు గుర్తుపై వేస్తామని రాజేందర్‌ని, నరేంద్ర మోడీని గెలిపిస్తామని తెలిపారు. సీనియర్ నాయకులు తిందేరు హనుమం తరావు, సంజయ్ పటేల్,అన్నం రాఘవరెడ్డి, న్యాలకొండ సుమన్ రావు, గడ్డం సాయి కిరణ్ ,డివిజన్ ప్రధాన కార్యదర్శులు చెల్లోజు ఎల్లాచారి, చింతకింది ప్రవీణ్,రవీందర్‌రెడ్డి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- నేటి నుంచి 8 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్
- అబిడ్స్ ఆల్ సెయింట్స్ హై స్కూల్‌లో ఏర్పాట్లు పరిశీలన :
- పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

నేటి నంచి ఈనెల 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ హక్కును ఎన్నికల డ్యూటీలో ఉన్న ఉద్యోగులందరూ వినియోగించుకోవాలని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ మేరకు గురువారం రాత్రి కలెక్టర్ అబిడ్స్ లోని ఆల్ సెయింట్స్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫెసి



లిటేషన్ సెంటర్‌లో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకునే వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తాగునీటి సౌకర్యం, టెంట్, ఎయిర్ కూలర్లు, మజ్జిగ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వెంకటాచారి, ఆర్డీవో కె. మహిపాల్ రెడ్డి, నోడల్ అధికారి రమేష్, ఏఆర్వోలు ప్రేమ్ కుమార్, జయమ్మ, చంద్రశేఖర్, జయశ్రీ, నిహారిక తదితరులు పాల్గొన్నారు.



సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు యువ నాయకులు ప్రవీణ్ , రాజ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ముషీరాబాద్

బంగారం, వెండితో ఉడాయించిన నేపాలి దంపతులు

నవతెలంగాణ-బేగంపేట్

యజమాని ఊరు వెళ్లడంతో ఓ నేపాలి దంపతులు ఇంట్లోని విలు వైన బంగారు, వెండి తదితర వస్తువులతో ఉడాయించారు. రాంగోపాల్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 1వ తేదీ జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం పీజీరోడ్లో ప్రకాష్ రాంకా నివాసం ఉంటూ జూవెలరీ షాపు నిర్వహి స్తుంటారు. గత రెండు నెలల క్రితం వీరి ఇంట్లో పనిచేసే నేపాలీలు పని వదలివేసి వెళ్లిపోతుండంతో వారికి తెలిసిన ఇద్దరు దంపతులను పనిలోకి కుదుర్చుకున్నారు. భర్త వాచ్మెన్గా పనిచేస్తుండగా భార్య ఇంట్లో పనిచేస్తుంది. తెలిసిన వారే అనే ఉద్దేశ్యంతో వారికి సంబంధించిన వివ రాలు యజమానులు తీసుకోలేదు. గత నెల 24వ తేదీన కుమారుడు తప్పా కుటుంబ సభ్యులు మొత్తం శుభకార్యానికి ఊరు వెళ్లగా రెండు రోజుల క్రితం కుమారుడు సైతం వెళ్లిపోయాడు. అయితే ఇంట్లో ఇద్దరు నేపాలి దంపతులతో పాటు వంట పనిచేసే వ్యక్తి మాత్రమే ఉన్నాడు. గత నెల 30వ తేదీన వంట మనిషికి మద్యం సేవించి పూర్తిగా మత్తులోకి దింపిన తర్వాత ఇంటి తాళాలు పగుల గొట్టి 15 తులాల బంగారు ఆబరణాలతో పాటు మరికొన్ని వెండి ఆబరణాలు, విలువైన వస్తువులతో ఉడాయించారు. తెల్లవారిన తర్వాత వంట మనిషి విషయాన్ని యజమానికి తెలియచేయడంతో వారి కుమార్తె మనీషా రాంగోపాల్పేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. విలువైన బంగారు ఆబరణాలన్నీ లాకర్లో పెట్టి కేవలం వాడుకునే వాటిని మాత్రమే ఇంట్లో పెట్టుకో వడంతో అవి మాత్రమే పోయాయి. వెంటనే రాంగోపాల్ పేట్ పోలీ సులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.



జీపీఎఫ్, ఇతర బకాయిలు ఇప్పించండి

- డాక్టర్ ముజీబ్‌కి వివిధ శాఖల ఉద్యోగుల విజ్ఞప్తి



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలో పనిచేస్తున్న వివిధ శాఖ ఉద్యోగులు గురువారం నాంపల్లి గృహకల్ప కార్యాలయంలో టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్)ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు సుమారు పది నెలలుగా పాసై పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్, మెడికల్ రీయంబర్స్‌మెంట్ బకాయిలు, సరెండర్ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ విడుదల చేయటం లేదని ఆయన దృష్టికి తెచ్చారు. మే, జూన్ నెలలో పిల్లల పుస్తకాలు, స్కూల్ డ్రెస్సు లు, కాలేజ్ అడ్మిషన్లు, ఇతర అత్యవసర పనులకు డబ్బు అవసరమైనందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. టీఎన్జీఎస్ యూనియన్‌కు ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉందని, ఉద్యోగులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, సమస్యలు వెంటనే పరిష్కారమవుతాయని వారికి డాక్టర్ ముజీబ్ తెలియజేశారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- మే 3నుండి 8 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

మే3 మంది 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ హక్కును ఎలక్షన్స్ డ్యూటీలో ఉన్న ఉద్యోగులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం రాత్రి ఆయన ఆబిడ్స్ లోని ఆల్ సెయింట్స్ హై స్కూల్ లో ఏర్పాటుచేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మే 3 నుండి మే 8 వరకు నిర్వహించు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ఉద్యోగులంద రూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఆర్ఓ వెంకటాచారి, ఆర్‌డిఓ కే .మహిపాల్ రెడ్డి,నోడల్ అధికారి రమేష్, ఏఆర్వోలు ప్రేమ్ కుమార్, జయమ్మ చంద్రశేఖర్, జయశ్రీ, నిహారిక తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యలో విప్లవాత్మక మార్పు

- 'ఇంప్రూవ్ 10ఎక్స్' ప్లాట్‌ఫారమ్ ప్రారంభం
- ఎంఓయూ చేసుకున్న ఇఎస్‌సీఐ, జీఎన్ఐటీఎస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇఎస్‌సీఐ, జీఎన్ఐటీఎస్ సంస్థల ఒప్పంద్దంతో ఇంజనీరింగ్ విద్యలో విప్లవాత్మక మార్పులకు దోహదపడుతోందని ఎస్‌సీఐ డైరెక్టర్ డాక్టర్ జీ రామేశ్వర్‌రావు తెలిపారు. ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఇఎస్‌సీఐ), జీ. నారాయణమ్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (జీఎన్ఐటీఎస్) ఇంజనీరింగ్ విద్య మరియు నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడంలో సహకారాన్ని పెంపొందించడానికి అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకం చేశాయి. ఈ మైలురాయి ఒప్పందంతో పాటు, అధునాతన నైపుణ్యాలు, పరిజ్ఞానంతో వర్ధమాన ఇంజనీర్లను శక్తివంతం చేసే లక్ష్యంతో 'ఇంప్రూవ్ 10ఎక్స్" అనే కొత్త ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ను ప్రారంభించారు. గురువారం గచ్చిబౌలీలోని ఎస్‌సీఐలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్‌సీఐ డైరెక్టర్ డాక్టర్ జీ రామేశ్వర్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జీఎస్ఐటీఎస్ వైస్‌చైర్మెన్ శ్రీవిద్యారెడ్డి గౌరవ అతిథిగా పాల్గొనగా, ఆసంస్థ డైరెక్టర్ అటల్ ఇంక్యుబేషన్, ప్రిన్సిపాల్ డాక్టర్ సీతా మామ్‌తో పాటు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రామేశ్వర్‌రావు మాట్లాడుతూ ఇఎస్‌సీఐ, జీఎస్ఐటీఎస్ మధ్య ఓప్పంద చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధి చెందుతున్న ఇంజనీరింగ్ పరిశ్రమల అవసరాలను పరిష్కరించే దిశగా ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంన్నారు. రెండు సంస్థల ఒప్పద్దంతో పరిశోధన కార్యక్రమాలు, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ మరింత అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. కోర్సులలో నైపుణ్యం పెరుగుతుందన్నారు. 'ఇంప్రూవ్ 10ఎక్స్' ప్లాట్‌ఫారమ్ ప్రారంభంతో ఔత్సాహిక ఇంజనీర్ల అవసరాలకు అనుగుణంగా సమగ్ర అభ్యాసం లభిస్తుందన్నారు. పోటీతత్వ ఇంజనీరింగ్ ల్యాండ్‌స్కేప్‌లో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలు జ్ఞానంతో విద్యార్థులను సన్నద్ధం చేయడం మే 'ఇంప్రూవ్10ఎక్' లక్ష్యమన్నారు.

అవసరమైతే ట్యాంకర్లు, ఫిల్లింగ్ స్టేషన్ల పాయింట్ల పెంపు



- గతనెల 2,37,570 ట్యాంకర్ ట్రిప్పులతో సరఫరా
- ట్యాంకర్ మేనేజ్ మెంట్‌పై ఎండీ సమీక్ష

నవతెలంగాణ-సిటీబ్యూరో

ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా పెంచాలని ఎండీ సుదర్శన్ రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ట్యాంకర్ మేనేజ్ మెంట్‌పై గురువారం ఆయన జలమండలి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎండీ మాట్లాడుతూ మే నెలలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున. ట్యాంకర్ బుకింగ్ కూడా పెరిగే అవకాశముందని, అందుకు అనుగుణంగా ట్యాంకర్ల సంఖ్య, ఫిల్లింగ్ స్టేషన్లు, ఫిల్లింగ్ పాయింట్లను పెంచుకోవాలని సూచించారు. ట్యాంకర్ డెలివరీ సమయాన్ని సాధ్యమైనంత తగ్గించాలని సూచించారు. అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రత్యేక ప్రణాళికల ద్వారా వినియోగదారులకు త్వరగా ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయవచ్చన్నారు. ఏప్రిల్ నెలలో మొత్తం 2,37,570 ట్యాంకర్ ట్రిప్పులను డెలివరీ చేశామన్నారు. కాగా ఏప్రిల్ 1వ తేదీ నాటికి 613 ట్యాంకర్లు ఉండగా ప్రస్తుతం 840 వరకు పెంచుకున్నట్లు తెలిపారు. మరిన్ని ట్యాంకర్లు సమకూర్చుకుంటామని వివరించారు. నగరంలో జలమండలి ఏర్పాటు చేసిన చలివేంద్రాలపైనా ఆరా తీశారు. వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఈ సమీక్షలో డైరెక్టర్ ఆపరేషన్స్-1, అజ్మీరా కృష్ణ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, డైరెక్టర్ ఆపరేషన్స్-2 స్వామి, సీజీఎంలు, జీఎంలు పాల్గొన్నారు.

రూ.9 లక్షల నగదు పట్టివేత



- రైల్వే పోలీస్ ఇన్‌స్పెక్టర్ బి.ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

నాంపల్లి రైల్వే స్టేషన్ లో పరిధిలో రూ.9 లక్షలు నగదు నాంపల్లి ప్రభుత్వ రైల్వే పోలీసులు పట్టుకున్నారు. ఇన్‌స్పెక్టర్ బి.ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో నాంపల్లి రైల్వే స్టేషన్‌లో ఆర్పీఎఫ్ పోలీసులు ప్రయాణికుల బ్యాగులను తనిఖీలు చేపట్టమన్నారు. ఈ తనిఖీల్లో ప్లాట్ ఫార్మ్ నెంబర్ 4లో బాపట్ల జిల్లా చీరాలకు చెందిన బాలకృష్ణ అనే వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో ఆయన బ్యాగ్ ను తనిఖీ చేశామన్నారు. ఆ బ్యాగులో రూ.9 లక్షల నగదు లభ్యం కావడంతో నగదుకు సంబంధించిన డాక్యుమెంట్స్ లేకపోవడంతో నగదును సీజ్ చేశామన్నారు. వ్యాపార లావాదేవీల నిమిత్తం నగదును చెన్నై ఎక్స్ ప్రెస్‌లో బాపట్లకు తీసుకెళ్తున్నట్లు బాలకృష్ణ తెలిపారని చెప్పారు. సీజ్ చేసిన నగదును సికింద్రాబాద్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారికి అప్పచెప్పామన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే పోలీసులు జి.సాయికుమార్, హెచ్ సి వి శ్రీనివాస్, కే మురళీకృష్ణ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

మా కుటుంబానికి రక్షణ కల్పించాలి

- బాధితులు సౌభాగ్యవతి, పుల్లూరి వెంకట రాజేశ్వరరావు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఎలాంటి హక్కులు, పత్రాలు లేకుండా తమకు చెందిన నివాస స్థలంతో పాటు గ్రామంలోని వ్యవసాయ భూమిని సైతం కాజేయడానికి ప్రయత్నిస్తూ తమ కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్న వ్యక్తుల నుండి తెలంగాణ రాష్ట్ర డీజీపీ, సీఎం ఎ.రేవంత్ రెడ్డి తమకు రక్షణ కల్పించాలని బాధితులు ప్రముఖ తెలంగాణ సాయుధ పోరాట యోధులు స్వర్గీయ పుల్లూరి నారాయణరావు సతీమణి సౌభాగ్యవతి, ఆమె కుమారులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు, పుల్లూరి శ్రీనివాసరావు, మనవడు సంకీర్త్ విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాద్, హిమాయత్‌నగర్ లోని తమ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా, జూలపల్లి మండలం, వడ్కాపూర్ గ్రామంలోని తన భర్త నారాయణరావు తండ్రి పుల్లూరి తిరుమలరావు 1976 నవంబర్ లో తన ముగ్గురు కుమారులకు 27 గుంటల స్థలాన్ని 9 గుంటల చొప్పున పంచగా నారాయణ రావుకు నివాస గృహం, ఇంటి నంబర్‌తో మొత్తం 9 గుంటలు అందరి సమక్షంలో రాతపూర్వకంగా వడ్కాపూర్ లోని ఇంటి నంబర్ 8-56 నారాయణరావుకు పంపకాలు జరిగినట్లు ఆ కాగితాలు కూడా ఉన్నాయని సౌభాగ్యవతి చెప్పారు. తాజాగా తమ భాగస్వామ్యంలో ఎలాంటి సంబంధం లేని పూల్లూరి ప్రదీప్ రావు, జూలపల్లిలో ఓ పత్రిక విలేఖరిగా చలామణి అవుతున్న కస్నం చంద్రమౌళిలు ఒక రుజువు లేకుండా ఇంటి స్థలామే కాకుండా సుమారు 5 ఎకరాల వ్యవసాయ భూమిని వదులుకోవాలని సాక్షాత్తు జూలపల్లి పోలీసుల ఎదుటే విలేకరి కస్నం చంద్రమౌళి, పుల్లూరి ప్రదీప్ రావులు బెదిరింపులకు దిగారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమను బెదిరించడమే కాకుండా రూ.30 లక్షల మొత్తాన్ని ఇస్తే ఆ తర్వాత మాట్లాడుకుందాం అంటూ తమను హెచ్చరించారని వాపోయారు. పోలీసులు సైతం వారిని సరైన రుజువులు అడగకుండా తమను చులకన భావంతో చూస్తూ వారికే వత్తాసు పలికారని దుఃఖ పర్యంతమయ్యారు. పుల్లూరి ప్రదీప్ రావు, విలేకరిగా చెప్పుకుంటున్న కస్నం చంద్రమౌళిల ఆగ డాలు, భూకబ్జాలపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ జరిపించి, తమకు న్యాయం చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పుల్లూరి ప్రదీప్ రావు, కస్నం చంద్రమౌళిల నుంచి తమ కుమారులు, మనవళ్లకు ప్రాణ హాని ఉందని కావున వారి నుండి రక్షణ కల్పించాలని ప్రభుత్వం, పోలీస్ ఉన్నతాధికారులకు ఆమె విజ్ఞప్తి చేశారు.

బీజేపీ ప్రభుత్వం దేశాన్ని అప్పుల్లో ముంచింది



- విముక్త చిరుతల కచ్చి పార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ తోల్ తిరుమవళవన్

నవతెలంగాణ-ముషీరాబాద్

నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని అప్పుల్లో ముంచిందని విముక్త చిరుతల కచ్చి పార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ తోల్ తిరుమవళవన్ అన్నారు. బీజేపీకి సంపూర్ణంగా బీఆర్ఎస్ పార్టీ లొంగిపోయిందని, రాజ్యాంగాన్ని మార్చేస్తామన్న బీజేపీ మాటలను కెసిఆర్ పలికారని గుర్తు చేశారు. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విముక్త చిరుతల కచ్చి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలకర శ్రీనివాస్ అధ్యక్షతన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డాక్టర్ తోల్ తిరుమవళవన్ హాజరై మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని అప్పుల్లో ముంచిందని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎంపికైన ప్రభుత్వాలను కూల్చి వేస్తున్నారని విమర్శించారు.రాష్ట్ర అధ్యక్షులు జిలకర శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇథనాల్ కంపెనీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన చట్టాన్ని సవరించి కృష్ణ గోదావరి నదుల మీద తెలంగాణ ఆంధ్ర ప్రజల హక్కులను పునరుద్ధరించాలని కోరారు. తెలంగాణలోని భూములను దక్షిణాది యేతరులు కొనకుండా చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు మచ్చ దేవేందర్, మంచింటి ఆంజనేయులు, తెలంగాణ శ్యామ్, దానబోయిన రవి, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గురుచరణ్ సింగ్ మృతి విచారకరం



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ ఉద్యమకారుడు సీనియర్ నాయకుడు గురుచరణ్ సింగ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారని ఆయన మృతి ఉద్యమ లోకానికి తీరని లోటని మాజీ కార్పొరేటర్ వి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అడిక్‌మెట్ డివిజన్‌లోని అతని నివాసంలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మాజీ హెూంమంత్రి నరసింహారెడ్డికి ఉద్యమంలో మద్దతుగా నిలిచి తెలంగాణ ఆందోళనలో చాలా చురుకుగా పాల్గొన్నారు. ట్రేడ్ యూనియన్ వాది అని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీని యర్ నాయకులు నేత శ్రీనివాస్, రేషం మల్లేష్, కలువ గోపి, ఎర్రం శేఖర్, సిరి గిరి శ్యామ్, ముదిగొండ మురళి, జావేద్ ఖాన్, గుర్మీత్ సింగ్, బిక్షపతి, అస్లాం భాయ్, బొట్టు సినన్న, రజనీకాంత్ గౌడ్, వీరారెడ్డి, జంగం గౌడ్, సత్య నారాయణ, అరుణ్, వెంకటేష్, రింకూ సింగ్ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సంపూర్ణ మద్దతు

- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు బి.మహేష్ బాబు



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్రంలో త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు బి.మహేష్ బాబు ప్రకటించారు. ఈ మేరకు గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ పార్టీ అధికారం లోకి వచ్చిన గత 10 ఏళ్లలో దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతుందని విమర్శించారు. జేఎన్‌యూ లాంటి విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లను అర్బన్ నక్సలైట్ల పేరుతో అణిచివేస్తున్నారని, హక్కుల కోసం పోరాడుతున్న దళిత విద్యార్థులు రోహిత్ వేముల లాంటి మేధావులను ఆత్మ హత్యలకు పురిగొల్పుతోందని ఆరోపించారు.బీజేపీ రాను న్న ఎన్నికల్లో 400 సీట్లకు పైగా సాధిస్తే రాజ్యాంగాన్ని మార్చి దాని స్థానంలో మనుస్మృతిని తీసుకొస్తామని బహిరంగంగా బీజేపీ ఎంపీలే ప్రకటిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల మధ్య మతం పేరుతో బీజేపీ విద్వేషాన్ని నింపుతుందని, ఈ తరుణంలో దేశాన్ని రక్షించేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు.రానున్న ఎన్నికల్లో 'రాజ్యాంగాన్ని రక్షించండి దేశాన్ని రక్షించండి' అనే నినాదంతో తమ పార్టీ ముందుకెళ్తుందన్నారు. ఈ ఎన్నికల్లో మతతత్వ బీజేపీని, అవినీతి కుటుంబ పార్టీలైన బీఆర్ఎస్ పార్టీలను ఓడించి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఫ్రంట్ చైర్మెన్ సనావుల్లాఖాన్, మాల మహానాడు అధ్యక్షులు వడాల భాస్కర్, ఓయూ జేఏసీ అధ్యక్షులు లింగస్వామి, నాయకులు సిఎల్.బాలకృష్ణ, దుర్గ ప్రసాద్, సలీం బాషా తదితరులు పాల్గొన్నారు.

సీఎంపై మోత్కుపల్లి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

- కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్ కుమార్ యాదవ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

కాంగ్రెస్ వాడినని చెప్పుకుంటూ బీజేపీ పార్టీకి మద్దతు ఇస్తున్న మందకృష్ణతో కలిసి మాదిగలకు టికెట్ల కేటాయింపులో కాంగ్రెస్ అన్యాయం చేసిందని పార్టీకి వెన్నుపోటు పొడిచే చర్యలకు పాల్పడుతున్న సీనియర్ నాయకులు మోత్కుపల్లి నరసింహులు దుశ్చర్యలను తాను ఖండిస్తున్నానని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్ కుమార్ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం ఎ.రేవంత్ రెడ్డి పట్ల అవాకులు చవాకులు పేల్చుతున్న మోత్కుపల్లి నర్సింహులు, తన మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీనియర్ నాయకులుగా మోత్కుపల్లిని గౌరవిస్తున్నామని, కానీ తన మాటలే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నష్టం చేయనున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో మాదిగలకు సముచిత స్థానాన్ని కల్పించిన పార్టీ, లోక్‌సభ ఎన్నికల్లో జరుగుతున్న హెూరా హెూరీ పోరులో గెలుపు గుర్రాలకే అధిష్టానం టికెట్లు ఇచ్చిన విషయాన్ని తెలుసుకోవాలని చెప్పారు. పార్టీలో చేరిన ఐదు నెలలకే తను అనుకున్న కోరిక నెరవేరనందుకు మాదిగ జాతికే అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేయడం చేతగాని తనమవుతుందని ప్రకటించారు. మాదిగ జాతిలోని ఉపకులానికి చెందిన కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకు వరంగల్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కేటాయించడం ఏ విధంగా అన్యాయమవుతుందని ప్రశ్నించారు. ఈ నెల 4న బీసీలు, మందకృష్ణ మాదిగతో కలిసి నగరంలో చేపడతానన్న దీక్ష, ధర్నాలను మానుకోవాలని విజ్ఞప్తి చేశారు.లేకుంటే బేషరతుగా పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరి మందకృష్ణతో కలిసి ఆ పార్టీ కోసమైనా పని చేయాలని చెప్పారు.అంతేగాని కాంగ్రెస్ పార్టీ నాయకుడిని అని చెప్పుకుంటూ పార్టీకి నష్టం జరిగే పనులు చేస్తామంటే కాంగ్రెస్ పార్టీ వాదులుగా తాము సహించమని విక్రమ్ కుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసిన టౌన్‌ప్లానింగ్ అధికారులు



నవతెలంగాణ-మెహిదీపట్నం

సరియైన అనుమతులు లేకుండా భవనం పై అక్రమంగా నిర్మించిన 4,5వ అంతస్తులను ఖైరతాబాద్ జీహెచ్ఎంసీ 12వ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. ఎసి గార్డ్స్ మహావీర్ ఆస్పత్రి వెనుక జీ ప్లస్ 3కీ అనుమతి తీసుకొని దానిపైన నాలుగు, ఐదు అంతస్తులను, పెంట్ హౌస్‌ను భవన నిర్మాణాన్ని అక్రమంగా నిర్మించారు. దీనిపై ఫిర్యాదును అందుకున్న టౌన్ ప్లానింగ్ ఏసీపీ కృష్ణమూర్తి, సెక్షన్ ఆఫీసర్ నర్సింగరావు చర్యలు తీసుకొని అక్రమంగా నిర్మించిన అంతస్తులను పెంట్ హౌస్‌ను కూల్చివేశారు. ఈ సందర్భంగా సెక్షన్ ఆఫీసర్ నర్సింగ రావు మాట్లాడుతూ భవన నిర్మాణదారులు జీహెచ్ఎంసీ నుండి సరైన అనుమతులు తీసుకున్న తర్వాతనే భవన నిర్మాణాలను ప్రారంభించాలని సూచించారు. అలాగే భవనాలను తీసుకున్న అనుమతుల ప్రకారమే నిర్మించాలని ఆయన తెలిపారు. అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ నిర్మాణాలను ఉపేక్షించబోమని వాటిని కూల్చివేస్తామని ఆయన స్పష్టం చేశారు.

ఎంజీబీఎస్ ఆటో స్టాండ్‌లో మేడే వేడుకలు



నవతెలంగాణ-ధూల్ పేట్

ఎంజీబీఎస్ ఆటో స్టాండ్ లో సీఐటీయు ఆటో డ్రైవర్ స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సీఐటీయు సౌత్ జిల్లా నాయకులు పి నాగేశ్వర్ పాల్గొని జెండా ఆవిష్కరించారు. కార్మికుల, ఆటో కార్మికుల సమస్యలపై మాట్లాడారు. స్థానిక యూనియన్ నాయకులు జాను, శివ, కృష్ణ, రాజు, రవికన్న, తదితరులు పాల్గొన్నారు.

వందే భారత్ దర్శకునికి దాసరి ప్రతిభ అవార్డు



నవతెలంగాణ-అంబర్‌పేట

సామాజిక, జాతీయతా అంశాలను ప్రాతిపదికగా తీసుకొని నిర్మించిన "వందే భారత్ సేవ్ ఇండియా" అనే దేశభక్తి మూవీని నిర్మించిన కళారత్న మల్లం రమేష్‌కు దాసరి ప్రతిభా పురస్కారం లభించింది. అంబర్ పేట ప్రాంతానికి చెందిన మల్లం రమేష్ తనే స్వయంగా రాసి దర్శకత్వం వహించారు. ఎలాంటి అశ్లీలత లేకుండా నిర్మించారు. సీనియర్ దర్శకనిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీ దర్శక విభాగంలో రజాకార్ చిత్ర దర్శకుడు యాసా సత్య నారాయణను, వందే భారత్ దర్శకుడు మల్లం రమేష్‌ను ఎంపిక చేసింది. ప్రముఖ నటులు సుమన్, మాదాల రవి, ఫిల్మ్ ఛాంబర్ నేత దామోదర ప్రసాద్ ద్వారా మే 1వ తేదీ రాత్రి ప్రసాద్ ల్యాబ్స్‌లో ఈ అవార్డ్‌ను అందుకున్నారు. ప్రముఖ మిమిక్రీ కళాకారునిగా, రచయితగా రమేష్ సుపరిచితులే. తాజాగా సందేశాత్మక చిత్రాన్ని నిర్మించి ప్రశంసలతో పాటు అవార్డ్ కూడా పొందటం అభినందనీయం.

రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీ కొని వ్యక్తి మృతి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గుర్తుతెలియని రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన నాంపల్లి ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల నెక్లెస్ రోడ్, ఖైరతాబాద్ మధ్య ఓ వ్యక్తి గురువారం ఉదయం రైలు పట్టాలు దాటుతుండగా గుర్తుతెలియని రైలు ఢీకొని తీవ్ర గాయాలై వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని వయస్సు (25-30) ఉంటాయన్నారు. అతని శరీరంపై బ్లూ కలర్ నైట్ పాయింట్, బూడిద రంగు స్వెటర్ గ్రౌండ్ నెక్, బ్రౌన్ కలర్ చెప్పులు ఉన్నట్లు చెప్పారు. అతడు ముస్లిం వ్యక్తిగా గుర్తించారు. మిగతా వివరాల కోసం ఫోన్ నెం.04023202238, 8712658580 ను సంప్రదించవచ్చని చెప్పారు.

కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న మోడీ

- సీపీఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ
- పేదలకు ఏ కష్టమొచ్చినా అండగా నిలబడేది ఎర్రజెండా మాత్రమే
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సంఘటిత, అసంఘటిత కార్మికులు హైదరాబాద్‌లో భారీ ప్రదర్శన నిర్వహించారు. హైదరాబాద్ హిమాయత్ నగర్‌లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయం ఎస్.సత్యనారాయణరెడ్డి భవన్ నుంచి నారాయణ గూడ చౌరస్తా, అక్కడి నుంచి తిరిగి ఏఐటీయూసీ కార్యాలయం వరకు కార్మికులు ఎర్రజెండాలను చేతబూని కదం తొక్కారు. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కె.నారాయణ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డికి నోటీసులు ఇచ్చారని, ఆయనను అరెస్ట్ చేస్తే రేవంత్‌రెడ్డి ప్రతిష్ట పెరిగి, మోడీ ప్రతిష్ట దిగజారు తుందన్నారు. కార్మిక సమస్యలు పరిష్కారం కావాలంటే మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ, సయ్యద్ అజీజ్ పాషా మాట్లాడుతూ మహిళల మంగళసూత్రం గురించి మాట్లాడుతున్న మోడీ.. పేదలు బంగారు మంగళసూత్రాలను ధరించకుండా ఉండే పరిస్థితికి తీసుకొచ్చారని, ఒక్కసారిగా బంగారం ధరలు రూ.75 వేలు మించిందని విమర్శించారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ఓడించి, 'ఇండియా' కూటమిని గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రజలు, కార్మికులు వారి ఆగ్రహాన్ని, నిరసనలను ఎన్నికల సమయంలో 'ఓటు' హక్కు రూపంలో వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. అనేక పోరాటాల్లో ముందుంటున్నామని, అయితే రాజకీయ పోరాటంలో వెనుకబడి పోతున్నామని, పేద వర్గాల పక్షాన నిలబడే ఎర్ర జెండా వైపు ప్రజలు నిలబడాలని సూచించారు. పేదలకు ఏ కష్టమొచ్చినా అండగా నిలబడేది ఎర్ర జెండా మాత్రమేనని, చివరకు రామా రావు, కృష్ణ నటించిన సినిమాల్లో కూడా వారు ఎర్రజెండాలనే చూపుతారని గుర్తు చేశారు. కార్మికులను కార్మికులే పాలించుకునే రోజులు రావాలన్నారు. ఏం చేసినా చివరకు న్యాయం, ధర్మం గెలుస్తుందని, అలాగే చివరకు కమ్యూనిస్టులు, కార్మికులే విజయం సాధిస్తారని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ అనుబంధ సంఘాలలో సభ్యత్వం ఉన్నంత మాత్రాన భయపడేదే లేదని, కమ్యూనిస్టు గుండెల్లో భయం ఉండకూడదని సూచించారు. ఫినిక్స్ ప్రతిరూపమే కమ్యూనిస్టు పార్టీ అన్నారు. పట్టణాల్లో రూ.31 వేలు దాటితే, గ్రామీణ ప్రాంతాల్లో రూ.25 వేల ఆదాయం దాటితే పేదరికం లేనట్లుగా ప్రధాని మోడీ భావిస్తున్నారని, ఈ లెక్కల ఆధారంగానే పేదరికం తగ్గిందని చెబుతున్నారన్నారు. ఈ సభలో ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి ఆహ్వానించగా, కార్యనిర్వాహక అధ్యక్షులు పి.వెంకటయ్య సభాధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి.నరసింహ, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శులు ఏం.నరసింహ, బి.వెంకటేశం, ఉపాధ్యక్షులు పి.ప్రేమ్ పావని, నండూరి కరుణ కుమారి, భవన నిర్మాణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు, తెలంగాణ ప్రజానాట్య మండలి అధ్యక్షులు కె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సబ్బండ తెలుగు దినపత్రిక
15
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం | మే 03, 2024 | www.navatelangana.com

అర్చి బిషప్‌ను కలిసిన పద్మారావుగౌడ్



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, శాసనసభ్యుడు తీగుల్ల పద్మారావు గౌడ్ హైదరాబాద్ అర్చి బిషప్ కార్డినల్‌పూల ఆంథోనీని కలుసుకొని ఆయన దీవెనలు అందుకున్నారు. గురువారం సికింద్రాబాద్ లోని బిషప్ హౌస్‌కు చేరుకొని కార్డినల్ పూల అంథోనితో పద్మారావుగౌడ్ మర్యా దపూర్వకంగా సమావేశమయ్యారు. మాజీ ఛైర్మన్ మేడే రాజీవ్ సాగర్ తో పాటు క్యాథలిక్ అసోసియేషన్ అఫ్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి లియో లెవీస్, సీనియర్ నేతలు జూడ్ రవి, లియోనార్డ్ మెర్జర్, జితేష్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

హబీబా సుల్తానా ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

పార్లమెంట్ ఎన్నికల సందర్భం గా సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్ద తుగా, గురువారం బోరబండ డివి జన్ కార్పొరేటర్ అండ్ మాజీ డిప్యూ టీ మేయర్, మొహమ్మద్ బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తానా ఎస్.అర్.అర్ పురం సైట్-2 కాలనీలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై మే13న ఓటు వేయవలసిందిగా కోరుతూ, రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందని అదేవిధంగా రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీలను మరి కొద్ది రోజులలోనే అమలు అవుతాయని ప్రచారం నిర్వహించారు.

నవజాత శిశు మరణాలు తగ్గించాలి

- ప్రతి వెయ్యి జననాలకు ఇరవై మరణాలు
- విరించి ఆస్పత్రి డాక్టర్ వన్నాల రాజు



నవతెలంగాణ-బంజారాహిల్స్

నవజాత శిశు మరణాలను తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రపంచ వ్యాప్తంగా మానవ మనుగడ ప్రశ్నార్థకం కానుందని విరించి ఆస్పత్రి సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ వన్నాల రాజు తెలిపారు. బుధవారం బంజారాహిల్స్ విరించి ఆస్పత్రిలో నర్సింగ్ సిబ్బంది కోసం నియోనాటల్ రిససిటేషన్‌పై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పుట్టిన వెంటనే ఆక్సిజన్ లేకపో వడం వల్ల (హైపోక్సిక్‌ఇస్కీమిక్‌ఎన్‌సెఫలోపతి-హెచ్‌ఐఈ) మెదడు దెబ్బతింటుందని, ఇది సాధారణం అయినప్పటికీ, నివారించవచ్చన్నారు. భారతదేశంలో ప్రస్తుతం నవ జాత శిశు మరణాల రేటు ప్రతి వెయ్యి జననాలకు సుమారు 20 మరణాలు ఉన్నాయన్నారు. హైపోక్సిక్ ఇస్కీమిక్ ఎన్సెఫలోపతి (హెచ్‌ఐఈ) వంటి పరిస్థితులు కారణంగా శిశువు పుట్టిన వెంటనే ఊపిరి పీల్చుకోలేక పోవటం వల్ల నియోనాటల్ మరణాలకు దోహదం చేస్తుందన్నారు. నవ జాత శిశువుల సంరక్షణకు నర్సింగ్ సిబ్బందికి జ్ఞానంతో పాటు సాంకేతికతను సమకూర్చాల్సి ఉందన్నారు. ఈ వర్క్‌షాప్ ద్వారా, నవ జాత శిశు మరణాలను తగ్గించడానికి పుట్టిన క్షణంలో అందించాల్సిన సంరక్షణ నాణ్యతను మెరుగుపరచడానికి జ్ఞానం, నైపుణ్యాలను వ్యాప్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ వర్క్‌షాప్ ద్వారా నర్సింగ్ సిబ్బంది లైఫ్ సేవింగ్ టెక్నిక్‌లను ప్రాక్టీస్ చేయాల్సి ఉందన్నారు.ఆరోగ్య సంరక్షణలో భాగంగా సిబ్బంది శిక్షణలో కొత్త ప్రమాణాలు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రోగుల ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడంలో విరించి ఆస్పత్రి నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఆస్పత్రి మెడికల్ ఎక్సలెన్స్, ఎడ్యుకేషనల్ సాధికారతలో అగ్రగామిగా ఉందన్నారు. ఈ వర్క్‌షాప్‌కు వివిధ ఆసుపత్రుల నుంచి యాభై మంది నర్సింగ్ నిపుణులు,డాక్టర్ పూర్ణ గుగ్గిలం,కిమ్స్ కడిల్స్,డాక్టర్ వద్ది వంశీ కృష్ణ,రెయిన్‌బో చిల్డ్రన్స్ ఆస్పత్రి తదితరులు పాల్గొన్నారు.

అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



- ఆల్ ఇండియా బ్యాక్ వర్డ్ పిపుల్ సునామీ పార్టీ జాతీయ అధ్యక్షులు భూపాల్‌గౌడ్

నవతెలంగాణ-బంజారాహిల్స్

అక్రమార్కులపై అధికారుల చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా బ్యాక్ వర్డ్ పిపుల్ సునామీ పార్టీ జాతీయ అధ్యక్షులు సిహెచ్. భూపాల్‌గౌడ్ అన్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్‌తో కలిసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కోసం కృషి చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. ఆ విధంగా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఓ ప్రముఖ దినపత్రిక యజమాని 1990 సంవత్సరం కాలంలో పేరుగాంచిన వ్యాపార వేత్త డి.,జనార్ధన్‌రెడ్డి, జాతీయ స్థాయిలో విదేశాల్లో తనపరతిని ఉపయోగించి ప్రజా సొమ్మును కొల్లగొట్టి దేశం విడిచి పారిపోయేనందుకు ప్రయత్నించిన వ్యక్తికి సహకరించి అతని ఆస్తిని అనుభవిస్తూ అనేక వ్యాపార కార్య కలాపాలతోపాటు మీడియా సంస్థలు ఏర్పాటు చేసి పేదల వ్యవసాయ భూమలను అక్రమంగా లాక్కుడన్నారు. సికింద్రాబాద్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఉంగరం గుర్తు ప్రజలందరూ ఓటు వేసి గెలిపిస్తే ఇలాంటి నేరస్తుల్ని జైలుకు పంపించి పేద ప్రజలకు వారి ఆస్తిని పంపిణీ చేస్తామని తెలిపారు.

బీజేపీకే 1969 ఉద్యమకారుల సమితి మద్దతు



నవతెలంగాణ-బంజారాహిల్స్

పార్లమెంటు ఎన్నికల్లో తాము బీజేపీకి మద్దతు ఇవ్వడమే కాకుండా సమీప పార్లమెంటు స్థానాల్లో కార్లతో ర్యాలీగా వెళ్లి ప్రచారం నిర్వ హించనున్నట్లు 1969 ఉద్యమకారుల సమితి ప్రకటించింది. 1969 ఉద్యమకారుల సమితి అధ్యక్షుడు మాజీ మంత్రి మేచినేని కిషన్ రావు, సెక్రటరీ జనరల్ దుశ్చర్ల సుదర్శన్ రావు, ఉద్యమకారుడు కె ప్రభాకర్,ముత్యాల యాదవ్‌లు గురువారం బంజారాహిల్స్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సెప్టెంబర్ 17న విమోచనా దినోత్సవంగా గుర్తిస్తూ గెజిట్ విడుదల చేసిందని, ఉద్యమకారులను గుర్తించేందుకు హైదరాబాదులో దాదాపు 100 ఎకరాల్లో స్మృతి వనాన్ని ఏర్పాటు చేసేందుకు అంగీకరించిందని స్పష్టం చేశారు. ఈ కారణంగానే తాము ఎన్నికల్లో సికింద్రాబాద్, హైదరాబాద్, మేడ్చల్ తదితర పార్లమెంటు ప్రాంతాల్లో ఉద్యమకా రులంతా ప్రచారానికి వెళ్లి బీజేపీకి మద్దతుగా నిలుస్తామన్నారు. అదే విధంగా 1969 తెలంగాణ ఉద్యమ కారులనను "తెలంగాణ రాష్ట్ర సాధకులు"గా గుర్తించి, వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వం చట్టబద్ధమైన కమిటీని వారికి ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులపై కేసులు కొట్టివేయాలని, మలిదశ ఉద్యమంలో బలిదానాలు చేసుకున్న ఉద్యమకారుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 3 ఎకరాల వ్యవసాయ భూమి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. 7వ తేదీ నుంచి 1969 ఉద్యమకారుల సంఖ్య ఆధ్వర్యంలో కార్లతో ర్యాలీ తీసి బీజేపీకి ఓటు వేయాలంటూ ప్రజల్లోకి వెళ్తామని స్పష్టం చేశారు.

స్టార్‌లో స్టార్ చికిత్స 'మిరాకిల్ ఆఫ్ లైఫ్'



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని స్టార్ ఆస్పత్రిలో నాన్-సిరోటిక్ పోర్టల్ హైపర్ టెన్షన్ (ఎన్‌సీపీహెచ్)తో బాధపడుతున్న 30 ఏండ్ల గర్భిణీకి స్టార్ ఆస్పత్రి క్లినిక్‌లో అరుదైన చికిత్స చేసి విజయవతం అయ్యారు. ఈ సందర్భంగా ఆస్పత్రి నిర్వాహకులు మాట్లాడుతూ 30 ఏండ్ల గర్భిణీ 17 వారాల గర్భధారణ సమయంలో వచ్చింది. ఆ సమయంలో, వైద్యులు ఆమెకు ఆర్‌సీఎస్‌తో గ్రేడ్ 3 వేరిస్‌లు, విస్తరించిన ప్లీహం తక్కువ ప్లేట్‌లెట్ కౌంట్ కేవలం 35 వేలు ఉన్నట్లు కనుగొన్న రెయిన్ బో ఆసుపత్రి వైద్యులు పరిక్షించి ప్రసవం కష్టమని చెప్పారు. అనంతరం స్టార్ ఆసు పత్రిని ఆశ్రయించిన వారిని మల్టీడిసిప్లినరీ వైద్య బృందం ఆమె పరిస్థితిని అంచనా వేసి, దానితో సంబంధం ఉన్న ప్రమాదాల గురించి చర్చించారు.ఆమె ఇది వరకు అధిక రక్తస్రావం, స్పాంటేనియస్ అబార్షన్ ప్రీమెచ్యూర్ డెలివరీ వంటి సంభావ్య సమస్యలను ఎదుర్కుందని తెలిపారు. నిపుణులు ఆమె ఆరోగ్య పరిస్థితిని నిశితంగా పరిశీలించి బీటా బ్లాకర్లను సూచించారు. చివరికి కాన్పుకు దగ్గర పడే సమయానికి ఆమెకు సిజేరియన్ కూడా జరిగింది. అధిక రక్తస్రావం నివారించడానికి, చికిత్స సమయంలో ఆ తర్వాత పరిస్థితులకీ అనుకూలంగా మార్గని ర్దేశం చేసేందుకు వైద్యులు థ్రోంబోలాస్టోగ్రఫీని ఉపయోగించారు. దీనివలన శాస్త్ర చికిత్స నుండి తల్లి బిడ్డ ఇద్దరూ మంచి ఆరోగ్య స్థితిలో బయ టపడ్డారన్నారు. ఈ వైరస్ కారణంగా వేరికల్ రక్తస్రావం, తల్లి పిండం ప్రతికూల ఫలితాలతో పాటు ఎన్‌సీపీహెచ్‌తో గర్భధారణ నిర్వహణకు బహుళ క్రమశిక్షణా విధానం అవసరమని కన్సల్టెంట్ హెపటాలజీ అండ్ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, పేర్కొన్నారు. స్టార్ ఆస్పత్రి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఫెసిలిటీలోని రెయిన్‌బో హాస్పిటల్స్‌లో ప్రసూతి గైనకాలజీలో సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్. హిమ బిందు ఆమె అనుభూతిని ఈ విధంగా తెలియజేశారు. తల్లి బిడ్డలు ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి

- కాంగ్రెస్‌లో భారీ చేరికలు
- జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, కార్మిక విభాగం అధ్యక్షులు మోతెశోభన్‌రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతెశ్రీలత, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, కార్మిక విభాగం అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి ఆధ్వర్యంలో తార్నాక డివిజన్, మాణికేశ్వర్ నగర్‌లో శ్రీరామ గండికోట సొసైటీ సభ్యులు దాదాపు 150మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ సమక్షంలో కండువాలు కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, దానం నాగేందర్ ఎంపీగా ఎన్నికైన వెంటనే స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని, ప్రభుత్వం నుండి వచ్చే ప్రతీ పథకం ద్వారా లబ్ది చేకూరెలా ప్రజలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ అదం సంతోష్ కుమార్, స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నివేదితకు ప్రజలంతా మద్దతు పలకాలి



- నివేదితకు భారీ మెజార్టీ ఖాయమన్న మల్కాజిగిరి ఎంపీ స్థానంలోనూ ఎగిరేది గులాబీజెండానే : తలసాని

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత గెలుపు ఖాయమని మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ స్పష్టంచేశారు. గురువారం నాడు బోయినపల్లిలో క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకుల సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు నివేదితకు 25 వేల నుంచి 35 వేల మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.దివంగత ఎమ్మెల్యే సాయన్న 35 ఏండ్ల అనుబంధం ఉందని, కంటోన్మెంట్ ప్రజలంతా సాయన్న కుటుంబ సభ్యులేనన్నారు. సాయన్న బిడ్డగా నివేదితకు ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారని.. ప్రచారంలో అద్భుత స్పందన వస్తోందని తలసాని తెలిపారు. రాజకీ యాలు నివేదితకు కొత్తకాదని, సాయన్న చివరిరోజుల్లో నివేదిత ఆయన వెంటే ఉన్నారని గుర్తుచేశారు. ఏడాది కాలంలో తండ్రిని, చెల్లిని కోల్పోయిన నివేదితకు ప్రజలం తా దీవెనలు అందించాలని తలసాని కోరారు. కేసీఆర్, కేటీఆర్ సహకారంతో కంటోన్మెంట్‌లో సాయన్న ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని తలసాని తెలిపారు. డిఫెన్స్ ప్రాంతం అయినప్పటికీ అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యేలా చొరవ చూపారని గుర్తుచేశారు. అందుకే కంటోన్మెంట్ ప్రజల గుండెల్లో సాయన్నకు సుస్థిరస్థానం, నివేదితను కడుపులో పెట్టుకుని కాపాడుకోవాల్సిన బాధ్య త అందరిపైనా ఉందని తలసాని వెల్లడించారు. నివేదిత గెలుపు కోసం ఇన్‌చార్జి రావుల‌శ్రీధర్ రెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అద్భుతంగా పనిచేస్తున్నారని అభినందించారు. అంతకుముందు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీ సులో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కంటోన్మెంట్ లో ప్రచారసరళి గురించి నేతలను తలసాని అడిగి తెలు సుకున్నారు. కీలకమైన సలహాలు, సూచనలు చేశారు. ఈ సమావేశంలో మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రావుల శ్రీధర్ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.





బీజేపీ హటావో..ఓబీసీ బచావో



- కిషన్ రెడ్డి బీసీ వ్యతిరేకి : మేకపోతుల

నవతెలంగాణ-బంజారాహిల్స్

వచ్చే పార్లమెంట్ ఎన్నికలో బీజేపీని ఓడించి దేశాన్ని కాపాడాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేకపోతుల నరేం దర్ గౌడ్ తెలిపారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గ్రేటర్ హైదరా బాద్ అధ్యక్షులు గిరగాని క్రాంతి అధ్యక్షతన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పార్లమెంట్ ఉబయ సమావేశాల్లో కులగణన చేయమని, చేసే ప్రసక్తి లేదని కేంద్ర హెూం సహాయ శాఖ మంత్రి హెూదాలో కిషనరెడ్డి పార్లమెంట్‌లో ప్రకటించి బీసీల వ్యతిరేకిగా మారదని ఆయన అన్నారు మల్కాజ్ గిరిలో ఈటల రాజేందర్‌ని భువనగిరిలో బూర నర్సయ్యని, కరీంనగర్ నగర్‌లో బండి సంజయ్‌ని, నిజామాబాద్ ధర్మపురి అరవింద్‌ను, మెదక్ రఘునందన్‌ను ఓడించేందుకు కిషన్‌రెడ్డి కుట్రలు చేస్తున్నాడని, ఇప్పటికే బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న బండి సంజయ్‌ని తొలగించి కిషన్ రెడ్డి బీజేపీ అధ్యక్ష పదవిని బీసీల నుంచి గుంజుకున్నాడని ఆయన ఆవేదన చెందారు.ఈ ఎన్నికల్లో కిషన్‌రెడ్డి ని చిత్తు చిత్తుగా ఓడించాలని ఆయన బీసీలకు పిలుపునిచ్చారు. బీసీ కులగణన సాధ న కోసం రాహుల్ గాంధీ దేశమంతా పర్యటిస్తున్నారని కేంద్రంలో కాంగ్రెస్ వస్తే బీసీ కులగణన అతి సులభమౌతుందని నరేందర్‌గౌడ్ అన్నారు.దేశ వ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్‌ని గెలిపించుకోవడం బీసీ సమా జానికి ఎంతో అవసరమని ఆయన బీసీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ యునైటెడ్ ఫ్రంట్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పాలూరి రామ కృష్ణ,బీసీ న్యాయవాదుల ఫోరం అధ్యక్షులు నాగుల శ్రీనివాస్, జైగౌడ జాతీయ అధ్యక్షులు వట్టికూటి రామారావు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్య దర్శి మాలి సత్యం గౌడ్,పీసీసీ గీత సెల్ ఉపాధ్యక్షురాలు రేవతి గౌడ్,బీసీ మహిళా జేఏసీ చైర్ పర్సన్ జయంతి గౌడ్ ఆల్ ఇండియా యాదవ మహాసభ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ వ్యవస్థాపక అధ్యక్షులు బెక్కం వెంకట్,తెలంగాణ బీసీ జాగృతి అధ్యక్షులుమురళీకృష్ణ,ఓయూజేఏసీఅధ్యక్షులు నగరి ప్రవీణ్ పటేల్ పాల్గొన్నారు.

రహమత్ నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ బూత్ కమిటీ సమావేశం



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

రహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సమావేశాన్ని కంటెస్టెడ్ కార్పొరేటర్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు భవాని శంకర్ ఆధ్వర్యంలో రహమత్‌నగర్ లోని తన నివాసంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జూబ్లీహిల్స్ ఇన్‌చార్జి బండ సూరి , కంటెస్టెడ్ ఎమ్మెల్యే అజాహరుద్దీన్ కుమారుడు అసదుద్దీన్ పాల్గొన్నారు. బూత్ కమిటీ సభ్యులు భారీగా పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ, సికిందరాబాద్ పార్లమెంటు అభ్యర్థి దానం నాగేందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఎమ్మెల్యే ఎన్నికలలో జరిగిన తప్పిదాలు పార్లమెంటు ఎన్నికలలో జరగకుండా జాగ్రత్త తీసుకోవాలని భవాని శంకర్ బూత్ కమిటీ సభ్యులను, నాయకులను, కార్యకర్తలను హెచ్చరించారు. జూబ్లీహిల్స్ జనరల్ సెక్రటరీ నాగరాజు, జాఫర్ హుస్సేన్, అరుణ్ గౌడ్, రాంబాబు, కేశవులు,మేఘన పద్మ ,సువర్ణ, పర్వీన్ బేగం, తదితర నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి నీరాజనాలు పలుకుతున్న ప్రజలు



- ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు తార్నాక డివిజన్లలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. గురువారం ఇసుక బావి, జీఎస్పీ నగర్, ఇందిరా నగర్, బుగ్గల బస్తీ, చంద్రబాబు నాయుడు నగర్, సత్తి రెడ్డి నగర్, ఎస్‌ఎఫ్‌ఎస్ పాఠశాల, ఓల్డ్ లాలాపేట్, లాలాపేట్ ప్రధాన రోడ్డు ప్రాంతాల్లో గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీకే ఓటు వేసి దానం నాగేందర్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.కాంగ్రెస్ పార్టీ హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లలో నివసిస్తున్న బస్తీవాసులను ఆప్యాయంగా పలకరించి రానున్న రోజుల్లో ప్రజా ప్రభుత్వ పాలన ద్వారా అర్హులైన ప్రతీ లబ్ధిదారుడికి లబ్ది చేకూరెలా అండగా నిలబడుతామన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ స్థానం కీలకమని, ఇక్కడ నుండి గెలిచినా పార్టీ కేంద్రంలో అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రిగా అధికారాన్ని చేపడితే ఇందిరమ్మ రాజ్యంలో వందేళ్లలో జరిగే అభివృద్ధిని పదేండ్లలో చేసి చూపెడతమని ప్రజలకు భరోసా ఇచ్చారు. స్థానికంగా ఉన్న ప్రతీ సమస్యను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అత్యంత నాణ్యమైన మౌలిక అవసరాలను తీర్చేలా అటు పార్లమెంట్ లో, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కాంగ్రెస్ పాలన ఉంటుందని స్థానికులకు హామీ ఇచ్చారు.

కిషన్‌రెడ్డి గెలుపు కోసం ప్రచారం

నవతెలంగాణ-ఓయూ

త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి అన్నారు. మేరకు గురువారం తార్నాక కిమితి కాలనీ పార్క్ లో కార్తిక రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

నేడు కాంగ్రెస్ బూత్ స్థాయి క్యాంపు

నవతెలంగాణ-ఓయూ

ఏఐసీసీ బూత్ ట్రైనింగ్ క్యాంపు తార్నాక డివిజన్ పరిధిలోని లాలపెట్ నఫీస్‌గార్డెన్‌లో సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలోఉదయం10గంటలకు నిర్వహించనున్నటు పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా దానంనాగేందర్‌హాజరుకానున్నారు. సికింద్రాబాద్ నియోజక వర్గం లోని 220, బూత్ ఏజెంట్లు బూత్‌కి పదిమంది చొప్పున పాల్గొనాలన్నారు.

కేటీఆర్ వల్లే పార్టీ భ్రష్టు పట్టింది

- కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ మాజీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు : కట్టెల శ్రీనివాస



నవతెలంగాణ-బేగంపేట్

బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు కట్టెల శ్రీనివాస్ యాదవ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసంలో కట్టెల శ్రీనివాస్ యాదవ్‌కు కాంగ్రెస్ కండువాను కప్పి పార్టీలో సీఎం ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్టెలకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని సీఎం తెలిపారు. కట్టెల శ్రీనివాస్ మాట్లాడుతూ 1994 సంవత్సరం నుంచి కాంగ్రెస్ పార్టీలో వివిధ హెూదాల్లో పనిచేశానని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోకి రావడం సొంత ఇంటికి వచ్చినట్లయిందన్నారు. కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాక పార్టీ భ్రష్టుపట్టిపోయిందని, పార్టీలో పనిచేసే వారికి, ఉద్యమకారులకు స్థానం లేకుండా పోయిందన్నారు. పార్టీని కమర్షియల్ ట్రాక్ లోకి తీసుకుని వెళ్లారని విమర్శించారు. తెలంగాణ భవన్ వైపుకు తొంగి చూడని వారికి కూడా కార్పొరేషన్ చైర్మెన్లకు కట్టబెట్టారని చెప్పారు. ముఖ్యంగా కేటీఆర్ అహంకార పూరిత వ్యవహార శైలితో ఎంతో మందిని విసుగుచెంది. ఆ పార్టీని వీడిపోతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం రెట్టి ంచిన ఉత్సాహంతో పనిచేస్తానని ఆయన అన్నారు.

హక్కుల సాధన కోసం 6న చలో యాప్రాల్



నవతెలంగాణ-బంజారాహిల్స్

గ్రామీణ, పట్టణ ప్రాంతంలో ప్రజలు పెద్ద ఎత్తున ఐక్యమత్యంతో భవిష్యత్తు కాలానికి రాజకీయ వాటా కోసం ఎరుకల హక్కుల సాధన కోసం వెంటనే "ఏకలవ్య కార్పొరేషన్ " ఎస్టీకమిషన్ ఏర్పాటు చేసే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి కుమార్, రాష్ట్ర కమిటీ బి,రఘు, సి,శేఖర్,పిట్ట లింగయ్య,మహిళా అధ్యక్షురాలు ఎం.శ్యామల కలిసి గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన సంపూర్ణంగా మద్దతుగా ప్రకటిస్తూ యాప్రాల్ మేడ్చల్ జిల్లాలో 6న చలో ఏకలవ్య ఆత్మ గౌరవ సమ్మేళనసభ బ్రోచర్‌ను ఆవిష్కరించి ప్రసంగించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో అనేక సంవత్సరాల నుండి నేటి వరకు పనిచేస్తున్న నాయకులను గుర్తించి వెంటనే జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నామినేటెడ్ పదవులు ఇచ్చిందని అదే విధంగా ఎరుకల సామాజిక వర్గానికి న్యాయం చేయాలని వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రనాయకులు, కండెల వెంకటేష్, పి సమ్మయ్య, లింగయ్య, కృష్ణ, కార్తీక్, శ్రీహరి పాల్గొన్నారు.

ఎర్రగడ్డ ఆస్పత్రిలో 2 నెలలుగా జీతాలు ఇవ్వని కాంట్రాక్టు ఏజెన్సీ



వతెలంగాణ- జూబ్లీహిల్స్

ప్రభుత్వ మానసిక వైద్యశాల ఎర్రగడ్డలో పనిచేస్తున్న సెక్యూరిటీ, శానిటేషన్, పేషంట్ కేర్ కాంట్రాక్టు ఉద్యోగులకు, ఆల్ సర్వీసెస్ గ్లోబల్ అనే కాంట్రాక్టు ఏజెన్సీ ఆగస్టు 2022 నుండి ప్రభుత్వం నుండి కాంట్రాక్ట్ తీసుకొని, కార్మికులకు రెండు, మూడు నెలలకు ఒకసారి జీతాలు చెల్లిస్తూ నిర్లక్ష్యం చేస్తుందని కాంట్రాక్ట్ కార్మికులు తమ ఆవేదనను తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఏజెన్సీ మార్చి, ఏప్రిల్ రెండు నెలల జీతాలు చెల్లించకుండా కార్మికులను వేధిస్తున్నారని, కాంట్రాక్టు ఉద్యోగులందరూ మానసిక వైద్యశాల సూపరింటెండెంట్‌ను విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేసి, కొత్తగా టెండంర్లతో కార్మికులకు న్యాయం చేయాలని కాంట్రాక్టు ఉద్యో గులు, యూనియన్ నాయకులు సూపరింటెండెంట్‌కు విన్నవించారు. వెంటనే స్పందించిన సూపరిం టెండెంట్ జీతాలు త్వరితగతిన చెల్లించాలని లేని యెడల కలెక్టర్‌ను సంప్రదించి, కాంట్రాక్టర్‌పై తగు చర్యలు తీసుకుంటామని కార్మికులకు నాయకులకు హామీ ఇచ్చిన ట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ యూనియన్ మెంటల్ ఆస్పత్రి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బి.శ్రీధర్, పి.లక్ష్మి, కమిటీ సభ్యులు భాగ్య, నాయబ్ అలీ, పుష్ప, ఎస్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి ఇంటింటి ప్రచారం




నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి శ్రీగణేష్ గురువారం 7వార్డు నెహ్రూ సెంచరీ కాలనీ, పెద్దకామేలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీగణేష్ ప్రచారంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నందున కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా తనతోపాటు మల్కాజిగిరి నియోజక వర్గం పార్లమెంట్ అభ్యర్థిగా పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు,మహిళా నాయకులు,అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



పోల్ వార్-2024

సబ్ కా వికాస్ కాదు.. దోస్తోంకా వికాస్




(మొదటిపేజీ తరువాయి)

ఒడిగడుతున్నారు. ఆయన తీవ్రమైన అభద్రతా భావంలో ఉన్నట్టు కనిపిస్తున్నది.'అని రాఘవులు అన్నారు.

'ఈ ఎన్నికల్లో వామపక్షాల బలం తప్పకుండా పెరుగుతుంది. కేరళలో సీట్లు పెరుగుతాయి. ఇండియా కూటమి మద్దతుతో తమిళనాడు, బీహార్, రాజస్థాన్, అస్సాంలలో సీట్లు గెలుస్తాం. బెంగాల్‌లో ఈసారి ప్రాతినిధ్యం వచ్చే అవకాశముంది. సీపీఐ కూడా గతంకన్నా మెరుగవుతుంది. సీపీఐ(ఎంఎల్)కు బీహార్‌లో సీట్లు వస్తాయి. ఈ ఎన్నికల్లో వామపక్షాల ప్రాతినిధ్యం పెరగడం ఖాయం. ఇండియా కూటమి మెరుగైన సీట్లు సాధిస్తుంది. అందులో భాగంగా వామపక్షాల సీట్లు కూడా పెరుగుతాయి.'అని రాఘవులు చెప్పారు.

'మత ప్రాతిపదికన కాకుండా వెనుకబాటుతనం ఆధారంగా అన్ని మతాల్లోని వారికి రిజర్వేషన్లు ఇవ్వాలి. ఇది న్యాయమైంది, శాస్త్రీయమైంది. దీన్ని బీజేపీ వక్రీకరించి ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తున్నట్టు చెప్తున్నది. ఈ పేరుతో రిజర్వేషన్లపై దాడి చేస్తున్నది. మతాల మధ్య విభజన సృష్టిస్తున్నది. ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు పోతాయన్న భయందోళనను సృష్టించి ఓట్లు పొందాలని చూస్తున్నది. ఇది సంకుచిత స్వభావం తప్ప మరొకటి కాదు. సామాజిక అసమానతలుంటే రిజర్వేషన్లుండాలి. గతంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ రిజర్వేషన్లను సమీక్షించాలన్నారు. ఇప్పుడు రిజర్వేషన్లకు అనుకూలమని అంటున్నారు. రిజర్వేషన్లకు ఎసరు పెట్టడమే వారి విధానం. సామాజిక న్యాయానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్ హాని చేస్తాయి.'అని రాఘవులు విమర్శించారు.

'బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లే కాదు ప్రభుత్వ రంగమూ ఉండకూడదంటూ ప్రణాళిక ప్రకటించింది. నాలుగేండ్లలో 250కిపైగా ప్రభుత్వరంగ సంస్థలను మూసేయడం లేదంటే ప్రయివేటుపరం చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వరంగం లేకుంటే రిజర్వేషన్లు ఎక్కడుంటాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రభుత్వరంగంలో ఉండడం వల్ల వేలాది మందికి ఉపాధి లభించింది, రిజర్వేషన్ల ఫలాలు దక్కాయి. అది ప్రయివేటుపరం అయితే రిజర్వేషన్లుండవు. దానిపట్ల అప్రమత్తంగా ఉండాలి.'అని రాఘవులు చెప్పారు.



'రాజ్యాంగం పట్ల, అంబేద్కర్ పట్ల గౌరవం ఉన్నట్టు మోడీ చెప్తున్నారు. బీజేపీ మళ్లీ గెలిస్తే రాజ్యాంగాన్ని పూర్తిగా మారుస్తారనే భయం ప్రజల్లో ఉన్నది. రాజ్యాంగ మార్పు కోసమే మెజార్టీ సీట్లు అడుగుతున్నామని బీజేపీ నాయకులు అంటున్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ చరిత్ర చూస్తే ఈ రాజ్యాంగం పనికిరాదు, మనుస్మృతే రాజ్యాంగంగా ఉండాలని స్పష్టమవుతుంది. కానీ ఇప్పుడు ఓట్ల కోసం రాజ్యాంగమంటే గౌరవం అంటున్నారు. కానీ ఆచరణలో రాజ్యాంగం జపం చేస్తూనే దాన్ని ధ్వంసం చేస్తున్నారు. మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని పూర్తిగా తొలగిస్తారు. ఇప్పటికే రాజ్యాంగ పీఠికను తొలగించాలని చెప్తున్నారు.'అని రాఘవులు అన్నారు.


'ఈడీ, ఐటీ, ఎన్ఐఏ, సీబీఐ వంటి సంస్థలను బీజేపీ రాజకీయ సాధనాలుగా వాడుకుంటున్నది. ప్రతిపక్షాలను, విమర్శించే వారిని భయపెట్టే సంస్థలుగా మార్చింది. వాటికి లొంగకుంటే అక్రమ కేసులు పెట్టి జైల్లో పెడుతున్నది. అందులో భాగంగానే కేజ్రీవాల్, హేమంత్ సోరెన్, సిసోడియా, కవిత అరెస్టు. వారికంటే ముందు మేధావులు ప్రబీర్ పుర్కాయస్థ, నవలఖా, సాయిబాబాను జైల్లో పెట్టారు. అవినీతిని సహించం, అందుకే అరెస్టు చేస్తున్నామని మోడీ అంటున్నారు. ఇది మోసపూరితం. అవినీతి ఆరోపణలున్న వారు బీజేపీలో చేరితే పునీతులవుతున్నారు. ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనే అవినీతిపరులున్నట్టు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అవినీతిపరులే లేనట్టు ఆ పార్టీ వ్యవహరిస్తున్నది. ఎలక్టోరల్ బాండ్లలో అధిక శాతం రూ.ఎనిమిది వేల కోట్లకుపైగా బీజేపీకి వెళ్లాయి. ఈడీ, ఐటీ కేసులు ఎదుర్కొన్న వారు ఎలక్టోరల్ బాండ్లు కొనేలా భయపెట్టారు. కాంట్రాక్టులు ఇచ్చిన వారికి బీజేపీకి మధ్య క్విడ్‌ప్రోకో జరిగింది. వారికి కాంట్రాక్టులు, బీజేపీకి ఎలక్టోరల్ బాండ్లు వచ్చాయి.'అని రాఘవులు చెప్పారు.

'ఎన్నికల సమయంలో కేరళ సీఎం విజయన్ మీద అవినీతి ఆరోపణలు చేశారు. వామపక్షాలను అప్రతిష్ట పాలు చేశారు. ఫేక్ వీడియోల వెనుక ఉన్నారంటూ రేవంత్‌రెడ్డికి ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఇది దుర్మార్గం. సీఎంను అవమానించడమే. ఎన్నికల సమయంలో లబ్ధి పొందడానికి ఇవి బీజేపీ చేస్తున్న విన్యాసాలు.'అని రాఘవులు విమర్శించారు

కేరళలో రెండోదశలో ఎన్నికలు జరిగాయి. ఇండియా కూటమిలోని కాంగ్రెస్, సీపీఐ(ఎం) ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్నాయి. విమర్శలు, ప్రతివిమర్శలు సాధారణం. పరిధిదాటి రాజకీయ విమర్శలు కాకుండా వ్యక్తిగత విమర్శల స్థాయికి కాంగ్రెస్ నాయకులు దిగజారారు. స్థానిక నాయకులు మాట్లాడితే అర్థం చేసుకోవచ్చు. పక్క రాష్ట్రం నుంచి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజకీయాలు మాట్లాడొచ్చు, తెలంగాణ అభివృద్ధి గురించి మాట్లాడితే బాగుండేది. కానీ కేరళ సీఎంపై వ్యక్తిగత విమర్శలు చేశారు. ఇంత స్థాయి కలిగిన నాయకుడు ఎవరో రాసి ఇచ్చిన సమాచారాన్ని వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడ్డం సరైంది కాదు. అది ఆయన స్థాయికి తగదు. ఆ వ్యాఖ్యలు బీజేపీని ఓడించాలన్న రాజకీయ కర్తవ్యానికి తోడ్పడవు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై అభ్యంతరాలున్నా రాజకీయంగానే వ్యవహరిస్తాం. అందుకే బీజేపీని ఓడించడం కోసం 16 స్థానాల్లో కాంగ్రెస్‌కు మద్దతిచ్చాం.'అని రాఘవులు అన్నారు.

'తెలంగాణలో కాంగ్రెస్, సీపీఐ(ఎం) బీజేపీని ఓడించాలన్న రాజకీయ విధానాన్ని ప్రచారం చేస్తున్నాయి. కవిత అరెస్టు తర్వాత బీఆర్ఎస్ కూడా బీజేపీ మీద గత్యంతరం లేని పరిస్థితుల్లో మాట్లాడుతున్నది. ఇండియా కూటమి ఏర్పడినపుడు బీఆర్ఎస్‌ను కూడా ఆహ్వానించాం. కేరళలో కాంగ్రెస్, సీపీఐ(ఎం), బెంగాల్‌లో తృణమూల్, సీపీఐ(ఎం) ప్రత్యర్థులుగా ఉన్నాయి. అయినా ఇండియా కూటమిలోనే ఆ పార్టీలున్నాయి. బీజేపీ వ్యతిరేక పోరాటం అంత చిత్తశుద్ధితో బీఆర్ఎస్ చేస్తుందా?అనేది ప్రశ్న. అలా కాకుండా పైపైన ప్రచారం చేస్తే బీజేపీకి సహాయపడుతుందనే అపప్రద బీఆర్ఎస్ మూటగట్టుకోవాల్సి వస్తుంది.'అని రాఘవులు హెచ్చరించారు.

'భువనగిరిలో సీపీఐ(ఎం) పోటీ చేయడం వల్ల బీజేపీకి లాభం కలుగుతుందన్న వాదన అర్థం లేనిది. ఇండియా కూటమి ఏర్పడినపుడు ఏ రాష్ట్రంలో ఏ పార్టీ బలంగా ఉంటే కూటమిలోని భాగస్వామ్య పార్టీలను సంప్రదించాలి. తెలంగాణలో కాంగ్రెస్ ఆ బాధ్యతను నిర్వహించాలి. సీపీఐ, సీపీఐ(ఎం)ను సంప్రదించలేదు. సుదీర్ఘ పోరాట చరిత్ర ఉన్న పార్టీ పోటీ చేయకుండా ఉండడం సరైంది కాదు. మేం భువనగిరి సీటు ప్రకటించాక కాంగ్రెస్ పిలిచి మాట్లాడుతుందని ఆశించాం. నామినేషన్ వేశాం. అప్పుడు సంప్రదించారు. నామినేషన్ వేశాక ఉపసంహరించుకోవడం రాజకీయ పార్టీకి గౌరవం కాదు. విరమించుకుంటే ఎమ్మెల్సీ లేదా ఇతర పదవులు ఇస్తారంటూ మీడియాలో వచ్చింది. ఆ పదవులే మా లక్ష్యమైతే భువనగిరిలో పోటీ నుంచి తప్పుకునే వాళ్లం. మా లక్ష్యం ప్రజలు. మా పోటీ భువనగిరిలో బీజేపీని ఓడించడానికే పనికొస్తుంది. దేశవ్యాప్తంగా బీజేపీకి వ్యతిరేకంగా మా ప్రచారం ప్రజల్లో అవసరమైన చైతన్యాన్ని పెంచుతున్నది. మేం పోటీలో లేకుంటే బీజేపీ వ్యతిరేక క్యాంపెయిన్‌కు గొంతు లేకుండా పోతుంది. మా పోటీ బీజేపీ ఓటమికి తోడ్పడుతుంది. నామినేటెడ్ పదవి తీసుకోవడం వల్ల మా రాజకీయ ప్రయోజనం నెరవేరదు. బీజేపీని ఎండగట్టే కృషిలో నిమగ్నమయ్యాం.'అని రాఘవులు అన్నారు.



'రాష్ట్రంలో మిగిలిన 16 స్థానాల్లో కాంగ్రెస్‌కు మద్దతిచ్చాం. బీజేపీ వ్యతిరేక క్యాంపెయిన్‌ను చిత్తశుద్ధితో నిర్వహిస్తాం. ఇది కాంగ్రెస్ గెలుపు కోసమే కాకుండా బీజేపీకి దూరంగా ప్రజలను ఉంచేందుకు కృషి చేస్తాం. మేం పోటీ చేస్తే ఎలా ప్రచారం నిర్వహిస్తామో కాంగ్రెస్ నిల్చున్న చోట కూడా అలా చేస్తాం. తెలంగాణలో బీజేపీని బలహీనం చేయడం మా లక్ష్యం. పోరాట చరిత్ర ఉండి లౌకిక శక్తులు బలంగా ఉన్న రాష్ట్రంలో బీజేపీ బలపడటాన్ని అడ్డుకుంటాం. బీజేపీ వ్యతిరేక శక్తులను కూడగట్టే పనిచేస్తున్నాం. అది సహజంగా కాంగ్రెస్‌కు తోడ్పడుతుంది.'అని రాఘవులు వివరించారు.

'దేశం ముందున్న ఒకే ఒక కర్తవ్యం బీజేపీ పీడను వదిలించుకోవాలి. అప్పుడే ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడం, లౌకిక వ్యవస్థను కాపాడుకోవడం, సామాజిక న్యాయాన్ని నిలబెట్టుకోవడం, రాష్ట్రాల హక్కులను కాపాడుకోవడం సులువవుతుంది. దానికి ప్రజలు ముందుకు రావాలి. తెలంగాణ, ఏపీలో ఈ దృష్టితో వామపక్షాలు, కాంగ్రెస్ ఉమ్మడిగా ప్రయత్నం చేస్తున్నాయి. బీజేపీ ప్రగల్భాలు పలికినట్టుగా 400కుపైగా సీట్లు రావడం సాధ్యం కాదు. ఉత్తరాదిన బీజేపీ పట్ల తీవ్ర అసంతృప్తి ఉన్నది. సీట్లు తగ్గుతాయి. దక్షిణాదిలోనూ సీట్లు పెరగవు. తెలంగాణలో బీజేపీని నిలువరిస్తాం. మళ్లీ గెలుస్తామనే ప్రగల్భాలు ఉత్తమాటలే.'అని రాఘవులు అన్నారు.

'ప్రతిపక్షాలు అధికారంలో వస్తే ఆస్తులను ముస్లింలకు పంచుతారంటూ ప్రధాని మోడీ ప్రచారం చేస్తున్నారు. ఇంకా దిగజారి మంగళసూత్రాలు మిగలనీయరంటున్నారు. దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్లకు మోడీ కట్టబెడుతున్నారు. సబ్‌కా వికాస్ అనేది ఉట్టి మాటలు. సబ్ కా వికాస్ కాదు...దోస్తాన్ కా వికాస్. స్నేహితుల వికాసం కోసం మోడీ పనిచేస్తున్నారు. మోడీ అధికారంలోకి వచ్చినపుడు వెయ్యి కోట్ల ఆస్తి ఉన్న వారు 200 మంది ఉండేవారు. ఇప్పుడు రెండు వేలకుపైగా దాటారు. బిలియనీర్లు 59 మంది ఉంటే 229 మందికి పెరిగారు. వారి నుంచి అదనపు పన్ను వసూలు చేయాలి. లూటీ చేసిన సంపద మీద పన్నులు వేసి ప్రజలకు పంచడం న్యాయమైంది. కానీ సంపన్నులను కాపాడే పనిలో మోడీ ఉన్నారు. దాన్ని వక్రీకరించి సామాన్యుల ఆస్తులను కొల్లగొడతారంటూ ప్రధాని ప్రచారం చేస్తున్నారు. ఇది దిగజారుడు తప్ప మరొకటి కాదు. దేశంలో అసమానతలు తీవ్రమైతే సమాజానికి మంచిది కాదు. సామాజిక అశాంతికి దారితీస్తుంది. అసమానతలు తగ్గించకుండా వాటిని పెంచి ప్రజలను అణచివేసే విధానాన్ని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్నది. అసమానతలు తగ్గించడానికి అవసరమైన పన్నుల విధానాన్ని రూపొందించాలని ప్రతిపక్షాలు కోరుతున్నాయి.'అని రాఘవులు చెప్పారు.

'దేశంలో కులవ్యవస్థ ఉన్నది. సామాజిక తరగతులకు రాజ్యాంగం రిజర్వేషన్లను కల్పించింది. కులగణన చేయాలని ప్రతిపక్షాలు, సీపీఐ(ఎం) కోరుతున్నాయి. కానీ బీజేపీ ప్రభుత్వం అది చేయడం లేదు. 2021లో జనగణనతోపాటు కులగణన చేయాలని కేంద్రాన్ని ప్రతిపక్షాలు అడిగాయి. కులగణనకు వ్యతిరేకమంటూ సుప్రీంలో కేంద్రం అఫిడవిట్ ఇచ్చింది. పార్లమెంటులోనూ చెప్పింది. కులగణన చేయకుండా ప్రతిపక్షాలపై నిందలు వేస్తున్నది. ప్రధాని బీసీ అని బీజేపీ నాయకులు చెప్పే స్థాయికి దిగజారారు. కులగణనను ఎందుకు చేయడం లేదు. ఓట్ల కోసం గందరగోళంగా మాట్లాడి ప్రజలను మభ్యపెడుతున్నారు.'అని రాఘవులు అన్నారు.

నవచిత్రం

ఇద్దరు ఖైదీల జీవిత ప్రయాణం



మోహన్ భగత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కళ్యాణ్, రవీంద్ర విజయ్ కీలక పాత్రల్లో నటించిన సినిమా 'ఆరంభం'. ఈ సినిమాను ఏవీటీ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై అభిషేక్ వీటీ నిర్మించారు. అజయ్ నాగ్ వి దర్శకత్వం వహించారు. ఎమోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా ఈనెల 10న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించారు.

నిర్మాత అభిషేక్ వీటీ మాట్లాడుతూ, 'ఈ సినిమా ట్రైలర్‌లో చెప్పినట్లు మనం చేసే ప్రయాణంలో మనతో ఉండే తోడు ఎవరేది చాలా ముఖ్యం. అలా నాకు ఈ సినిమా ప్రొడ్యూస్ చేసే ప్రయాణంలో టీమ్ మెంబర్స్ అంతా తోడుగా దొరికారు. సినిమా మీకు తప్పకుండా నచ్చుతుంది. ఈ సినిమా మేకింగ్ టైమ్‌లో ఇది పక్కా కమర్షియల్ ఎలిమెంట్స్ లేని సినిమా అని తెలుసు. కానీ కథ విన్నప్పుడు చాలా ఇంప్రెస్ అయ్యాను. మంచి కంటెంట్ ఉన్న సినిమాలకు ఆదరణ దక్కుతున్న రోజులు ఇవి. అలా ఈ సినిమా కూడా సక్సెస్ అవుతుందని నమ్ముతున్నాం' అని అన్నారు.

'కన్నడ నవల ఆధారంగా ఈ మూవీకి స్క్రిప్ట్ చేశాను. ఈ సినిమా కథను లైన్‌గా చెప్పాలంటే ఇద్దరు ఖైదీలు జైలు నుంచి తప్పించుకుంటారు. వారి కేసు ఇన్వెస్టిగేషన్ కోసం ఇద్దరు డిటెక్టివ్‌లు రంగంలోకి దిగుతారు. వారికి ఒక డైరీ దొరుకుతుంది. ఖైదీల గురించి ఆ డైరీలో ఏముంది. వాళ్లు దొరికారా లేదా అనేది ఆసక్తికరం' అని దర్శకుడు అజయ్ నాగ్ తెలిపారు.



పవన్ కళ్యాణ్

పేదల కోసం పోరాడే యోధుడు

పవన్ కళ్యాణ్ తన కెరీర్‌లో మొదటిసారిగా 'హరి హర వీర మల్లు' అనే పీరియాడికల్ యాక్షన్ అడ్వెంచర్ సినిమాలో నటిస్తున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మాత ఏఎం రత్నం నిర్మిస్తున్నారు. 17వ శతాబ్దంలో పేదల పక్షాన పోరాడిన ఒక యోధుడి కథగా రూపొందుతోన్న ఈ యాక్షన్ అడ్వెంచర్ రెండు భాగాలుగా రానుంది. మొదటి భాగం నుండి టీజర్‌ను విడుదల చేశారు. మొదటి భాగం "హరి హర వీర మల్లు పార్ట్-1: స్వోర్డ్ వర్సెస్ స్పిరిట్" పేరుతో ప్రేక్షకుల ముందుకు రానుంది. 'ధర్మం కోసం యుద్ధం' అనేది ఉపశీర్షిక. పేదలు దోపిడీకి గురవుతూ, ధనవంతులు మరింత అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో.. న్యాయం కోసం యుద్ధం చేసే ఒంటరి యోధుడుగా పవన్ కళ్యాణ్ పోషిస్తున్న 'హరి హర వీర మల్లు' పాత్రను టీజర్ లో చూపించారు. ఈ పాత్ర తీరుని తెలుపుతూ బలమైన సంభాషణలు, ఆ సంభాషణలకు తగ్గట్టుగా అద్భుతమైన దృశ్యాలతో రూపొందించిన తీరు కట్టిపడేసింది. కళ్ళు చెదిరే విజువల్స్, భారీ సెట్లు, కీరవాణి నేపథ్య సంగీతం ఒక గొప్ప అనుభూతిని అందించనున్నట్లు టీజర్ స్పష్టం చేసింది.

మై డియర్ దొంగకు సూపర్ రెస్పాన్స్

అభినవ్ గోమటం టైటిల్ పాత్రలో నటించిన చిత్రం 'మై డియర్ దొంగ'. శాలినీ కొండెపూడి, దివ్య శ్రీపాద, నిఖిల్ గాజుల, వంశీధర్ గౌడ్, శశాంక్ మండూరి కీలక పాత్రలు పోషించారు. బీఎస్ సర్వాంగ కుమార్ దర్శకత్వం వహించారు. క్యామ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై గోజల మహేశ్వర్‌రెడ్డి నిర్మించిన ఈ చిత్రం తెలుగు ఓటీటీ మాధ్యమం'ఆహా'లో విడుదలై, ఘన విజయం సాధించింది.

ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ నిర్వహించిన సక్సెస్ మీట్‌లో నిర్మాత మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ, 'ఈ సినిమాపై మొదటి నుంచి చాలా నమ్మకంగా ఉన్నాం. మా నమ్మకం నిజమైంది. సినిమా చూసిన వారంతా గొప్పగా అభినందిస్తున్నారు. చాలా ఎంజాయ్ చేస్తున్నారు. ముఖ్యంగా అభినవ్ గోమటం నటనని ఆస్వాదిస్తున్నారు. పరిశ్రమ నుంచి కూడా చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇంకా సినిమా చూడని ప్రేక్షకులు తప్పకుండా చూడండి. పాజిటివిటీని స్ప్రెడ్ చేయండి' అని అన్నారు.

'ఇది నా ఫస్ట్ రిలీజ్. సినిమాకి వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. అభినవ్, శాలినితో వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా నాకు మర్చిపోలేని అనుభూతిని ఇచ్చింది' అని యాక్టర్ నిఖిల్ చెప్పారు.

దర్శకుడు బీఎస్ సర్వాంగ కుమార్ మాట్లాడుతూ,'ఈ సినిమా మా అందరికీ గొప్ప అవకాశాలు తెచ్చిపెట్టింది. అభినవ్ చాలా సపోర్ట్ చేశారు. ప్రొడక్షన్ డిజైన్ రఘూన్సీ చాలా మంచి లుక్ తీసుకొచ్చారు. అజయ్ అర్సాడా మ్యూజిక్‌తో సినిమాని ఎలివేట్ చేసుకుంటూ వచ్చారు. శాలిని మంచి రచయిత, నటి. వీరందరితో కలసి మళ్ళీ వర్క్ చేయాలని ఉంది' అని అన్నారు.



ఆహా మార్కెటింగ్ హెడ్ రాజశేఖర్ మాట్లాడుతూ,' 'ఈ సినిమా ప్రేక్షకుల మనసులో మంచి స్థానం సంపాదించుకుంది. ఇది బిగ్ స్మాల్ ఫిల్మ్. ఇప్పటివరకూ 25 లక్షల మంది చూశారు. ఈ సినిమాకి వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది' అని తెలిపారు.

ముస్లిం కోటా రాజకీయాలపై మాటల యుద్ధం!

రాయబరేలి : సంపద పున:పంపిణీ, వారసత్వపు పన్ను విధించడం వంటి అంశాలతోపాటూ ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించే అంశంపై కూడా బిజెపి, కాంగ్రెస్‌ల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. ముస్లింలకు రిజర్వేషన్ల కోటాపై తన వైఖరి ఏమిటో కాంగ్రెస్ తెలియచేయాలని ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ఒక ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. పార్లమెంట్‌లో 400కి పైగా సీట్లను గెలిచి తిరుగులేని మెజారిటీ సాధించాలని బిజెపి కోరుకుంటోందని, ఆ మెజారిటీని అడ్డు పెట్టుకుని రాజ్యాంగంలో మార్పులు చేయడానికి చూస్తోందని, కులాల ప్రాతిపదిక రిజర్వేషన్లను సమీక్షించాలని చూస్తోందని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు బీజేపీ ని విమర్శిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మతం ఆధారంగా రిజర్వేషన్లను తీసుకురావడంపై బీజేపీ స్పందించింది. మతం ప్రాతిపదికగా రిజర్వేషన్లను ఎప్పటికీ ఇవ్వబోమని కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీలు రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని అలాగే రాజ్యాంగాన్ని మార్చబోమని ప్రతిన చేయాలని ప్రధాని సవాలు చేశారు. ఎస్‌సీ, ఎస్‌టీ, ఓబీసీలకు ప్రస్తుతమున్న రిజర్వేషన్లను కుదించాలని బీజేపీ కోరుకుంటోందంటూ ప్రతిపక్షాలు వదంతులను, అసత్య ప్రచారాన్ని వ్యాప్తి చేస్తున్నాయని మోడీ విమర్శించారు. దానిపై కాంగ్రెస్ స్పందిస్తూ, ఆర్ఎస్ఎస్‌తో సంబంధాలు కలిగిన మ్యాగజైన్ ది ఆర్గనైజర్‌లో 1949లో ప్రచురితమైన ఒక వ్యాసాన్ని ప్రస్తావించింది. మనుస్మృతి వంటి చట్టపరమైన గ్రంథాలను రాజ్యాంగం విస్మరించిందంటూ ఆ వ్యాసం పేర్కొందని గుర్తు చేసింది. నామినేషన్ పత్రాలు దాఖలు చేసేటపుడు, బహిరంగ సభల్లో రాజ్యాంగానికి సంబంధించి కాపీని తమతో పాటు వుంచుకోవాల్సిందిగా కాంగ్రెస్ అభ్యర్ధులను రాహుల్ గాంధీ కోరారు. ఇక సంపద పున: పంపిణీ అంశానికి సంబంధించినంతవరకు, ప్రధాని మోడీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ నేతలందరూ సోషల్ మీడియా మాధ్యమం ద్వారా తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. ప్రజల్లో బాగా ప్రచారమైన ఈ అంశంపై తమ వైఖరిని స్పష్టం చేసేందుకు కాంగ్రెస్ కృషి చేస్తోంది.

రాయబరేలిపైనే అందరి చూపు

రాయబరేలిలో పోటీ చేయనున్న అభ్యర్ధుల ప్రకటనపైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు ఇక్కడ అభ్యర్ధులను ఇంకా ప్రకటించాల్సి వుంది. కాంగ్రెస్ ప్రకటించిన తర్వాతనే తమ పార్టీ అభ్యర్ధిని ప్రకటిస్తుందని ఇప్పటికే అమిత్ షా ప్రకటించారు. తమ పార్టీకి మూడు అవకాశాలు వున్నాయని, కాంగ్రెస్ ప్రకటించగానే తాము వెంటనే ప్రకటిస్తామని ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ఫేజ్ 3లో కీలక స్థానాలు

- పలు సీట్లలో ప్రముఖుల పోటీ
- బరిలో ఇద్దరు కేంద్ర మంత్రులు..
- మరో ఇద్దరు మాజీ సీఎంలు కూడా
- ఆసక్తిని రేపుతున్న ఎన్నికలు

12 రాష్ట్రాలు, యూటీలలో 94 స్థానాలకు పోలింగ్



న్యూఢిల్లీ : దేశంలో లోక్‌సభ ఎన్నికల మూడో దశ మే 7న జరగనున్నది. 10 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల(యూటీ)ను కవర్ చేస్తూ మొత్తం 94 నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో పలు కీలక స్థానాల్లో ముఖ్య నేతలు బరిలో ఉన్నారు. దీంతో మూడో దశ ఎన్నికల్లో ఈ నేతల పోటీ ఆసక్తిని కలిగిస్తున్నది. లోక్‌సభ ఎన్నికలలో మొదటి రెండు దశల ముగింపుతో, ఫేజ్ 1లో 66.14 శాతం, ఫేజ్ 2లో 66.71 శాతం ఓటింగ్ నమోదైన విషయం తెలిసిందే. మూడో దశలో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలలో అసోం (4 సీట్లు), బీహార్ (5), ఛత్తీస్‌గఢ్ (7), గోవా (2), గుజరాత్ (26), కర్నాటక (14), మధ్యప్రదేశ్ (8), మహారాష్ట్ర (11), యూపీ (10), పశ్చిమ బెంగాల్ (4), దాద్రా నగర్ హవేలీ, డామన్ మరియు డయ్యూ (2)లు ఉన్నాయి.

గుణ నుంచి జ్యోతిరాదిత్య సింధియా

ఒక వ్యూహాత్మక ఎత్తుగడలో భాగంగా అధికార బీజేపీ దాని సిట్టింగ్ స్థానమైన గుణ లోక్‌సభ స్థానానికి అభ్యర్థిని మార్చింది. అక్కడ, దాని ప్రస్తుత ఎంపీ స్థానంలో సంపన్నుడు, రాచరిక, రాజకీయ కుటుంబ వారసత్వం కలిగిన అనుభవజ్ఞుడైన రాజకీయ నాయకుడు జ్యోతిరాదిత్య సింధియాను ఎంపిక చేసింది. 2019లో బీజేపీకి చెందిన కృష్ణ పాల్ సింగ్ యాదవ్‌పై కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన సింధియా 1,25,549 ఓట్ల తేడాతో ఓటమి చెందాడు. ఇప్పుడు జ్యోతిరాదిత్య సింధియా 2023లో కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ మాజీ ప్రముఖుడు రావ్ యాదవేంద్ర సింగ్ యాదవ్‌తో ఎన్నికల బరిలోకి దిగనున్నారు.

బీజేపీ సంపన్న అభ్యర్థి పల్లవి డెంపో

పారిశ్రామికవేత్త, గోవాలోని ప్రముఖ వ్యాపార కుటుంబానికి చెందిన పల్లవి డెంపో.. దక్షిణ గోవా నియోజకవర్గంలో బీజేపీ టికెట్‌పై పోటీ చేస్తున్నారు. మూడో దశ ఎన్నికల్లో రూ.1,361 కోట్లకు పైగా ఆస్తులతో అత్యంత సంపన్న అభ్యర్థిగా నిలిచింది. లోక్‌సభ ఎన్నికల్లో గోవా నుంచి బీజేపీ పోటీ చేసిన తొలి మహిళగా ఆమె గుర్తింపు పొందడం గమనార్హం. 2019 సార్వత్రిక ఎన్నికలలో, దక్షిణ గోవా నియోజకవర్గాన్ని కాంగ్రెస్‌కు చెందిన ఫ్రాన్సిస్కో సర్దిన్హా.. బీజేపీ అభ్యర్థి నరేంద్ర కేశవ్ సవైకర్‌ను 9,755 ఓట్ల తేడాతో ఓడించి కైవసం చేసుకున్నారు.

నాలుగో సారి ప్రహ్లాద్ జోషి గురి

ధార్వాడ్ నుంచి ఇప్పటికే మూడుసార్లు ఎంపీగా ఉన్న ప్రహ్లాద్ జోషి.. బీజేపీ టికెట్‌పై మళ్లీ పోటీ చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఎలాంటి రాజకీయ అనుభవం లేని వినోద్ అసూటిని.. జోషి ఎదుర్కోనున్నారు. ప్రహ్లాద్ జోషి.. 2009, 2014 ఎన్నికల్లో రెండింటిలోనూ లక్షకు పైగా ఓట్లతో గెలిచాడు. 2019లో ఈ ఓట్ల తేడా రెండు లక్షలకు పైగా నమోదైంది. ఆ తర్వాత 2019, మే 30 నుంచి ప్రహ్లాద్ జోషి.. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, బొగ్గు, గనుల శాఖ మంత్రిగా పని చేస్తున్నారు.

మెయిన్‌పురి నుంచి అఖిలేశ్ సతీమణి డింపుల్ యాదవ్

యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ భార్య డింపుల్ యాదవ్.. సమాజ్ వాదీ పార్టీ(ఎస్పీ) కి బలమైన కోటగా ఉన్న మెయిన్‌పురి సిట్టింగ్ ఎంపీ. 2024 లోక్‌సభ ఎన్నికలలో మెయిన్‌పురి స్థానంలో గెలవాలని అధికార బీజేపీ చూస్తున్నది. ఇందులో భాగంగా, డింపుల్ యాదవ్‌పై ఠాకూర్ జైవీర్ సింగ్‌ను పోటీలో నిలబెట్టింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో మెయిన్‌పురి నుంచి అప్పటి ఎస్పీ అధినేత ములాయం సింగ్ యాదవ్.. 94,389 ఓట్ల తేడాతో గెలుపొందారు. బీజేపీ అభ్యర్థి ప్రేమ్ సింగ్ షాక్యాను ఓటమి చెందారు.

బహరంపూర్ నుంచి అధీర్ రంజన్ చౌదరి

కాంగ్రెస్ కీలక నాయకుడు అధీర్ రంజన్ చౌదరి 2009 నుంచి 2019 వరకు మూడు పర్యాయాలు బహరంపూర్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గత మూడు లోక్‌సభ ఎన్నికలను పరిశీలిస్తే, అధిర్ రంజన్ భారీ మెజార్టీతో గెలిచారు. 2019లో తృణమూల్ కాంగ్రెస్‌కి చెందిన అపూర్వా సర్కార్ (డేవిడ్)పై 80,696 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2014లో తృణమూల్ అభ్యర్థి ఇంద్రనీల్ సేన్‌పై అత్యధికంగా 156,567 ఓట్లతో గెలుపొందారు. ఈసారి, ఆయన బీజేపీ నూతన అభ్యర్థి నిర్మల్ సాహా, తృణమూల్ నుంచి భారత మాజీ క్రికెటర్ యూసుఫ్ పఠాన్‌తో తలపడుతున్నారు.

ధుబ్రి నుంచి బద్రుద్దీన్ అజ్మల్

ఆలిండియా యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్(ఏఐయూడీఎఫ్) అధ్యక్షుడు బద్రుద్దీన్ అజ్మల్.. 2009 సార్వత్రిక ఎన్నికల నుంచి ధుబ్రి లోక్‌సభ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇది ఆ పార్టీకి బలమైన స్థానం. 2009లో తొలిసారిగా 76.31 శాతం ఓట్లతో 1.84 లక్షలకు పైగా ఓట్లతో గెలుపొందారు. 2014లో అజ్మల్ 5.92 లక్షల ఓట్లు, 43.26 శాతం ఓట్ షేర్‌తో మరింత ఎక్కువ మద్దతుతో మళ్లీ గెలుపొందారు. 2019లో 7.18 లక్షలకు పైగా ఓట్లతో, 42.66 శాతం ఓట్లతో హ్యాట్రిక్ విజయం సాధించారు. ధుబ్రీ ఫుల్‌బరీ బ్రిడ్జిని నిర్మించటం, రూప్సీ ఎయిర్‌పోర్ట్‌ను ఏర్పాటు చేయటం, ధుబ్రి మెడికల్ కాలేజీని నిర్మించటం వంటి అనేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులతో నియోజకవర్గంలో అజ్మల్ ప్రజాదరణ పొందారు. ఈ ప్రాంతానికి ఆయన చేసిన కృషి గురించి ఆయన చేసిన ఉద్వేగభరితమైన ప్రసంగాలు కూడా అతని ప్రజాదరణకు దోహదం చేస్తాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

విదిష బరిలో శివరాజ్ సింగ్ చౌహాన్

మధ్యప్రదేశ్ సీఎంగా 20 ఏండ్ల పాటు పని చేసిన శివరాజ్‌సింగ్ చౌహాన్.. విదిశ నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తిరిగి విజయం సాధించినప్పటికీ.. కాషాయపార్టీ అధిష్టానం ఆయనకు సీఎం పదవి ఇవ్వకపోవటంతో.. దాదాపు 20 ఏండ్ల సుదీర్ఘ విరామంతతర్వాత చౌహాన్ విదిషలోని తన సొంత గడ్డపైకి పోటీ చేయటానికి వస్తున్నారు. 1991లో మొదటిసారి ఎన్నికలలో శివరాజ్‌సింగ్ ఇక్కడ నుంచి గెలిచి.. తన విజయ పరంపరను 2004 వరకు కొనసాగించాడు. ఎన్నికలను బీజేపీకి అనుకూలంగా నడిపించే ముఖ్య ముఖాలలో చౌహాన్ ఒకరనీ, ఒక స్థాయిలో కేంద్రంలో బీజేపీ తరపున ప్రధాని అభ్యర్థిగా మోడీకి పోటీ ఇవ్వచ్చేనే సంకేతాలూ వచ్చాయని రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. 2019 ఎన్నికల్లో బీజేపీకి చెందిన రమాకాంత్ భార్గవ ఈ స్థానం నుంచి పోటీ చేసి 5,47,754 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి శైలేంద్ర రమేష్‌చంద్ర పటేల్‌పై విజయం సాధించారు.

రాజ్‌గఢ్ నుంచి డిగ్గీరాజా

మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ మూడు దశాబ్దాల తర్వాత మళ్లీ రాజ్‌గఢ్ నుంచి పోటీ చేస్తున్నారు. ఈయన రెండుసార్లు రాజ్‌గఢ్ ఎంపీగా ఉన్న రోడ్మల్ నగర్‌తో తలపడుతున్నారు. చారిత్రాత్మకంగా ఈ స్థానం నుంచి కాంగ్రెస్ 9 ఎన్నికల్లో గెలుపొందగా, జనసంఘ్-బీజేపీ 6 సార్లు, జనతా పార్టీ రెండుసార్లు గెలుపొందాయి. ఒక స్వతంత్ర అభ్యర్థి ఒకసారి ఈ స్థానం నుంచి గెలిచారు. 1994లో దిగ్విజయ్ సింగ్ సీటును వదులుకున్న తర్వాత, అతని తమ్ముడు లక్ష్మణ్ సింగ్ 2009 వరకు ఆ స్థానంలో కొనసాగారు. రాజ్‌గఢ్ స్థానాన్ని 2009లో కాంగ్రెస్‌కు చెందిన నారాయణ్ సింగ్ అంబలే తిరిగి స్వాధీనం చేసుకున్నారు. 2014లో కాంగ్రెస్ నుంచి బీజేపీ తిరిగి సీటును కైవసం చేసుకున్నది. 2019లో కూడా రోడ్మల్ నగర్ వరుసగా విజయం సాధించారు.

బారామతిలో పవార్ వర్సెస్ పవార్

పోటీలో శరద్‌పవార్ కూతురు సుప్రియా సూలే

మహారాష్ట్రలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) అధినేత శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే బారామతి నియోజకవర్గంలో రాజకీయ సమరానికి సిద్ధమైంది. ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ భార్య సునేత్రా పవార్‌తో ఆమె తలపడనున్నది. ఈ పవార్ వర్సెస్ పవార్ పోటీలో ఇప్పటికే పార్టీలో నిలువునా చీలిక వచ్చింది. అజిత్ వర్గంకు.. ఎన్సీపీ ఎన్నికల గుర్తు గడియారం వెళ్లటంతో సుప్రియా సూలే ఇప్పుడు కొత్త గుర్తుతో పోటీ చేస్తున్నారు. 2009 నుంచి సూలే.. 1999లో తన తండ్రి శరద్ పవార్ స్థాపించిన ఎన్సీపీ గడియారం గుర్తును ఉపయోగించి తన కుటుంబం బలమైన కోట నుంచి లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందారు. అయితే, గతేడాది.. శరద్ పవార్ నేతృత్వంలోని వర్గం పార్టీ చిహ్నంపై నియంత్రణ కోల్పోయింది. 2019 ఎన్నికలలో.. సూలే బారామతి నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కంచన్ రాహుల్ కూల్‌ను 1,65,911 ఓట్ల తేడాతో ఓడించి ఘన విజయాన్ని సొంతం చేసుకున్నారు.

మేనకా గాంధీ ఆస్తులు రూ.97.17 కోట్లు

- ఇందులో 3.5 కిలోల బంగారం
- 85 కిలోల వెండి..రూ.40 వేల రైఫిల్
- ఐదేండ్లలో 43 శాతం పెరిగిన ఆస్తులు



న్యూఢిల్లీ : ఎనిమిది సార్లు ఎంపీగా ఎన్నికైన మేనకా సంజయ్ గాంధీ గత ఐదేండ్లలో తన ఆస్తులు గణనీయం పెంచుకున్నారు. ఈ పెరుగుదల 43 శాతంగా ఉన్నది. సుల్తాన్‌పూర్ స్థానానికి బీజేపీ టికెట్‌పై పోటీ చేస్తున్న ఆమె.. నామినేషన్ దాఖలు చేసేటప్పుడు ఆమె దాఖలు చేసిన అఫిడవిట్‌లో ఇది వెల్లడైంది. దీని ప్రకారం.. ఆమె మొత్తం ఆస్తులు ఇప్పుడు రూ.97.17 కోట్లుగా ఉన్నాయి. 2019లో మేనకా గాంధీ ఆస్తి రూ. 55.69 కోట్లుగా ఉన్నది.

ఆస్తి వివరాలు ఇలా

ఆమెకున్న మొత్తం ఆస్తుల్లో రూ.45.97 కోట్లు చరాస్తులు కాగా.. రూ.51.20 కోట్లు స్థిరాస్తులు. ఆమె బ్యాంక్ బ్యాలెన్స్ రూ. 17.83 కోట్లుగా ఉన్నది. 2019లో ఇది రూ. 18.47 కోట్లుగా ఉన్నది. డిబెంచర్లు, షేర్లు, బాండ్ల ద్వారా ఆమె సంపాదన 2019లో రూ. 5.55 కోట్ల నుంచి ప్రస్తుతం రూ. 24.30 కోట్లకు గణనీయంగా పెరిగింది. ఆమె పోస్టాఫీసు పొదుపులు కూడా 2019లో రూ. 43.32 లక్షలతో పోలిస్తే ఇప్పుడు రూ. 81.01 లక్షలతో వృద్ధిని కనబరిచింది. బంగారం, వెండి, ఇతర ఆస్తులు కూడా మేనకాకు భారీగానే ఉన్నాయి. ఆమె రూ. 40,000 విలువైన రైఫిల్‌తో పాటు రూ. 2.82 కోట్ల విలువైన 3.415 కిలోల బంగారం, 85 కిలోల వెండిని కలిగి ఉన్నది. కాగా, నిషాద్ పార్టీ అధ్యక్షుడు, యూపీ మంత్రి డాక్టర్ సంజయ్ నిషాద్, అప్నా దళ్ నాయకుడు, క్యాబినెట్ మంత్రి ఆశిష్ పటేల్‌తో కలిసి సుల్తాన్‌పూర్ లోక్‌సభ స్థానం నుంచి మేనకా గాంధీ తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

విపక్ష కూటమి అధికారంలోకి వస్తే రైతు రుణాలు మాఫీ

- సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్



లక్నో : నరేంద్ర మోడీ నేతత్వంలోని బీజేపీ ప్రభుత్వం రైతుల రుణాలు మాఫీ చేయకుండా పారిశ్రామికవేత్తల రుణాలను మాఫీ చేస్తోందని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) చీఫ్ అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. యూపీలోని బదౌన్‌లో గురువారం జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎన్డీయే హయాంలో దేశవ్యాప్తంగా లక్ష మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ రైతుల కోసం పనిచేస్తోందా లేక పెట్టుబడిదారుల కొమ్ము కాస్తోందా తేల్చిచెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తాము అధికారంలోకి వస్తే రైతుల రుణాలను మాఫీ చేస్తామని, ఈ దిశగా విపక్ష ఇండియా కూటమి నిర్ణయం తీసుకున్నదని అఖిలేష్ యాదవ్ వివరించారుయూపీలో ఇప్పటివరకూ 10 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ ఈసారి 400 స్థానాలు సాధిస్తామని ఊదరగొట్టగా ఇప్పుడు ఆ స్థానాల్లో ఓటమి తప్పదనే మాటలు కాషాయ పార్టీ నేతలకు వినిపిస్తున్నాయని అఖిలేశ్ యాదవ్ ఎద్దేవా చేశారు.

అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

- జూబ్లీహిల్స్‌లో రోడ్ షోలో కేటీఆర్
- పాల్గొన్న పద్మారావుగౌడ్,ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్,విష్ణువర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. గురువారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం శ్రీరామనగర్ చౌరస్తాలో సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావుగౌడ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌తో కలిసి కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మలేదని, అయితే జిల్లాల్లో ప్రజలు మోసపోయి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించారన్నారు. తిరిగి కేసీఆర్ ప్రభుత్వం రావాలంటే తెలంగాణలో 12 ఎంపీ స్థానాలు గెలవాలని, అందులో భాగంగా సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా కారు గుర్తుపై ఓటువేసి పద్మారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి, యూసఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, వెంగళరావు నగర్ కార్పొరేటర్ దేదీప్య రావు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, మహిళలు భారీగా పాల్గొన్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసును నీరుగార్చే యత్నం : బండి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసును నిర్వీర్యం చేసే యత్నం జరుగుతున్నదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఆరోపించారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో డ్రగ్స్, మియాపూర్ భూములు, టీఎస్‌పీఎస్ పేపర్ లీకేజీ కేసు మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ కేసును మూసివేసే కుట్ర జరుగుతున్నదన్నారు. ఫోన్‌ట్యాపింగ్ సిరిసిల్ల కేంద్రంగా జరిగిందనీ, దీని నుంచి బయటపడేందుకు కరీంనగర్ జిల్లాకు చెందిన ఓ మంత్రితో కేసీఆర్ కుటుంబం చీకటి ఒప్పందం కుదుర్చుకున్నదని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబమిచ్చే సలహా,సూచనలకు అనుగుణంగా సదరు మంత్రి పని చేస్తున్నారని విమర్శించారు.



కేసీఆర్ ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేశామని నిందితుడు రాధాకిషన్‌రావు పోలీసుల విచారణలో ఒప్పుకున్నాక కూడా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ట్యాపింగ్‌లో తనతోపాటు సీఎం రేవంత్‌రెడ్డి కూడా బాధితుడేనన్నారు. ఓ అధికారి తన దగ్గరకొచ్చి తన ఇంటిచుట్టూ పోలీసు వాహనాలు పెట్టి ఫోన్లను ఏవిధంగా ట్యాపింగ్ చేశారో వివరంగా చెప్పారన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నుంచే రాధాకిషన్ రావు, ప్రభాకర్ రావు కరీంనగర్‌లో మకాం వేసి తమ ఫోన్లు ట్యాప్ చేశారని ఆరోపించారు. తనతోపాటు పెద్దపల్లి, రామగుండం కాంగ్రెస్ అభ్యర్థుల ఫోన్లను ట్యాప్ చేయడంతో వాళ్ల పైసలు పట్టుకున్నారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ అసలు నిందితుడు, ప్రభాకర్ రావు వియ్యంకుడి ద్వారా ఈ తతంగమంతా నడిపారన్నారు. ప్రభాకర్ రావు వియ్యంకుడు అశోక్ రావు ద్వారానే పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్థిక లావాదేవీలు నడిపిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌కు టికెట్ రావడానికి ప్రభాకర్‌రావే కారణమన్నారు. కోట్ల రూపాయలను రాజేందర్‌రావు ద్వారా అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులకు డబ్బులు ఇప్పించారన్నారు.

సెటిల్‌మెంట్లకు బ్రాండ్ ఇమేజ్‌గా హైదరాబాద్


- బిల్డర్ల నుంచి స్క్వేర్‌ఫీట్‌కు రూ.68 వసూలు
- ఆర్‌ఆర్‌ఆర్ ట్యాక్స్ కింద రూ.6 వేల కోట్ల దందా
- త్వరలో మరో అవినీతి బయటపెడతా : బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సెటిల్‌మెంట్లకు బ్రాండ్ ఇమేజ్‌గా హైదరాబాద్ మారిందనీ, హైదరాబాద్‌లో బిల్డర్ల నుంచి రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి, రియల్‌ఎస్టేట్(ఆర్‌ఆర్‌ఆర్) ట్యాక్స్ కింద స్క్వేర్ ఫీట్‌కు రూ.68 వసూలు చేస్తున్నారని బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. డీకే. శివకుమార్ బాటలో ఆయన నడుస్తున్నారన్నారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆర్‌ఆర్‌ఆర్ ట్యాక్స్ కింద బిల్డర్ల నుంచి వసూళ్ల పర్వానికి తెగబడ్డారనీ, రూ.6 వేల కోట్లను రేవంత్‌రెడ్డి వసూలు చేశారని ఆరోపించారు. అందులో చారాణాను ఢిల్లీకి పంపి, బారాణాను రేవంత్‌రెడ్డి నొక్కేస్తున్నారని విమర్శించారు. తెలంగాణను ఎట్లా దోచుకోవాలనే దానిపై రేవంత్‌రెడ్డి రీసెర్చ్ చేసి మరీ ముందుకెళ్తున్నారన్నారు. కేటీఆర్ గతంలో బిల్డర్ల నుంచి తన వాటా కింద ప్లాంట్లు తీసుకునేవారనీ, రేవంత్‌రెడ్డి ఎన్నికల కోసం అంటూ నగదును నేరుగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. వాటికి రసీదులు, చెక్కులు ఉండవని చెప్పారు. అబద్ధాల పునాదుల మీద ఆయన సీఎం అయ్యారన్నారు. ఏడాది కడుపు కట్టుకుంటే రూ.40 వేల కోట్లు వస్తాయని ఆయన చెబుతున్నాడనీ, అవి ఏవిధంగా వస్తాయి? అది ఏరకంగా ప్రభుత్వ ఆదాయం అవుతుంది? రాష్ట్రమిగులుకు, రూ.40 వేల కోట్లకు ఏమైనా సంబంధం ఉందా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడున్నర నెలల తర్వాత నిర్మాణాలకు అనుమతులివ్వడం వెనుక మతలబు ఏంటని నిలదీశారు. ఆర్‌ఆర్‌ఆర్ ట్యాక్స్‌కు భయపడి అనేక నిర్మాణ కంపెనీలు భయపడి రాష్ట్రానికి రావట్లేదని చెప్పారు. రాష్ట్రంలో బిల్లులు లేకుండా కొత్త తరహా పన్నులతో వేల కోట్లు అవినీతి జరుగుతున్నదని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి వేస్తున్న ఒక్కో ట్యాక్స్‌ను వరుసగా బయటపెడతాననీ, మూడురోజుల్లో మరో అవినీతి గురించి చెబుతానని చెప్పారు. కాళేశ్వరం అవినీతిలో రేవంత్‌రెడ్డి తీసుకున్న లెక్కలు కూడా బయటపెడతానన్నారు.

సూరి హత్య కేసులో భానుకు జీవితఖైదు



నవతెలంగాణ -హైదరాబాద్

గతంలో తీవ్ర సంచలనం రేపిన అనంతపురం జిల్లాకు చెందిన మద్దెలచెరువు సూరిని హత్య కేసులో ముద్దాయి మలిశెట్టి భానుకిరణ్‌కి నాంపల్లి కోర్టు విధించిన యావజ్జీవ శిక్ష తీర్పును హైకోర్టు సమర్థించింది. నాంపల్లి కోర్టు తీర్పును సవాల్ చేస్తూ భాను వేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ గురువారం న్యాయమూర్తులు జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధలతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది. టీడీపీ ఎమ్మెల్యే పరిటాల రవి హత్య కేసులో సూరి ప్రధాన నిందితుడు. 2011 జనవరిలో సూరిని హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌లో భానుకిరణ్ కాల్చి చంపిన కేసుకు సంబంధించి నాంపల్లి కోర్టు 2018లో యావజ్జీవ శిక్షతోపాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పింది. దీనిని సవాల్ చేసిన భాను పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. అతడు ఒక పథకం ప్రకారం సూరిని హత్య చేశారనీ, ఒకే కారులో సూరితో కలసి భాను మాత్రమే ప్రయాణించాడనీ, కుట్రలో భాగంగానే సూరి హత్య జరిగిందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగేశ్వర్‌రావు వాదించారు. స్పీడ్ బ్రేకర్ వద్ద కారు వేగం తగ్గిన సమయంలో బయట నుంచి మరొకరు కాల్పులు చేయడం వల్ల సూరి చనిపోయాదని భాను తరుపు లాయర్ వాదించారు. దీనిపై కింది కోర్టు తీర్పును హైకోర్టు ఆమోదిస్తూ తీర్పు చెప్పింది.

'కొండా' వినతిపై స్పందించండి

బ్యాలెట్ పేపరులో మార్పు చేయాలంటూ చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సమర్పించిన వినతి పత్రంపై తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశించింది. ఎన్నికల ప్రక్రియ మొదలైన కారణంగా పిటిషనర్ కోరిన మేరకు ఉత్తర్వులు జారీ చేయలేమని చెప్పింది. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అనే పేరు గల మరో వ్యక్తి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నారనీ, ఆయనది బ్యాలెట్‌లో ఐదో స్థానమనీ, తనది రెండో స్థానమనీ, రెండు పేర్ల మధ్య పది నెంబర్ల గ్యాప్ ఉండేలా బ్యాలెట్ పేపర్ రూపొందించాలని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఈసీకి ఫిర్యాదు చేశారు. దీనిపై ఈసీ స్పందించలేదంటూ హైకోర్టులో వేసిన పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ అలోక్ అరథే, జస్టిస్ జె.అనిల్ కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది. చేవెళ్ల ఎంపీ సీటుకు 46 మంది నామినేషన్లు వేశారనీ, అందులో పిటిషనర్ పేరు ఉన్న మరో వ్యక్తి కూడా పోటీలో ఉన్నందున రెండు పేర్లు పక్కపక్కనే ఉంటే ఓటర్లకు గందరగోళం ఏర్పడుతుందని పిటిషనర్ తరుపు లాయరు వాదించారు. ఎన్నికల ప్రక్రియ మొదలయ్యాక కోర్టుల జోక్యానికి వీల్లేదని ఈసీ తరపు సీనియర్ అడ్వొకేట్ దేశాయ్ అవినాష్ చెప్పారు. దీనిపై హైకోర్టు, పిటిషనర్ సమర్పించిన వినతిపత్రంపై ఈసీ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించి విచారణను ముగించింది.

జోక్యానికి నిరాకరణ

మల్కాజిగిరి పార్లమెంటు స్థానానికి వేసిన నామినేషన్‌ను తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ లాయర్ కేవీ గీతాకుమారి దాఖలు చేసిన పిటిషన్‌లో జోక్యం చేసుకోలేమని హైకోర్టు గురువారం స్పష్టం చేసింది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయ్యాక కోర్టులు జోక్యం చేసుకునేందుకు ఆస్కారం లేదంటూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ ఆరాధే, జస్టిస్ జె. అనిల్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఎన్నికల వ్యయం నిమిత్తం ప్రత్యేక బ్యాంక్ అక్కౌంట్ వివరాలు, ఫొటో, ఫారం ఏ వంటివి పిటిషనర్ పూర్తి చేయనందున నామినేషన్‌ను అధికారులు తిరస్కరించారని ఈసీ తరుపు న్యాయవాది చెప్పారు. ఈ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు గీతాకుమారి పిటిషన్‌ను కొట్టివేసింది.

బీఆర్ఎస్ పిటిషన్‌పై విచారణ ముగింపు

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ప్రమేయం ఉందంటూ కాంగ్రెస్, బీజేపీ నేతలు చేసిన నిరాధార విమర్శలపై కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవడం లేదంటూ బీఆర్ఎస్ వేసిన పిటిషన్లపై హైకోర్టు విచారణను ముగించింది. ఆ పార్టీ నేతల ఫిర్యాదులపై చట్ట ప్రకారం తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని ఈసీ తరుపు న్యాయవాది చెప్పడంతో పిటిషన్లపై విచారణను క్లోజ్ చేసింది. ఈసీ చర్యలు తీసుకోవడం లేదంటూ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ముగిస్తున్నట్లు చీఫ్ జస్టిస్ అలోక్ అరథే, జస్టిస్ జె.అనిల్ కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ గురువారం ప్రకటించింది. మార్చి 29న సీఎం రేవంత్‌రెడ్డి, ఏప్రిల్ 1న మంత్రి కొండా సురేఖ, ఏప్రిల్ 6న తుక్కుగూడ సభలో రాహుల్ గాంధీ, మరో సందర్భంలో బీజేపీ నాయకుడు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్‌కు, కేటీఆర్‌కు సంబంధం ఉందని నిరాధార విమర్శలు చేశారంటూ ఈసీకి ఫిర్యాదు చేస్తే చర్యలు లేవని పిటిషనర్ తరుపు లాయరు వాదించారు. ఇది బీఆర్ఎస్‌కు నష్టం చేస్తుందని తెలిపారు. ఈ ఫిర్యాదుపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఈసీ హామీ ఇవ్వడంతో పిటిషన్‌పై హైకోర్టు విచారణను ముగించింది.

కొంతమందికి ఎక్కువగా... కొంత మందికి తక్కువగా...

- తప్పుల తడకగా టి-సాక్స్ ఉద్యోగుల ఏప్రిల్ జీతాలు
- ఆందోళనలో ఉద్యోగస్తులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (టీసాక్స్) ఉద్యోగుల ఖాతాల్లో గందరగోళం చోటు చేసుకుంది. వీరిలో అత్యధిక మంది ఉద్యోగులు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన పని చేసే వారు. ఒకవైపు పని భారం పెరుగుతున్న వారికొస్తున్న జీతాలు చాలీచాలక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు సొసైటీ ప్రధాన కార్యాలయం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం మరింత కుంగదీస్తున్నది. ఏప్రిల్ నెల జీతాలు కొంత మందికి ఎక్కువగా, కొంత మందికి తక్కువగా ఖాతాల్లో జమ అయ్యాయి. ఒకే క్యాడర్‌లో పని చేస్తున్న ఉద్యోగుల్లో కొంత మందికి ప్రొఫెషనల్ ట్యాక్స్ మినహాయించి, మరికొంత మందికి మినహాయించకుండా వేయడంపై ఉద్యోగులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. టీశాక్స్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా కె.హైమావతి నియమితులయ్యాక ఉద్యోగుల పని, ప్రయోజనాల విషయంలో తీసుకుంటున్న నిర్ణయాలకు వారి నుంచి మన్ననలు అందుకున్నారు. ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలచ్చే విధంగా చర్యలు తీసుకుని అమలు చేస్తుండటం పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే టీశాక్స్‌లో అధికారులు బాధ్యాతరహితంగా వ్యవహరిస్తుండటం ఆందోళనకరంగా మారింది. జీతాల ఫైల్ తయారు చేయడమే ఈ అయోమయానికి కారణంగా తెలుస్తున్నది. ఈ ఫైలు బేసిక్ సర్వీసెస్ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో తయారైనట్టు సమాచారం. ప్రాజెక్టును ప్రయోజనకరంగా మారుస్తున్న సమయంలో జీతాల్లో కోతలవంటి తప్పులు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు ప్రాజెక్ట్ డైరెక్టర్‌ను కోరుతున్నారు.

నేడు దోస్త్ నోటిఫికేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో డిగ్రీ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) నోటిఫికేషన్ శుక్రవారం విడుదల కానుంది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, కళాశాల విద్యాశాఖ, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ బుర్రా వెంకటేశం శుక్రవారం మధ్యాహ్నం 12.30 గంటలకు హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్‌లో దోస్త్ నోటిఫికేషన్‌ను విడుదల చేస్తారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియతోపాటు షెడ్యూల్‌ను ప్రకటిస్తారు. గతనెల 24న ఇంటర్మీడియెట్ ఫలితాలు విడుదలైన విషయం తెలిసిందే. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 5,02,280 మంది పరీక్షలకు హాజరుకాగా, 3,22,432 (64.19 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 2,47,358 మంది అమ్మాయిలు పరీక్షలు రాస్తే, 1,79,412 (72.53 శాతం) మంది ఉతీర్ణత పొందారు. 2,54,922 మంది అబ్బాయిలు పరీక్షలు రాయగా, 1,43,020 (56.10 శాతం) మంది పాసయ్యారు.